కిడ్నీల వ్యవహారం
కలకలం

ఈనాడు కథనంతో రంగంలోకి పోలీసులు

న్యూస్‌టుడే- నరసరావుపేట పట్టణం, నరసరావుపేట లీగల్

నరసరావుపేట కేంద్రంగా సాగిన కిడ్నీల మార్పిడి వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఈ తతంగం గత **మిగతా 15లో**



అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞానికి సర్వం సిద్ధం 7

ఉతికితే
ఉంటాయా?

నాసిరకం దుస్తుల మాయాజాలం

ఈనాడు, గుంటూరు

ప్రభుత్వ పాఠశాలల చిన్నారులంటే అధికారులకు చిన్నచూపు ఉన్నట్లుంది. జిల్లాలోని సర్కారీ పాఠశాలల విద్యార్థులకు అందించిన ఏకరూప దుస్తులు చూస్తే ఎవరైనా ఆశ్చర్యం చెందకుండా ఉండరు. అత్యంత **మిగతా 15లో**

ఈనాడు గుంటూరు

శుక్రవారం 5 జనవరి 2018 | 16 పేజీలు

లూప్ లైన్లోకి లాగేశారు



మాచర్ల - నల్గొండ మార్గం ఆశలపై నీళ్లు

న్యూస్‌టుడే, మాచర్ల

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య వారధిగా ఉంటుందనుకున్న మాచర్ల-నల్గొండ నూతన రైలు మార్గం ప్రతిపాదనను కేంద్రప్రభుత్వం పక్కన పెట్టేసింది. ప్రముఖ దర్శనీయ నాగార్జునసాగర్ మీదుగా దీని నిర్మాణం సాగితే పర్యటకపరంగా దోహదపడుతుందని ఆశించిన ఆ శాఖకు మొండిచేయి చూపింది. 40 ఏళ్లుగా ఈ మార్గం కోసం పల్నాడువాసులు ఎదురు చూస్తుండగా 2009 రైల్వే బడ్జెట్ సమర్పణ సందర్భంగా దీనిపై చర్చలు జరిగాయి. 92 కిలోమీటర్ల మేర నిర్మాణానికి రూ.815 కోట్లు అవసరమని అంచనా వేయగా ఇప్పటికే సర్వేలు, ఇతర భవనాల పేరుతో రూ.3.05 కోట్లు వెచ్చించారు. తీరా రైల్వేశాఖ ఈ ప్రాజెక్టును పక్కన పెట్టామంటూ ప్రకటించి అందరి ఆశలపై నీళ్లు చల్లింది.

ఆదాయమని తెలిసినా... పక్కన పెట్టేశారు: మాచర్ల-నల్గొండ మార్గంవల్ల రైల్వేశాఖకు ఆదాయం వస్తుందని గత సర్వేలు **మిగతా 15లో**

రైతన్నలకు శుభవార్త

మూడో విడత రుణ మాఫీ నిధులు రూ.587.78 కోట్లు విడుదల

ఈనాడు, గుంటూరు

జిల్లాలో రైతు రుణ ఉపశమన పథకం కింద మూడోవిడత సొమ్ము కోసం ఎదురుచూస్తున్న రైతులకు శుభవార్త. ప్రభుత్వం ఎట్టకేలకు వారి ఖాతాలకు నిధులు జమచేస్తోంది. జిల్లాకు మూడోవిడత రుణమాఫీ పథకం కింద రైతు సాధికార సంస్థ నుంచి రూ.587.78కోట్లు రావాల్సివుండగా ఇప్పటివరకు 311241 మందికి సంబంధించి రూ.430.39 కోట్లు వారి ఖాతాలకు జమ చేసింది. మిగిలిన వారికి రూ.157.39 కోట్లను జమ చేసే ప్రక్రియ కొనసాగుతోంది. దీంతో కొన్నాళ్లుగా రుణమాఫీ నిధుల కోసం ఎదురుచూస్తున్న వారికి ఊరట కలిగింది. ఇందుకు సంబంధించి బ్యాంకులు, వాటి శాఖల వారీగా రైతుల ఖాతాలకు జమ చేసిన సొమ్ము వివరాలను ప్రభుత్వం బ్యాంకులకు అందజేసింది.

గురజాలకు రూ.10 కోట్లు మంజూరు

గురజాల, న్యూస్‌టుడే : గురజాల నియోజకవర్గానికి ప్లానింగ్ శాఖ నుంచి రూ.10 కోట్లు విడుదల చేస్తు స్పెషల్ సెక్రటరీ కె.వి.చలపతిరావు జీఓ నంబరు 11 విడుదల చేశారు. గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు కోరిక మేరకు వీటిని విడుదల చేసినట్లు ఆయన జీఓలో తెలిపారు. దాచేపల్లి మండలం నడికూడి పంచాయతీ పరిధిలో సిమెంటు రోడ్లు, కాల్వల నిర్మాణాలకు ఈ నిధులను వినియోగించాలని సూచించారు. జిల్లా పరిపాలనాధికారికి ఎమ్మెల్యే శ్రీనివాసరావు ద్వారా పనుల జాబితాను పంపి సంబంధిత శాఖ పనులను చేపట్టేలా చూడాలని కోరారు. జిల్లా పరిపాలనాధికారి పనులు త్వరగా జరిగేలా చూడాలని కోరారు. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ (ప్రత్యేక అభివృద్ధి నిధులు) కింద ఈ నిధులు మంజూరు అయ్యాయి.

సాగర్ నీటిమట్టం 540.40 అడుగులు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే : నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం గురువారం 540.40 అడుగులకు చేరింది. ఇది 190.50 టీఎంసీలకు సమానం. సాగర్ కుడి కాలువకు 9443, ఎడమ కాలువకు 7190, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 2200 క్యూసెక్కులు వదులుతున్నారు. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి వచ్చే నీటి చేరిక నిలిచింది. శ్రీశైలం నీటిమట్టం 869.80 అడుగుల వద్ద ఉంది. ఇది 149.90 టీఎంసీలకు సమానం. జూరాల, రోజా నుంచి శ్రీశైలం జలాశయానికి వచ్చే నీటిచేరిక పూర్తిగా నిలిచింది.

సామర్థ్యాలు మెరుగుపర్చేందుకు పోటీ పరీక్షలు

'ఈనాడు-ఈతరం, ఎస్ఆర్ఎం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ' ఆధ్వర్యంలో స్మార్ట్ పరీక్ష



జీవీఆర్ అండ్ ఎస్ కళాశాలలో విజేతలను అభినందిస్తున్న కళాశాల డైరెక్టర్ శైలజ



గుంటూరు గౌతమ్ జూనియర్ కళాశాలలో విజేతలను అభినందిస్తున్న కార్యదర్శి రవీంద్ర, ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: విద్యారంగంలో మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ప్రతి విద్యార్థి ఎటువంటి పోటీ పరీక్షనైనా ఎదుర్కొనేలా సామర్థ్యాలు పెంచుకోవల్సిన అవసరం ఉంది. పోటీ పరీక్షల ద్వారా విద్యార్థుల్లోని ప్రతిభ, నైపుణ్యాలకు సానపెట్టేందుకు 'ఈనాడు- ఈతరం, ఎస్ఆర్ఎం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ' సంయుక్త ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో స్మార్ట్ పరీక్ష నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం గుంటూరులోని సాయిబాబా రోడ్డులోని జీవీఆర్ అండ్ ఎస్ మహిళా కళాశాల, బృందావన్‌గార్డెన్స్ వద్దనున్న గుంటూరు గౌతమ్ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు స్మార్ట్ పరీక్షలు నిర్వహించారు. గణితం, భౌతిక, రసాయన శాస్త్రాలు, ఆంగ్లం సబ్జెక్టుల్లో 25 మార్కులకు వంతున పరీక్ష సాగింది. పరీక్షల అనంతరం అక్కడికక్కడే అధ్యాపకులతో జవాబు పత్రాలను మూల్యాంకనం చేయించి విజేతలను ప్రకటించి వెంటనే బహుమతులు ప్రదానం చేశారు. ప్రథమస్థానంలో నిలిచిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో జరిగే పరీక్ష రాసేందుకు ఎంపికవుతారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో విజేతలకు ల్యాప్‌ట్యాప్(ప్రథమ), ట్యాబ్(ద్వితీయ), స్మార్ట్ ఫోన్ (తృతీయ) బహుమతులుగా అందించనున్నారు.

జీవీఆర్ అండ్ ఎస్ మహిళా కళాశాలలో జరిగిన పరీక్షలో విద్యార్థినులు ఎ.విష్ణుప్రియ, వి.నాగలక్ష్మి, కె.వర్షిణిలు వరుసగా మొదటి నుంచి మూడు స్థానాల్లో నిలిచి బహుమతులు అందుకున్నారు. విజేతలకు కళాశాల డైరెక్టర్ గంగినేని శైలజ పతకాలు బహూకరించి, ధ్రువపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా శైలజ మాట్లాడుతూ సాధారణ పరీక్షలతో పాటు ఇటువంటి పోటీ పరీక్షలను విద్యార్థులు రాయడం వల్ల వారిలోని సామర్థ్యాలు మెరుగవుతాయన్నారు. విద్యార్థుల కోసం 'ఈనాడు' పత్రికలో చదువు, ప్రతిభ శీర్షికల్లో వచ్చే అంశాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పోటీ పరీక్షల పరంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు 'ఈనాడు- ఈతరం ఎస్ఆర్ఎం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ' ఆధ్వర్యంలో స్మార్ట్ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు తమ విద్యాసంస్థల తరఫున ఎప్పుడూ మద్దతు ఉంటుందని, విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జి.సునీల్ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు గౌతమ్ జూనియర్ కళాశాలలో జరిగిన స్మార్ట్ పరీక్షలో జి.నరేంద్ర, బి.మల్లికార్జుననాయక్, ఆర్.శరత్‌కుమార్‌లు వరుస స్థానాలు సాధించారు. విజేతలకు కళాశాల కార్యదర్శి ఎం.రవీంద్ర పతకాలు వేసి ధ్రువపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో ఇటువంటి స్మార్ట్ పరీక్షలు విద్యార్థుల సామర్థ్యాలను మరింత మెరుగుపర్చుకునేందుకు ఉపయోగపడతాయన్నారు. ప్రిన్సిపల్ జి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు గెలుపు, ఓటములు, ఉత్తీర్ణత, మార్కులు గురించి ముందు నుంచి ఆలోచించకుండా ఎటువంటి పరీక్షలు రాసేందుకైనా ముందుండాలని సూచించారు. పరీక్షలు రాయడం అలవాటుగా చేసుకోవడం ద్వారా గెలుపు అందుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పువ్వాడ శ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.



జీవీఆర్ అండ్ ఎస్ కళాశాలలో పరీక్ష రాస్తున్న విద్యార్థినులు

దుగ్గిరాల మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా శ్రీధర్

దుగ్గిరాల, న్యూస్‌టుడే: దుగ్గిరాల మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా కేసంనేని శ్రీధర్‌ను నియమిస్తూ గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ అయ్యాయి. వాస్తవంగా గతంలోనే ఇన్‌ఛార్జి మంత్రి సంతకం అయిపోయిందని, ఆయన నియామకం జరుగుతుందని భావిస్తున్నా కొంత జాప్యం జరిగింది. శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. వైస్ ఛైర్మన్‌గా కొల్లిపర మండలం చక్రాయపాలెంకు చెందిన చందు సాయిబాబు నియమితులయ్యారు. సభ్యులుగా మండు శివనాగేశ్వరరావు, చొప్పర రత్నకుమారి, అంచే హరనాథ్‌బాబు, ఆరుమళ్ల నాగిరెడ్డి, ఉయ్యూరు శ్రీనివాసరెడ్డి, ఆరె శేఖరరావు, మున్నంగి దావీదు, దేశబోయిన శివరామకృష్ణ, పీతా సాంబయ్య, పాలడుగు సుబ్బారావు, మైలా వెంకటసుబ్బయ్య, షేక్ బాషా నియమితులయ్యారు. వ్యాపారుల వర్గం నుంచి చుండూరు ఉమామహేశ్వరరావు, సహకార సంఘాల నుంచి అత్తోట పీఏసీఎస్ అధ్యక్షుడు కఠారు ప్రసాద్, స్థానిక సంస్థల నుంచి దుగ్గిరాల సర్పంచి పార్వతీబాయి, అధికారుల నుంచి వ్యవసాయశాఖ నుంచి తెనాలి ఏడీఏ, మార్కెటింగ్ శాఖ ఏడీఎం నియమితులయ్యారు.



నెహ్రూనగర్, న్యూస్‌టుడే : రాజాగారితోటలోని తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపంలోని సుదర్శనకేంద్రంలో ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తిరుమలలోని శ్రీవారి దర్శనం, గదుల టోకెన్లు జారీ చేస్తారు. ఆదివారం రాత్రి 7 గంటల వరకు కౌంటర్ పనిచేస్తుంది. మంగళవారం సుదర్శన కేంద్రం శెలవు. స్వామివారి ఆర్జిత సేవా టిక్కెట్లు 60 రోజులు ముందస్తుగా, దర్శనం, గదుల టోకెన్లు 90 రోజులు ముందుగా జారీ చేస్తారు. ప్రస్తుతం గదులు ఫిబ్రవరి 21వ తేదీ నుంచి మార్చి 31 తేదీల మధ్యలో ఉన్నవి. రూ. 300 దర్శనం టిక్కెట్లు జనవరి 11వ తేదీ నుంచి మార్చి 31 వరకు ఉన్నవి. (ఆన్‌లైన్‌లో గదులు, దర్శనం బుకింగ్ రద్దీనిబట్టి ఎప్పుడైనా అయిపోయే అవకాశం ఉంటుంది).

గన్నవరం నుంచి విమానాలు బయలుదేరే వేళలు



ప్రాంతం	సమయం	ఏ రోజుల్లో
హైదరాబాద్	08:05	ప్రతి రోజు
హైదరాబాద్	8:25	ప్రతి రోజు
హైదరాబాద్	15:35	బుధవారం మినహా
హైదరాబాద్	16:30	బుధవారం మాత్రమే
హైదరాబాద్	17:35	శనివారం మినహా
హైదరాబాద్	18:35	శనివారం మాత్రమే
విశాఖపట్నం	12:30	ప్రతి రోజు
విశాఖపట్నం	18:40	బుధవారం మినహా
విశాఖపట్నం	20:05	బుధవారం మాత్రమే
తిరుపతి	15:30	బుధవారం మినహా
చెన్నై	12:35	ప్రతి రోజు
చెన్నై	15:25	ప్రతి రోజు
బెంగళూరు	7:55	ప్రతిరోజు
బెంగళూరు	8:20	ప్రతి రోజు
బెంగళూరు	20:10	ప్రతి రోజు
దిల్లీ	09:05	ప్రతి రోజు
దిల్లీ	17:20	ప్రతి రోజు
దిల్లీ	20:40	ప్రతి రోజు

- న్యూస్‌టుడే, విమానాశ్రయం (గన్నవరం)

మిర్చియార్డు సమాచారం



మిర్చియార్డు, న్యూస్‌టుడే:

యార్డులో అమ్మకానికి వచ్చిన బస్తాలు:	61,513
అమ్మకమైన బస్తాలు:	62,063
యార్డులో నిల్వలు:	4,151

నాన్‌ఏసీ రకం, కామన్ వెరైటీ

334 రకం	రూ.2200	నుంచి	7800
నెం5	రూ.4000	నుంచి	9000
273	రూ.4500	నుంచి	9000
341	రూ.3500	నుంచి	9700
సూపర్10	రూ.6400	నుంచి	6400

నాన్‌ఏసీ రకం, స్పెషల్ వెరైటీ

తేజ:	రూ.4000	నుంచి	10800
బాడిగ	రూ.2500	నుంచి	13000
తాలు	రూ.1000	నుంచి	5000

ఏసీ రకం, కామన్ వెరైటీ

334	రూ.3000	నుంచి	7200
నెం5	రూ.3500	నుంచి	8800
273	రూ.5400	నుంచి	రూ.6500
341	రూ.4000	నుంచి	రూ.9200
సూపర్10	రూ.6600	నుంచి	రూ.6600

స్పెషల్ వెరైటీ

తేజ	రూ.3500	నుంచి	రూ.9200
బాడిగ	రూ.3500	నుంచి	రూ.8100
తాలు	రూ.1500	నుంచి	రూ.5000

స్వచ్ఛత చేపట్టు.. బహుమతి పట్టు!

ప్రభుత్వ ఆసుపత్రులను స్వచ్ఛ ఆసుపత్రిగా మార్చడానికి కేంద్ర ప్రభుత్వం 'కాయకల్ప్' అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో పదమూడు జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిశుభ్రతను పరిశీలించి మార్కులు కేటాయించనున్నారు. మంచి మార్కులు వచ్చిన ఆసుపత్రికి రూ. లక్షల్లో బహుమతి అందించనున్నారు. ఆసుపత్రుల్లో పరిశుభ్రత మెరుగవడంతో పాటు బహుమతిగా వచ్చిన నగదుతో సౌకర్యాలు సమకూరి రోగులకు మెరుగైన వైద్యం అందనుంది...

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే

'కాయకల్ప్' కార్యక్రమంలో ఆసుపత్రులకు మార్కులు

ప్రథమస్థానం సాధిస్తే రూ.15 లక్షల బహుమతి

జిల్లాలో 8, 9, 10 తేదీల్లో ప్రత్యేక బృందం తనిఖీలు

జిల్లాలోని తెనాలి, రేపల్లె, మాచర్ల, అమరావతి, సత్తెనపల్లి, వినుకొండ ప్రభుత్వాసుపత్రుల్లో స్వచ్ఛతపై ఈనెల 8, 9, 10వ తేదీల్లో ప్రత్యేక బృందం పరిశీలించనుంది. వారు కేటాయించిన అంశాల్లో స్వచ్ఛతను గుర్తించి మార్కులు అందజేస్తారు. కేంద్ర ప్రభుత్వం 'కాయకల్ప్' కార్యక్రమాన్ని 2014లో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి 2015, 2016 సంవత్సరాల్లో విజయనగరం జిల్లాకు ప్రథమ బహుమతిగా రూ.15 లక్షల నగదును ఆసుపత్రి అభివృద్ధి కోసం అందజేశారు. 2017 సంవత్సరానికి సంబంధించి ఈఏడాది జిల్లాలోని ఆసుపత్రులు పోటీపడుతున్నాయి. ప్రథమ బహుమతితో పాటు ద్వితీయ స్థానంలో నిలిచిన ఆసుపత్రికి రూ.10 లక్షల బహుమతిని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి చేతుల మీదుగా అందజేయనున్నారు. జిల్లా స్థాయిలోనూ నగదు బహుమతి అందించనున్నారు. వాటి ద్వారా రోగులకు మౌలిక వసతులు కల్పించనున్నారు.



చిలకలూరిపేట సామాజిక ఆరోగ్య కేంద్రం

ప్రతిరోజూ ఆరుసార్లు శుభ్రత : ఆసుపత్రిలో వైద్యం చేయడం ఎంత ముఖ్యమో, వారికి ఎలాంటి ఇన్ఫెక్షన్లు రాకుండా చూసుకోవడంతోపాటు మౌలిక వసతులు కల్పించడం కూడా అంతే ముఖ్యం. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోజుకు ఆరుసార్లు శుభ్రం చేయాల్సి ఉంది. దీనివల్ల రోగులకు మెరుగైన వైద్యం అందుతుంది. ఒకరి నుంచి మరొకరికి వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉంటాయి. దీంతో రోగులకు వ్యాధులు త్వరగా నయమవుతాయి. దీనివల్ల ఆసుపత్రి కూడా అభివృద్ధి చెందుతుంది.

రోగులకు అవగాహన కల్పిస్తున్నాం

కేంద్ర ప్రభుత్వం పరిశుభ్రతను ప్రోత్సహించడం వల్ల రోగులకు మౌలిక వసతులు సమకూరుతాయి. వచ్చే రోగులు కూడా శుభ్రతను పాటించి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన చెత్తకుండీల్లోనే చెత్తను వేసి సహకరిస్తే పరిశుభ్రత మెరుగుపడుతుంది. ఆసుపత్రిలో కూడా వివిధ గోడప్రతులను అతికించి రోగులకు అవగాహన కల్పిస్తున్నాం. అంతేకాకుండా మైక్ ద్వారా చెబుతూ రోగులు శుభ్రతను పాటించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే 70 శాతం మార్కులు పొందిన రేపల్లె, మాచర్ల, అమరావతి, సత్తెనపల్లి, వినుకొండ సామాజిక కేంద్రాలను, తెనాలి ఆసుపత్రిని ఎంపిక చేశాం. ఇతర జిల్లాల నుంచే వచ్చే బృందం పరిశీలించి మార్కులు వేయనుంది. రాష్ట్ర స్థాయిలో ఎంపికైతే రూ.15 లక్షలు, జిల్లా స్థాయిలో ఎంపికైన వాటికి రూ.5 లక్షలు బహుమతి అందజేస్తారు.

- సీహెచ్.ప్రసన్నకుమార్, ఆసుపత్రుల జిల్లా సమన్వయ అధికారి

ఏయే అంశాలకు మార్కులు

- ☛ బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ
- ☛ రోగులకు ఇన్ఫెక్షన్ రాకుండా నియంత్రణ
- ☛ ఆసుపత్రి ఆవరణలో పందులు, ఎలుకల వంటివి లేకుండా చర్యలు
- ☛ ఆసుపత్రిలో భద్రతాపరమైన చర్యలు
- ☛ పరిసరాల పరిశుభ్రతపై పరిశీలన

గీతం డీమ్డ్ వర్సిటీ, 'ఈనాడు' సంయుక్త నిర్వహణలో

ఇంటర్ తర్వాత విద్య, ఉపాధి అవకాశాలపై నేడే సదస్సు

గుంటూరు, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీ, 'ఈనాడు' సంయుక్త నిర్వహణలో నేడు (శుక్రవారం) గుంటూరులో యువత-భవిత 'పేరిట' విద్యార్థులు, తల్లిదండ్రుల కోసం ప్రత్యేక సదస్సు నిర్వహిస్తున్నట్లు గీతం ప్రవేశాల విభాగం సంచాలకుడు ఆచార్య కె.నరేంద్ర మంగళవారం తెలిపారు. ఈ రోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సూర్యదేవర కళ్యాణమండపం, నవభారత్‌నగర్, రింగురోడ్డు, గుంటూరులో ఈ సదస్సు జరగనుందన్నారు. ఇంటర్మీడియట్ తర్వాత ఇంజినీరింగ్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, ఆర్ట్స్, కామర్స్, సైన్స్, డిజైన్ వంటి కోర్సుల్లో వస్తున్న మార్పులతో పాటు డిగ్రీ అనంతరం పీజీ స్థాయిలో లభిస్తున్న విద్యావకాశాలను నిపుణులు వివరిస్తారన్నారు. ప్రస్తుతం ఇంజినీరింగ్‌లో ఏయే కోర్సులకు డిమాండ్ ఉంది, ఇంజినీరింగ్‌లో కోర్సుల ఎంపిక ఏ విధంగా చేసుకోవాలి, మంచి కళాశాలలను ఎంచుకునే విధానం, ఇంజినీరింగ్‌లో ప్రవేశం పొందిన తర్వాత తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు తెలియజేస్తారన్నారు. ఈ సదస్సులో విద్యార్థులు తమ సందేహాలను సైతం నివృత్తి చేసుకునే విధంగా ప్రత్యేక సమయాన్ని కేటాయిస్తారన్నారు. ఇంజినీరింగ్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్ వంటి కోర్సులు చదివే విద్యార్థులకు గల ఉద్యోగావకాశాలు ఎలా ఉన్నాయనేవి తెలియజేస్తారన్నారు. చదువు మధ్యలో ఆపేసి ఇంటివద్దనే ఉంటున్నవారు ఉద్యోగాలలోకి వచ్చేందుకు దూరవిద్యావిధానం గురించి తెలుసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా గీతంలో ప్రవేశం పొందగోరేవారికి గీతం అడ్మిషన్ టెస్ట్ (గాట్) -2018కి సంబంధించిన సమాచారం అందజేయడానికి ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రవేశ పరీక్షా విధానం, పరీక్షా కేంద్రాలు, నమూనా పరీక్షకు సంబంధించిన సమాచారం తదితర వివరాలను ఈ కేంద్రం నుంచి పొందవచ్చన్నారు. గీతం డీమ్డ్ వర్సిటీ ఆన్‌లైన్ దరఖాస్తు విధానం గురించి కూడా తెలుసుకోవచ్చన్నారు.

ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీ జనవరి 3, 2018 విజేతలు

1. పి. పద్మజ, బెంగళూరు; 2. ఇ. నాగకుమారి, నందికొట్కూరు; 3 ఏ. జ్యోత్స్న, శ్రీరాంనగర్ కాలనీ; 4. వకుళా దేవి, గుంటూరు; 5. కె. దుర్గామీనా, కాకినాడ; 6. జి. విజిత, యర్రగుంట్ల, కడప; 7. టి. కళ్యాణి, ప్రొద్దుటూరు; 8. టి. వల్లీసాయి, ఉయ్యూరు; 9. టి. అనురాధ, గుంటూరు; 10. టి. విజయలక్ష్మి, చిలకలూరిపేట. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్ చూడవచ్చు.

6న బండ్లమోటులో 'మీతో మీఎస్పీ'

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : బండ్లమోటు పోలీసుస్టేషన్‌లో ఈ నెల 6వ తేదీన 'మీతో మీఎస్పీ' కార్యక్రమం జరుగుతుందని రూరల్ ఎస్పీ వెంకట అప్పలనాయుడు తెలిపారు. గురువారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పోలీసుశాఖకు సంబంధించిన సమస్యలు, ఫిర్యాదులను మాత్రమే అందజేయాలన్నారు. సివిల్ వివాదాలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించమని అటువంటి అర్జీలు స్వీకరించమని తెలిపారు. జిల్లా కార్యాలయానికి హాజరు కాలేని వారు, తమ పరిధిలోని పోలీసుస్టేషన్లలో చెప్పుకోలేనివారు ఈ కార్యక్రమానికి హాజరై తమ సమస్యలు, ఫిర్యాదులు నిర్భయంగా తెలియజేయవచ్చని ఎస్పీ చెప్పారు.



రూరల్ ఎస్పీ వెంకట అప్పలనాయుడు

మలేషియా సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు మలేషియా దేశానికి చెందిన విశ్వవిద్యాలయం రూపొందించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనున్నామని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టరు దామోదరనాయుడు తెలిపారు. మలేషియా విశ్వవిద్యాలయం డిప్యూటీ ఉప కులపతి డాక్టరు డాటో ఇబ్రహీం బిన్‌చౌఉమర్ గురువారం గుంటూరుకు సమీపంలోని లాం విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. మలేషియా విశ్వవిద్యాలయం రూపొందించిన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని సృజనాత్మక శక్తిని, నైపుణ్యాన్ని పెంచటానికి గల అవకాశాలను దామోదరనాయుడు, శాస్త్రవేత్తలతో చర్చించారు. అనంతరం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాంఫాంలోని పత్తి, కంది, అపరాల పంటలను ఇబ్రహీం పరిశీలించారు. ప్రయోగశాలల్లో చేస్తున్న పరిశోధనలను అధికారులు వివరించారు. సమావేశంలో వర్సిటీ పరిశోధన సంచాలకులు ఎన్.వి.నాయుడు, అధికారులు పాల్గొన్నారు.



పత్తి పంట పరిశీలిస్తున్న మలేషియా విశ్వవిద్యాలయం వీసీ ఇబ్రహీం

రేపల్లె- విజయవాడ కరకట్ట బస్సు ప్రారంభం

రేపల్లె, న్యూస్‌టుడే : విజయవాడ కరకట్ట పాసింజరు బస్సు సర్వీసును రేపల్లె డిపో మేనేజరు జె.నాగేశ్వరరావు గురువారం ఉదయం 11 గంటలకు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరకట్టపై బస్సు నడపటం వల్ల పది కిలోమీటర్ల దూరంతో పాటు ఛార్జీ కూడా తగ్గుతుందని తెలిపారు. 2.15 గంటల సమయంలోనే గమ్యస్థానానికి చేరుస్తుందన్నారు. రేపల్లె నుంచి బయలుదేరి పెనుమూడి, ఓలేరు, వెల్లటూరు, కొల్లూరు వరకూ ఆర్‌అండ్‌బీ రహదారిపై ప్రయాణించి కొల్లూరు కరకట్ట మార్గంలో ఈపూరు, కొల్లిపర, మున్నంగి, గొడవర్రు, పాతూరు మణిపాల్ ఆసుపత్రి మీదుగా ప్రధాన రహదారిపైకెక్కి విజయవాడ డిపోకు చేరుతుందని ఆయన వివరించారు. ప్రస్తుతం ఒక బస్సును మూడు ట్రిప్పులు ఉదయం 5.20, 10.45, సాయంత్రం 4 గంటలకు తిప్పుతామని త్వరలో ఎక్స్‌ప్రెస్ సర్వీసు కూడా వేస్తామని డీఎం పేర్కొన్నారు.

18 నుంచి ఎన్టీఆర్ టెన్నిస్ కప్ టోర్నమెంట్

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ అసోసియేషన్, అమరావతి ఆధ్వర్యంలో ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు ఎన్టీఆర్ టెన్నిస్ కప్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి తెలిపారు. ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణంలో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు 200 మంది వరకు పోటీల్లో పాల్గొంటారన్నారు. తెదేపా వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. అండర్-12, అండర్-14, అండర్-16 విభాగాల్లో బాలబాలికలకు సింగిల్స్‌గా, 35 సంవత్సరాలు పైబడిన విభాగంలో డబుల్స్‌లో పోటీలు జరుగుతాయన్నారు. రాష్ట్ర తెదేపా కార్యదర్శి రాయపాటి రంగారావు మాట్లాడుతూ పోటీలకు చీఫ్ రిఫరీగా శ్రీకుమార్ వ్యవహరిస్తారన్నారు. విన్నర్స్‌కు రూ.10,000లు నగదు, ట్రోఫీ, రన్నర్స్‌కు రూ.5000లు నగదు, ట్రోఫీ అందజేస్తామన్నారు. క్రీడాకారులకు ఉచితంగా భోజన వసతి కల్పిస్తున్నామని వివరించారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు తమ పేర్లను ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణం టెన్నిస్ కోర్టుల్లో నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టోర్నమెంట్ కమిటీ అధ్యక్షుడు కమల్, కార్యదర్శి నల్లబోతు శ్రీనివాసరావు, కోశాధికారి సుబ్బారావు, సభ్యులు కిరణ్‌కుమార్, అప్పారావు, నరేంద్రకుమార్, రమణ, వేణు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి స్పెల్‌బీ పోటీలు

విజయపురిసౌత్: స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల (పీటీజీ-బాలురు)లో జిల్లాస్థాయి స్పెల్‌బీ పోటీలు గురువారం నిర్వహించారు. 17 గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. 3వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఒక్కో తరగతి నుంచి ఇద్దరు విద్యార్థుల చొప్పున పాల్గొన్నారు. వీరిలో 14 మంది జోనల్ లెవల్ స్పెల్‌బీ పోటీకి ఎంపికయ్యారు. జోనల్ లెవల్ స్పెల్‌బీ పోటీలు 31న నిర్వహిస్తామని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ పి.విజయకుమారి తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ జి.వీరయ్య, జిల్లా సమన్వయకర్త దయాకర్, ఆంగ్ల ఉపాధ్యాయులు పి.రాంబాబు, బి.వెంకటేశ్వర్లు నాయక్, వి.రూపవతి, పి.రామచందర్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



పోటీలో విద్యార్థులు

వర్సిటీలో అవగాహన ర్యాలీ

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో గురువారం మహాత్మా గాంధీ విగ్రహం నుంచి ప్రధాన రహదారి వరకు ఓడీఎఫ్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వర్సిటీలోని సంఘ సామాజిక బాధ్యత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రదర్శనను రిజిస్ట్రార్ జాన్‌పాల్ ప్రారంభించారు. బహిరంగ మల విసర్జన రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దేందుకు ఏఎన్‌యూ తన వంతు సహాయ సహకారాలందిస్తుందని జాన్‌పాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీసీ డీన్ ఆచార్య కోటేశ్వరరావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ప్రమీలారాణి, సీఎస్ఆర్ సమన్వయకర్త డాక్టర్ శైలజా అయ్యర్, కార్యక్రమాల అధికారి మంద్రు వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు.

మాచర్ల

బాధ్యతల స్వీకరణ

దుర్గి, న్యూస్‌టుడే : దుర్గి గ్రూపు దేవాలయాల కార్యనిర్వహణ అధికారిగా ఎస్‌వీఎన్ నరసింహారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. నిన్నటి వరకు ఇక్కడ పనిచేసిన పూర్ణ చంద్రరావు బదిలీపై వెళ్లడంతో క్రోసూరు మండలంలోని దేవాదాయ శాఖ కార్యాలయంలో పని చేస్తున్న జూనియర్ సహాయకుడు నరసింహారావుకు ఆ శాఖ కమిషనర్ కార్యనిర్వహణ అధికారిగా పదోన్నతి ఇచ్చారు.

లయన్స్ క్లబ్ బల్లలు, కుర్చీల వితరణ

కొత్తపల్లి (మాచర్ల గ్రామీణ), న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ అధ్యక్షుడు పాశం శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కొత్తపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో అవసరమైన బల్లలు, కుర్చీలను వితరణగా అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి, రామ్మూర్తి, అంజిరెడ్డి, గౌస్, కార్యదర్శి నరేంద్రసింగ్, వెంకటనారాయణ పాల్గొన్నారు.

సమర్థ నేత చంద్రబాబు

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి

గ్రామసభల్లో నేతలు, అధికారులు

మాచర్ల, న్యూస్‌టుడే

సీఎం చంద్రబాబుకు మిగతా నేతల మాదిరిగా వ్యవసాయం లేదు.. వ్యాపారాలు లేవు.. ఉన్నది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదేనని జడ్పీ మాజీ ఛైర్మన్, తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త రాయపాటి శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణంలోని 7,8,9 వార్డులలో జన్మభూమి- మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు వారి కుటుంబంలో చంద్రబాబును సభ్యునిగా చూసుకుంటున్నారని తెలిపారు. 2014 రాష్ట్ర విభజన తర్వాత సీఎంకు కూర్చోవడానికి కుర్చీ కూడా లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లింపులు, సంక్షేమ పథకాలు అమలవుతాయా అన్న అనుమానాలు వచ్చాయన్నారు. ఇలాంటి వాటికి చరమగీతం పాడి ప్రజలకు సమర్థమైన పాలన అందిస్తున్న గొప్ప వ్యక్తి చంద్రబాబు అని పేర్కొన్నారు. తెదేపా నియోజకవర్గ బాధ్యుడు కొమ్మారెడ్డి చలమారెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి సీఎం ప్రజల వద్దకే అధికారులను పంపుతున్నట్లు చెప్పారు. పురపాలిక అధ్యక్షురాలు మంగమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబును గెలిపించుకున్నా మాచర్లలో తెదేపా గెలవక అభివృద్ధిలో ముందుకు వెళ్లలేక పోతున్నామని, ఈసారి గెలిపిద్దామని కోరారు. పురపాలిక కమిషనర్ గిరికుమార్ మాట్లాడుతూ అర్హుల నుంచి ఇంటి నిర్మాణాలకు దరఖాస్తులు తీసుకుంటున్నట్లు చెప్పారు. తెదేపా నేతలు పుల్లారెడ్డి, డా. పార్వతయ్య, దుర్గ, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు మాట్లాడారు. కొత్తగా మంజూరైన పింఛన్లు, రుణాలు, గ్యాస్‌పొయ్యిలు పంపిణీ చేశారు.

సమస్యలపై ఏకరవు

గృహ పథకంతో పాటు, పింఛన్లు, రేషన్‌కార్డుల మంజూరుకు దరఖాస్తు పెట్టుకున్నా ఇవ్వడం లేదని పలువురు వాపోయారు. 7వ వార్డుకు హాజరైన చలమారెడ్డి, మంగమ్మ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నా పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఇంటి స్థలాలు ఇవ్వాలన్నా న్యాయం చేయలేదని పేర్కొన్నారు.

బోధిలవీడు (వెల్దుర్తి) : ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నూతన పథకాలు ప్రవేశ పెట్టిందని మండల ప్రత్యేక అధికారి ఏడీఏ కబ్బిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బోదిలవీడు, గుండ్లపాడు గ్రామాల్లో జన్మభూమి- మా ఊరు 5వ విడత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బోధిలవీడులో జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తహశీల్దార్ మువ్వా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో చుక్కల భూములను సాగు చేసుకుంటున్న రైతులు, భూమిపై 13 ఏళ్ల నుంచి సాగు చేసుకుంటున్నట్లు ఆధారాలు ఉంటే వారికి పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు చేస్తామన్నారు. నూతనంగా రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులను ఆయన పంపిణీ చేశారు. వెల్దుర్తి- గుండ్లపాడు రహదారిలోని పోరంబోకు భూమిలో 4 ఎకరాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కేటాయించాలని కోరుతూ గుండ్లపాడులో ఉపాధ్యాయులు ఎంపీడీవో సుగుణకు అర్జీ అందజేశారు. పంచాయతీరాజ్ ఏఈఈ పాశం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. అనంతరం పలు శాఖల అధికారులు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. విద్యార్థినులకు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఉత్తమ ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. సర్పంచులు తోటా ఆంజినేయులు, శ్రీరాములు, తెదేపా జిల్లా కార్యదర్శి మందలపు రామకృష్ణ, నేతలు శ్రీరామమూర్తి, తోటా శివ, పలువురు అధికారులు, నేతలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాయపాటి శ్రీనివాస్



బోధిలవీడులో రేషన్ కార్డులు అందజేస్తున్న అధికారులు



మంచికల్లు గిరిజన పాఠశాల విద్యార్థుల ప్రదర్శన

మంచికల్లులో వినతుల వెల్లువ

మంచికల్లు (రెంటచింతల) : ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి- మా ఊరు గ్రామసభ ఏర్పాటు చేసినట్లు మండల ప్రత్యేకాధికారి శివన్నారాయణ అన్నారు. గురువారం మంచికల్లులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 36 శాఖల అధికారులు పాల్గొన్న గ్రామసభలో మంచికల్లులో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి సభికులకు వివరించారు. గృహాలు, రేషన్ కార్డులు, పింఛన్లు, మరుగుదొడ్లు, ఓటరు కార్డు కోసం వచ్చిన 236 దరఖాస్తులు స్వీకరించినట్లు పంచాయతీ కార్యదర్శి వెంకయ్య వెల్లడించారు. 215 మంది రోగులను పరీక్షించి వైద్యసేవలు అందజేశారు. పాఠశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలు పెట్టారు. స్వచ్ఛభారత్ ప్రదర్శన చేశారు. విజేతలకు బహుమతి అందజేశారు. సదస్సులో ఎంపీపీ వడితె జీజా, తహశీల్దార్ జి.లెవీ, ఎంపీడీఓ శ్రీదేవి, ఏఓ పోట్ల నరసింహారావు, ఏపీఓ రేఖాజ్యోతి, ఏపీయం అంకమ్మరావు పాల్గొన్నారు. రెంటచింతల గిరిజన పాఠశాల విద్యార్థులు ప్రదర్శన చేశారు.

చినగార్లపాడు (కారంపూడి) : ప్రభుత్వం ప్రతి గ్రామంలో స్వచ్ఛత, పారిశుద్ధ్యాన్ని పెంపొందించేందుకు, మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు అందించిందని, వాటి నిర్మాణాలు చేసిన వారు వాటిని వినియోగించాలని ఎంపీపీ రమావత్ నాగుల్‌నాయక్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని చినగార్లపాడు, చినకొదమగుండ్ల గ్రామాల్లో జన్మభూమి- మా ఊరు గ్రామసభలను మాచర్ల నియోజకవర్గ ప్రత్యేకాధికారి బీకే నాగేశ్వరరావు నేతృత్వంలో నిర్వహించారు. చినగార్లపాడులో ఎంపీడీవో హీరాలాల్ నాయక్ బృందం, చినకొదమగుండ్లలో తహశీల్దార్ ప్రసూన బృందాలు గ్రామసభలు నిర్వహించాయి. చినకొదమగుండ్లలో ఎంపీపీ నేతృత్వంలో చెంబు శవయాత్ర నిర్వహించి పూడ్చి పెట్టారు. చినగార్లపాడులో విద్యార్థులకు ఖోఖో, వాలీబాల్ వంటి క్రీడల్లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల, గ్రామ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, తెదేపా నేతలు పాల్గొన్నారు.

జంగ మహేశ్వరపాడు (దుర్గి) : మండల పరిధిలోని జంగ మహేశ్వరపాడు, కాకిరాల గ్రామాల్లో గురువారం అధికారుల జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ముందుగా అధికారులు ప్రజలతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయా శాఖలకు సంబంధించిన సంక్షేమ పథకాలు, వాటి అమలు తీరు అధికారులు వివరించారు. ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి, సీఆర్‌డీఏ ఉప కలెక్టరు ఎన్. ఏసురత్నం మాట్లాడుతూ ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కారం చేయించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మభూమి గ్రామసభలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల సమస్యలకు సంబంధించిన అర్జీలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్ల ద్వారా తీసుకున్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు కొనకంచి హైమావతి, ఎంపీడీఓ అజ్మీరాదేవిక, తహశీల్దార్ కె. శివన్నారాయణమూర్తి, తెదేపా సీనియర్ నేత శెట్టిపల్లి యల్లమంద, ఆయా సర్పంచులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సభలో గందరగోళం

- ★ మాట్లాడే అవకాశం ఇవ్వలేదని ఎంపీటీసీ సభ్యుని వాగ్వావాదం
- ★ మాట్లాడనివ్వకుండా పంపిన ఎస్ఐ

నాగులవరం (మాచర్ల గ్రామీణ), న్యూస్‌టుడే : గ్రామ ప్రజాప్రతినిధిగా తనకు మాట్లాడే అవకాశం ఇవ్వనప్పుడు ఈ సభకు వచ్చి ప్రయోజనమేమిటని నాగులవరం ఎంపీటీసీ సభ్యుడు బద్దెల శ్రీనివాసరావు అధికారులతో వాదనకు దిగడంతో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. గురువారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన జన్మభూమి- మా ఊరు సభలో అధికారులంతా ప్రసంగించారు. కొద్దిసేపటికి మాజీ జడ్పీ ఛైర్మన్ రాయపాటి శ్రీనివాస్, తెదేపా నియోజకవర్గ బాధ్యుడు చలమారెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు వీరాస్వామితో పాటు మాజీ ఎంపీపీ సానికొమ్ము పుల్లారెడ్డి సభలో ప్రసంగించారు. అప్పటి వరకు తనకు అవకాశం వస్తుందని ఎదురు చూసిన నాగులవరం ఎంపీటీసీ సభ్యుడు (వైకాపా) బద్దెల శ్రీనివాసరావు అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఉదయం నుంచి ఇక్కడే కూర్చున్నా.. ఇప్పుడే వచ్చిన వారిని పిలిచారు. సమస్యలు చెప్పేందుకు కాకుంటే ఎందుకీ సభ.. ప్రజాప్రతినిధులుగా మాకు అవకాశం ఇవ్వరా.. అంటూ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డిని ప్రశ్నించారు. అక్కడే ఉన్న చలమారెడ్డి, వీరాస్వామి, ఎంపీటీసీ సభ్యుని మధ్య కొద్దిసేపు వాగ్వివాదం జరిగింది. ఒకరిద్దరు తెదేపా కార్యకర్తలు శ్రీనివాసరావు వద్దకు గొడవకు వెళుతుండగా చలమారెడ్డి వారించారు. శ్రీనివాసరావు మైకు తీసుకుని ప్రసంగిస్తుండగా విజయపురిసౌత్ ఎస్ఐ వాసు వేదికపైకి వచ్చి ఆయన్ను దూషిస్తూ ఇక్కడి నుంచి వెళ్లాలంటూ బెదిరించారు. అక్కడే ఉన్న కొందరు పోలీసులు ఎంపీటీసీ సభ్యున్ని సభ ప్రాంగణం నుంచి బయటకు పంపారు. ఇది ఎంతవరకు సమంజసమని శ్రీనివాసరావు వాపోయారు. పలువురు మహిళలు పథకాలు అందలేదని వాపోయారు.



ఎంపీడీవో, చలమారెడ్డితో ఎంపీటీసీ వాగ్వాదం

పాఠశాలకు బెంచీల బహూకరణ



బెంచీలు, విద్యార్థులతో దాతలు

మాచర్ల, న్యూస్‌టుడే : గాంధీక్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆజాద్‌నగర్ ఎంపీపీ ఆదర్శ పాఠశాలలో బెంచీలు అందజేశారు. ఆర్యవైశ్య సంఘ నేతలు పోలిశెట్టి పిచ్చయ్య, కపలవాయి రామారావు వీటిని అందజేశారు. ప్రతిఒక్కరూ విద్యను అలవరుచుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చందోలు నాగేశ్వరరావు, కర్నాటి మస్తాన్‌రావు, వెంకటనాగేశ్వరావు, ప్రధానోపాధ్యాయులు నాగమణి, కిరీటిరెడ్డి, పాపిరెడ్డి పాల్గొన్నారు.

సంచార పుస్తకశాల ప్రారంభం

కారంపూడి, న్యూస్‌టుడే : సంచార పుస్తకశాలను గురువారం స్థానిక అంకాళమ్మ దేవాలయ కూడలిలో ఎస్సై మురళి ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనంతో మేధోశక్తి పెరుగుతుందని, ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అవలంభించాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ సీపీఐ కార్యదర్శి కుర్రా గోవిందరాజులు, ఏఐవైఎఫ్ నాయకులు చిరుమామిళ్ల రామకృష్ణ, సూరె హనుమంతరావు, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



పుస్తకాలను పరిశీలిస్తున్న ఎస్సై మురళి

‘సంక్షేమ పథకాల అమల్లో అన్యాయం’



మాట్లాడుతున్న రామచంద్రారెడ్డి

మాచర్ల, న్యూస్‌టుడే : సంక్షేమ పథకాల అమల్లో అర్హులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బాధ్యుడు డా. రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జన్మభూమి సభల వల్ల ప్రయోజనం లేదని.. ఈ కమిటీల పేరుతో తెదేపా వారికే సంక్షేమ పథకాలు అందుతున్నట్లు ఆరోపించారు. గత 5 జన్మభూమి సమావేశాల్లో దరఖాస్తులు తీసుకోవడానికే అధికారులు పరిమితం అయినట్లు ఆరోపించారు. ఏటీఎంలలో నగదు లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ నేతలు రాధాకృష్ణ, సత్యనారాయణ, నాగరాజు, ఆదాం, లక్ష్మయ్య, అంజిరెడ్డి పాల్గొన్నారు.

మాచర్ల

అత్యాచారయత్నం కేసులో మాజీ హోంగార్డు అరెస్ట్

రెంటచింతల, న్యూస్‌టుడే : వివాహితపై అత్యాచారయత్నానికి ప్రయత్నించిన మాజీ హోంగార్డును గురువారం అరెస్ట్ చేసినట్లు స్థానిక ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు. రెండు రోజుల క్రితం స్థానిక అంకమ్మ నగర్‌కు చెందిన ఓ వివాహిత పట్ల అసభ్యంగా ప్రవర్తించటం, అత్యాచారయత్నానికి ప్రయత్నించిన ఘటనలో మాజీ హోంగార్డు పి.వెంకట కోటయ్యపై కేసు నమోదు చేశారు. గురువారం అతన్ని అరెస్ట్ చేసి గురజాల కోర్టులో హాజరు పరచగా రిమాండు విధించినట్లు వెల్లడించారు.

విద్యార్థులతో స్వచ్ఛభారత్ ప్రదర్శన

మండాది (వెల్దుర్తి), న్యూస్‌టుడే : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండలంలోని మండాది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులతో గ్రామంలో ప్రదర్శన చేశారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, పరిసరాలు అపరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు వివరించారు. మరుగుదొడ్లు వాడకపోతే కలరా, డయేరియా వంటి వ్యాధులు సంక్రమిస్తాయని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఈశ్వరయ్య, శ్రీనివాస్, ఎన్.రామకోటేశ్వరరావు, ఫ్రాక్లిన్, పీఎస్ఆర్ ఆంజనేయులు, ఆర్.ప్రసాదు పాల్గొన్నారు.

పెదకొదమగుండ్ల (కారంపూడి) : మండలంలోని పెదకొదమగుండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మరుగుదొడ్ల వినియోగంపై గ్రామంలో ప్రదర్శన చేశారు. మహిళల ఆత్మగౌరవం కాపాడుదాం, పారిశుద్ధ్యం పెంచుదాం అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

గురుకులాలకు బాలయోగి పేరు

కారంపూడి, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర విద్యాలయాలకు బాలయోగి గురుకులాలుగా పేరు పెట్టినట్లు ప్రిన్సిపల్ సుధాకర్ పేర్కొన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వివరించారు. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ తాడేపల్లి, అమరావతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ విద్యాలయాలకు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బాలయోగి గురుకులాలుగా మార్పు చేసినట్లుగా ఆయన తెలిపారు.

ఎమ్మార్పీఎస్ నేతల రాస్తారోకో

దుర్గి, న్యూస్‌టుడే : ఎస్సీ వర్గీకరణకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటివరకు శాంతియుతంగా న్యాయం కోసం పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నేత మంద కృష్ణమాదిగ అరెస్టుకు నిరసనగా స్థానిక బస్టాండు కూడలిలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు గంట పాటు రాస్తారోకో చేశారు. పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని కోరారు. నేతలు జి.శ్రీనివాసరావు, కందుకూరి రమేష్, కె.అక్కులు పాల్గొన్నారు.

వసతులు డొల్ల.. సమస్యలే నిలువెల్లా

ఆదర్శ పాఠశాలలో అసౌకర్యాలు ❑ ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

కండ్లకుంట (వెల్దుర్తి), న్యూస్‌టుడే

అది పేరుకే ఆదర్శ పాఠశాల కానీ సౌకర్యాలు శూన్యం.. నిత్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. అయినా అధికారగణం పట్టించుకోని పరిస్థితి. మండలంలోని కండ్లకుంటలో నిర్మించిన ఆదర్శ పాఠశాలలో అసౌకర్యాలు విద్యార్థుల పాలిట శాపంగా మారాయి. మౌలిక సదుపాయాలు ఉంటాయన్న ఆలోచనతో 2011లో 4.2 ఎకరాల విస్తీర్ణంలో రూ.3.2 కోట్ల ఆర్ఎంఎస్ఈ నిధులతో దీన్ని నిర్మించారు. వెనుకబడిన పల్నాడు ప్రాంతానికి ఇది వరంగా భావించారు. అయితే ఇందులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్న వారే లేరని ఆవేదన చెందుతున్నారు. ఏటా విద్యార్థులు ఈ పాఠశాలకు మంచి ఫలితాలు ఇస్తున్నా వీరికి సౌకర్యాలు సుదూరంగా ఉన్నాయి.



కండ్లకుంట ఆదర్శ పాఠశాల..



ప్రహరీ లేకుండా ఇలా...

ఇదేం క్రీడా మైదానం?

విద్యార్థులకు ఆటలు ఆడేందుకు ఇక్కడ మైదానం లేదు. భవనం పూర్తిగా రాతి ప్రాంతంలో నిర్మాణం చేపట్టడంతో విద్యార్థులకు క్రీడలు ఆడేందుకు స్థలం లేదు. ఈ మైదానాన్ని మట్టితో చదును చేసేందుకు ప్రణాళిక చేశారు. కానీ కార్యరూపం దాల్చలేదు. కొద్దిపాటి పనిచేసి మిన్నకున్నారు. ప్రహరీ లేక పశువులు నిత్యం ఈ మార్గంలో పొలాలకు వెళుతున్నాయి. ఆట స్థలం కావాలని విద్యార్థులు చాలా విధాలుగా ప్రయత్నించినా ఫలితం దక్కడం లేదు. ఆట స్థలం లేక క్రీడలలో రాణించలేకపోతున్నట్లు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



రాతిమయంతో క్రీడా మైదానం

ప్రత్యేక రవాణా సౌకర్యం ఏదీ?

మాచర్ల పట్టణం నుంచి 25 కిలోమీటర్ల దూరంలో పాఠశాల ఉంది. ఇక్కడ విద్య అభ్యసించేందుకు సుదూర ప్రాతాల నుంచి విద్యార్థులు బస్సు, ఆటోల మీదనే ఆధారపడి వస్తుంటారు. ప్రత్యేకంగా రవాణా సదుపాయాలు లేవు. ఈ మార్గంలో ఏపీఎస్ ఆర్టీసీ బస్సు సర్వీసులను గ్రామాల కోసం రోజుకు 3 సార్లు మాత్రమే తిప్పుతున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు పాఠశాల విడిచే సమయంలో ఒకే ఒక్క బస్సు మాత్రమే అందుబాటులో ఉండటం, అదీనూ పై గ్రామం నుంచి వచ్చేవారితో నిండిపోతుండటంతో ఇబ్బందులు పడుతున్నారు. గత్యంతరం లేక ఆటోలలో ప్రయాణించాల్సిన పరిస్థితి. ఒక్కో సమయంలో ఆటోలు అందుబాటులో లేక ఇబ్బంది పడుతున్నట్లు విద్యార్థులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రత్యేక బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

కారంపూడి యువకుని మృతదేహం గుర్తింపు

గ్రామీణ గుంటూరు : నగర శివారు తురకపాలెం సమీపంలోని ఖాళీ ప్లాట్లలో అనుమానాస్పదంగా మృతి చెందిన యువకుడి మృతదేహం ఆచూకీని నల్లపాడు పోలీసులు కనుగొన్నారు. కారంపూడికి చెందిన ఇరిగండ్ల రామాంజనేయులు(20)గా గుర్తించారు. అతనిపై ఆయా ప్రాంతంలో పలు చోరీ కేసులు ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. వారం క్రితం గురజాల జైలు నుంచి బెయిల్‌పై బయటకు వచ్చాడు. జైల్లోని ఓ ఖైదీ ఒక దినపత్రికలో ప్రచురితమైన మృతుడి చిత్రాన్ని గుర్తించి అక్కడ సిబ్బందికి వివరాలు అందించాడు. జైలు సిబ్బంది నల్లపాడు పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. వెంటనే మృతుని కుటుంబ సభ్యులు గుంటూరుకు బయలుదేరారు.

సేవాతత్పరుడు లక్ష్మయ్య

మంచికల్లులో ఆయన పేరు చేర్చాలి ✤ సమావేశంలో తెదేపా నేత అబ్బిరెడ్డి



లక్ష్మయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న అధికారులు, తెదేపా నేతలు

రెంటచింతల, న్యూస్‌టుడే : మండలంలోని మంచికల్లు గ్రామానికి సుదీర్ఘకాలంగా సేవలందించినందుకు యరపతినేని లక్ష్మయ్య పేరును మంచికల్లు లక్ష్మయ్యగా గ్రామ పేరును మార్చాలని తెదేపా మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి కోరారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో ఆయన పాల్గొన్నారు. మండలాధ్యక్షురాలు వడితె జీజీ అధ్యక్షత వహించారు. సమావేశంలో అబ్బిరెడ్డి మాట్లాడుతూ మంచికల్లు వాసులు నేడు దశబంధు కాల్వ ద్వారా రెండు మాగాణి పంటలు పండిస్తున్నారంటే 1983లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ ఆర్‌తో చర్చించి రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయించి మేజరు కాల్వ నిర్మించటమే కారణమేనన్నారు. గ్రామంలో రామాలయం అభివృద్ధికి, పల్నాటి అన్ని గ్రామాల నుంచి రోగులను నిమ్స్ వైద్యశాలకు తీసుకెళ్లి వైద్యసేవలు అందించిన అరుదైన నాయకుడు లక్ష్మయ్య అన్నారు. మాచర్ల, గురజాల నియోజకవర్గాల తెదేపా నేతలకు దిక్సూచిగా పని చేశారని వివరించారు. నేటికీ పల్నాట యరపతినేని లక్ష్మయ్యను మంచికల్లు లక్ష్మయ్యగానే అందరూ పిలుస్తారని, 10న ఆయన సంస్మరణ సభకు తరలి రావాలన్నారు. భారీగా అన్నదానం చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు సుమంత్ రెడ్డి, ఆరోగ్య కేంద్రం అధ్యక్షుడు రామకృష్ణ, తహశీల్దార్ లెవీ, ఎంపీడీఓ శ్రీదేవి, ఎస్సై కోటేశ్వరరావు, తులశ్యానాయక్, నేతలు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా పోటీలు

కారంపూడి, న్యూస్‌టుడే : 5వ విడత జన్మభూమి పురస్కరించుకుని స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు క్రీడా పోటీలు ఏర్పాటు చేశారు. ఈ మేరకు విద్యార్థులకు ఖోఖో, కోతి కొమ్మచ్చి, త్రోబాల్ వంటి అంశాల్లో పోటీలు నిర్వహించారు. క్రీడా పోటీలను సర్పంచి కాల్వ రత్తయ్య, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు ప్రారంభించారు. మూడు రోజుల పాటు విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు జన్మభూమి గ్రామసభలో బహుమతులను ప్రదానం చేయనున్నామని వ్యాయామ ఉపాధ్యాయుడు చినరత్తయ్య తెలిపారు. కార్యక్రమంలో బొమ్మిన అల్లయ్య, షేక్ మోదిన్‌సా, నాగలక్ష్మి, ఆరీఫ్, షకీర పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఉత్తమ ఫలితాలు



బహుమతులు అందుకున్న విద్యార్థులు

మాచర్ల, న్యూస్‌టుడే : విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. గురువారం పట్టణంలోని ఎస్‌కేబీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 22వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ ఏపీఆర్‌జేసీ ప్రిన్సిపల్ అంజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల జీవితాల్లో ఇంటర్ విద్య కీలకం అని, మంచిబాటలు వేసుకునే వారు ఇక్కడి నుంచే అడుగులు వేస్తారని చెప్పారు. రోటరీక్లబ్ అధ్యక్షుడు బోస్ మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా మాచర్ల ఎస్‌కేబీఆర్ జూనియర్ కళాశాలలో చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమని తెలిపారు. వాకర్స్ క్లబ్ నిర్వాహకులు గోపవరపు నాగేశ్వరరావు, చెంచిరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ కోటేశ్వరరావు కళాశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పూర్వ విద్యార్థులు సహకారంతో కళాశాలలో తాగునీటి కోసం మోటరు ఏర్పాటు చేస్తామని సాయి మార్కోండారెడ్డి ప్రకటించారు.

సత్తాచాటిన ఆదర్శ పాఠశాల బాలికలు



విజేతలతో పాఠశాల ఉపాధ్యాయులు

జెట్టిపాలెం (రెంటచింతల), న్యూస్‌టుడే : చదువుతో పాటు ఆటలలోనూ విద్యార్థినులు సత్తా చాటుతున్నారని జెట్టిపాలెం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఆర్.శైలజ అన్నారు. స్థానిక సాగర్‌మాత జూనియర్ కళాశాలలో ఇటీవల నిర్వహించిన యువజనోత్సవాలలో నాలుగు ప్రోత్సహకాలు సాధించినందుకు బుధవారం పాఠశాల ఆవరణలో అభినందన సభ ఏర్పాటు చేశారు. బాలికల విభాగంలో షటిల్ బ్యాడ్మింటిన్, ఏకవ్యక్తి, బృంద నృత్య ప్రదర్శనలలో ప్రథమ స్థానం, త్రోబాల్‌లో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నట్లు శైలజ వెల్లడించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఏడుకొండలు, వ్యాయామ ఉపాధ్యాయిని ధనలక్ష్మి, ఉపాధ్యాయులు నరేంద్రకుమార్, షీబారాణి, వరప్రసాద్, బ్యూలా, కృష్ణవేణి, జయంత్, శ్రీనివాస్, శ్రీలత పాల్గొన్నారు.

CLASSIFIEDS

AGRIBUSINESS

రొయ్యలు (ఓనామి) ఏకౌంట్ అయిన స్పాట్ క్యాష్‌కి కొనబడును. రైతులు, మీడియేటర్స్, మేత (Feed) కెమికల్స్ వ్యాపారస్తులకు పెట్టుబడి సౌకర్యం కలదు. 7306233333

AUTOMOTIVE

VEHICLES FOR SALE

AP07 CV 2582 HF Delux 2015 Model ★ T/R Glamur 2016 Model ★ AP07 DG 8613 Active 4G 2017 Model ★ AP07 DD 5534 Active 3G 2016 Model ★ AP 26 AY4247 Tractor ★ AP26 AY4248 Track. ఏ కండీషన్‌లో వున్నది ఆ కండీషన్‌లో అనే పద్ధతిపై అమ్మకానికి కలవు. కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్. ✆ 99851 22377.

BUSINESS SERVICES

ఉత్పత్తి, బిజినెస్, ఫైనాన్స్, కన్‌స్ట్రక్షన్, అన్ని సర్వీస్ సంస్థలు, సమాజముతో పరిచయాలు పెంచుకోవాలను కొంటున్నాము. A to Z సర్వీసెస్. ✆ 88855 22150.

WANTED DEALERS/AGENTS

మనీ ట్రాన్స్‌ఫర్, టికెట్ బుకింగ్స్, ఇతర ఆన్‌లైన్ సర్వీసులు, ఇవ్వబడును. తక్కువ పెట్టుబడితో లాభం, జిల్లావారీగా నెట్వర్క్ కలిగిన డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 7286030004/ 7286030005.

WANTED DISTRIBUTORS
Alphabets
(A NASSCOM Registered Co.)
Introducing
3D TECHNOLOGY TEXTBOOKS & NOTE BOOKS WITH AUGMENTED REALITY FOR SCHOOLS
A REVOLUTIONARY CHANGE IN TEACHING METHODOLOGY
99489 33369
87904 39969

BUSINESS OFFER

శ్రీమారుతి క్యాండిల్స్: మైనపు ఒత్తుల మీద్వారా తయారు చేయించి By Back తీసుకోబడును రోజుకి 2,700/- సంపాదించుకునే అవకాశం. సంప్ర: 73973 21499, 99401 39053.

EDUCATION

శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫైర్ & సేఫ్టి, ల్యాండ్ సర్వే, JCB, ప్రొక్లెయిన్, క్రేన్, ఫోర్క్ లిఫ్ట్, వెల్డింగ్, A/C మెకానిక్, ఆపరేటర్ ట్రైనింగ్స్. కోర్సు తర్వాత జాబ్ లభించును. హాస్టల్, ఫుడ్స్ కలదు. రైల్వేస్టేషన్ రోడ్, ఆంధ్రాబ్యాంక్ ATM పైన రాజమండ్రి. ✆ 99668 41177.

Rtd బ్యాంక్ మేనేజర్‌చే పలురకాలైన సబ్జెక్టులు వివరణాత్మకంగా పునాది గట్టిగా ఉండునట్లు చక్కగా బోధింపబడును. సంప్రః 96429 09849.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

HEALTH CARE

15వ ఉచిత మెగా క్యాంప్
ది.25-12-2017 నుండి ది.15-01-2018 వరకు
O.P., స్కానింగ్ ఉచితం
అట్లూరి IVF
37 Years Trusted Infertility Center
IVF లో మొదటి ISO 9001 : 2008
98485 90244, 0863-2225105

PEOPLE CARE

OLD AGE HOME

అమరావతి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గంll సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 97057 89955, 97058 69955.

REAL ESTATE

A.P.Govt అమరావతి రాజధాని నిర్మాణములనకు రైతులనుంచి తీసుకొన్న భూములకు ప్రతిగా సచివాలయం/VIT ప్రాంతంలో రైతులకిచ్చిన స్థలము అమ్మకము. J.P.చౌదరి. ✆ 84640 37777.

రాజధాని అమరావతి రాయపూడి మందడం, ఉద్దండరాయునిపాలెం వెలగపూడికి అతి దగ్గరలో గll 7500/- అపార్ట్‌మెంట్ ప్లాట్ 15 లక్షలు. బ్యాంక్‌లోన్ కలదు. 92464 70909.

ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన కోటప్పకొండ ప్రక్కన 30 ఎకరాల DTCP వెంచర్ నందు 12-36 నెలల సులభ వాయిదాలలో తక్కువ ధరలో ప్లాట్‌లు. అమరావతి దగ్గర CRDA అప్రూవల్ ప్లాట్లు కలవు. సంప్ర: 95506 95955.

FLAT FOR SALE

గుంటూరు శ్యామలానగర్‌లో Park Ville Projects వారి లక్ష్మీనిలయం అపార్ట్‌మెంట్ నందు 2 & 3 BHK గ్రేటెడ్ కమ్యూనిటీలో 120 ప్లాట్స్ కలవు. ✆ 99633 88996.

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

LAND FOR SALE

ప్రకాశం జిల్లా ఒంగోలు-నంద్యాల రోడ్‌లో ఒంగోలుకు 62 k.m, దొనకొండకు 34 k.m దూరంలో ఉద్యానవన పంటలను సేంద్రీ-సహజ పద్ధతిలో సాగుచేయుటకు అనువుగా తయారు చేసి, గోవులను, కషాయములకు కావలసిన మొక్కలను పెంచుతూ 10 బోర్లు కల్గిన ఏక ప్రదేశముగానున్న 50 ఎకరాల భూమి అమ్మకొనకు కలదు. ✆ 9949163768.

PLOT FOR SALE

తాడికొండ అడ్డరోడ్ నుండి రావెల వెళ్ళు మెయిన్‌రోడ్‌ను ఆనుకొని CRDA అప్రూవల్ ప్లాట్లు చ.గ. కేవలం రూ. 6500/- మాత్రమే బ్యాంక్ లోన్ సౌకర్యం. కష్టమర్లు మాత్రమే సంప్రll 91103 41418.

7 లక్షలు కలది 6.10 లక్షలు మాత్రమే. అమరావతి కొత్త రైల్వే లైన్‌కు 2 KM, ఔటర్‌కి 100 మీ, ఐకాన్ బ్రిడ్జికి 2 KMలో సొంత ఇంటి స్థలం. (నో బ్రోకర్స్). ✆ 95507 63551.

రాజధానికి అత్యంత దగ్గరలో ఉత్తరవాహినిగా ప్రవహిస్తున్న కృష్ణా నదికి, వైకుంఠపురం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయానికి అత్యంత సమీపంలో అమరావతి నుండి విజయవాడ వెళ్ళు మెయిన్ రోడ్‌ను ఆనుకొని పెద మద్దూరులో అత్యంత విలువైన ఓపెన్ ప్లాట్స్ చ.గ కేవలం రూ 4500/- మాత్రమే. సంప్ర: 99599 53069.

TO-LET

COMMERCIAL

గుంటూరు అరండల్‌పేట 9వ లైన్ 2వ అడ్డరోడ్ విశ్వజ్యోతి అపార్ట్‌మెంట్‌లో 14X10 కొలతలు గల షాపు ఆఫీసులకు, షాపులకు అద్దెకు కలదు. 98481 91207, 2356669.

JOBS

Ignis Careers Pvt Ltd., An English Training Frim is Recruiting Sales/ Marketing: 3 Years Exp. in School Related Business, Banking, Insurance Etc., Salary: 20K to 30K. Locations: Krishna, Guntur. Apply with CV/ Resume to hr@igniscareers.com, ✆ 9100778563/ 9989027755. (Call Between Mon-Sat 9.30 AM- 6 PM)

An ISO Certified Electronic Company Required Services Engineers and Sales Persons Qul: MBA, Diploma Electronics. ✆ 99633 44958.

Dream India Technologies Wanted 3yrs Exp Tally ERP-9, Faculty Qual: M.Com/ M.B.A/ CA/ ICWA. Salary 12,000/- - 16,000/-Rs Ph: 73311 94359.

Req Civil Eng(JR/SR) with 2 to 15 yrs Exp To work in Railway BGLINE Project. ✆ 82973 13335. E-mail:irpinfratech@yahoo.in.

Wanted Area Managers, Managers, BDM's, Agents, PRO's for Co-Operative Society Bank. Adv: Bank's, NBFC, Chits, Real Estates, LIC. hr8498876999@gmail.com

DS-MAX నందు 27 సంll లోపు ఇంటర్ to PG యువకులు 15,000/- పైన వెంటనే కావలెను. ఉచిత వసతి కలదు. ✆ 80964 25651, 90323 23256.

లేడి రిసెప్షనిస్ట్, ట్రైనర్, కంప్యూటర్ ల్యాబ్ ఫ్యాకల్టీ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్... తెనాలిలోని ప్రముఖ కంప్యూటర్ ఇనిస్టిట్యూట్‌కు కావలెను. ✆ 80085 87969.

PVC పైప్స్ & ఫిట్టింగ్స్ డిస్ట్రిబ్యూటర్‌కు సేల్స్ఎగ్జిక్యూటివ్స్ కావలెను. FMCH ఎలక్ట్రికల్ శానిటరీలో అనుభవం గల వారికి ప్రాధాన్యత. జీ: 12 వేలు, TA & DA. ✆ 91333 17689, 87.

25 సంllలుగా నడుపబడుతున్న ప్రముఖ బ్రెడ్ ప్రొడక్ట్‌లను సేల్ చేయుటకు పార్ట్‌టైమ్ & ఫుల్ టైం ఆటో డ్రైవర్స్ కావలెను. సంప్రll 90592 36666.

గుంటూరు CAFEలో పనిచేయుటకు అర్జెంటుగా లేడీస్ కావలెను. (22 సంllలోపు) ఆకర్షణీయమైన జీతం, బృందావన్ గార్డెన్స్ మెయిన్‌రోడ్, 96424 39161, 80744 01613.

గుంటూరు ప్రముఖ బేకరీ సంస్థలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్-3. అ: డిగ్రీ, జీ: 9 వేలు, కంప్యూటర్ అనుభవం వారు కావలెను. సేల్స్ బాయ్స్ కావలెను. జీ: 6 వేలు, అ: ఇంటర్. ✆ 98859 00500.

గుంటూరు ఓవర్‌సీస్‌లో పనిచేయుటకు లేడీ కౌన్సిలర్, రిసెప్షనిస్ట్ కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ. సంప్రll 85000 59394.

గుంటూరులోని ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీవారికి MBA అర్హత కలిగిన Good Looking Lady PRO's-2 Nos. కావలెను. 83319 22223, 88850 80059.

గుంటూరులో గ్లోబల్ ప్లాజా, నరసరావుపేటలో Vision Solutions నందు P/F టైమ్ అవకాశాలు కలవు. Q: Any Degree. Age: 20+. 94929 39816, 94404 20074.

ఆఫీస్‌బాయ్స్ వెంటనే కావలెను: జీ: 9 వేలు. 2 సంllలు. Exp. ఇంటర్ (పాస్/ఫెయిల్), వయస్సు 30 లోపు బ్రాడీపేట, ఫోన్: 9133386513.

7th-డిగ్రీ పాస్/ఫెయిల్ ఐన 39 మంది స్త్రీ/పు కావలెను. జీ.రూll9500/- + కమీషన్ + ఫ్రీరూమ్. సంప్రll 26 సంllలోపు వారు: సింధూప్రమోషన్స్, 14/3 అరండల్‌పేట, గుంటూరు. ✆ 85558 00261.

ప్రముఖ ఆడిటర్ (C.A) ఆఫీసు నందు పనిచేయుటకు B.Com & Tally అనుభవం కల్గి ఉన్న Male అభ్యర్థులు కావలెను. సాయిరామ్ కాంప్లెక్స్, కొత్తపేట, గుంటూరు. ✆ 99896 66307.

వేస్ట్ కాటన్ వ్యాపార సంస్థ నందు Excel, Tally, Book keeping అనుభవం గల అభ్యర్థులు కావలెను. చిలకలూరిపేట లోకల్‌వారు. ✆ 96427 16181.

ప్రముఖ తిరుమల ట్రాక్టర్స్ నందు చిలకలూరిపేట నాదెండ్ల మండలాల్లో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ & మెకానిక్స్ స్పేర్‌పార్ట్స్ ఇన్‌ఛార్జి కాll అ: డిగ్రీ/డిప్లమో, ITI. Ph: 96522 74477, 83749 50999.

నర్సింగ్ స్టాఫ్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. అహల్యా IVF సెంటర్. శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. ✆ 98485 90244, 73374 97288.

ఆఫీసులో పనిచేయుటకు ఇంటర్ చదివి తెలుగు టైపింగ్ వచ్చిన లేడీస్ కావలెను. అమరావతి తుళ్ళూరు చుట్టు ప్రక్కల వారికి ప్రాధాన్యత. కుర్రా వెంకట్రావు. ✆ 94946 79544.

Paytm, Mobikwik EKYC చేయుటకు 10th ఆllపైన చదివిన అభ్యర్థులు/డీలర్లు కావలెను. స్మార్ట్ ఫోన్ తప్పనిసరి. జీ: 8000 నుండి 12000. Ph: 88976 77889.

సువర్ణకుటీర్ డవలపర్స్ ప్రైలి నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మేనేజర్స్ కావలెను. అర్హత: 7th-డిగ్రీ. జీతం: 7000-22,000 (9/3 అరండల్‌పేట). ✆ 90003 07788, 93981 12070.

గుంటూరు ఓల్డ్‌క్లబ్‌రోడ్‌లో ఆపిల్ దంత వైద్యశాలలో పనిచేయుటకు అసిస్టెంట్‌లు కావలెను. సమయం: ఉ 10 గంll - సా 8.30 వరకు. జీతం: 7000. ✆ 92467 70555.

గుంటూరు నల్లపాడు రోడ్‌లో సీతారామ్ టౌన్‌షిప్ సాయితేజ అవెన్యూస్‌లో వాచ్‌మెన్‌గా పనిచేయుటకు కావలెను. సంప్రll 85198 45236.

గుంటూరులో వెలెక్స్ లాజిస్టిక్స్‌లో పనిచేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. బైక్, సిటీలో వారికి ప్రాధాన్యత. జీ: 8500/- + అర్హత: 10/ఇంటర్. ✆ 97048 96294, 95424 01907.

ప్రముఖ చిల్లీస్ ఎక్స్‌పోర్ట్స కంపెనీ నందు పనిచేయుటకు కంప్యూటర్ మరియు ఇంగ్లీషు పరిజ్ఞానం కలిగిన లేడి అకౌంటెంట్ కావలెను. ✆ 95734 55163.

నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత శిక్షణతో కూడిన ఉపాధి కోర్సులు: DTP, MS ఆఫీస్, ట్యాలీ, లాజిస్టిక్స్, టైపింగ్ నేర్పించబడును. సంప్ర: శ్రీ టెక్నాలజీస్, బ్రాడీపేట 4/7, సింధూరి హోటల్ ఎదురు. ✆ 92912 20045, 92962 53948.

మా సంస్థలో పర్మినెంట్‌గా వర్క్ చేయుటకు ఫీల్డ్ ఆఫీసర్స్(10) స్త్రీ/పు కావలెను. జీతం: 20,000/- జీవిత లక్ష్యం ఉన్న వారికి మాత్రమే. ✆ 88868 64725, 95158 19127.

ప్రముఖ ఉమెన్స్ టెక్స్‌టైల్ షోరూం "సోచ్" నందు పనిచేయుటకు సేల్స్ స్టాఫ్(M), క్యాషియర్(M) అనుభవం ఉన్నవారు వెంటనే కావలెను. సంప్ర: సోచ్ షోరూం, 4/7 బ్రాడీపేట, గుంటూరు. Ph: 0863-2339269, 90009 06993.

Amazon (ATES) నందు పనిచేయుటకు స్మార్ట్‌ఫోన్ & టూవీలర్ కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఫోన్ కాల్స్ టైమింగ్స్ ఉ: 10 గం. - సా: 5 గం.ల వరకు. Cont: 76600 22028.

ప్రముఖ ఫ్లైడడ్, పేపర్, సిమెంట్ ఫ్యాక్టరీలకు సెక్యూరిటి గార్డ్స్, హెల్పర్స్, సూపర్‌వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ M/F కావలెను. జీతం: రూ. 13 వేలు - 18 వేలు. రూమ్ + మీల్స్ ఫ్రీ. ✆ 91336 11487, 80968 01953.

మెడికల్ షాపులో (గుంటూరులోని 7Hills ఫార్మశీ నందు) పనిచేయుటకు Experience గల Male/Female స్టాఫ్ కావలెను. జీ: 10,000/- to 15,000/- సంప్రll 80199 74567, 99481 26425.

వైన్స్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన క్యాషియర్స్ క్లీనింగ్ బాయ్స్ హెల్పర్స్ కావలెను. వసతి + భోజన సౌకర్యం కలదు. సంప్ర: 70327 84260.

గుంటూరు చంద్రమౌళినగర్, గోరంట్లలోని ప్రముఖ విద్యాసంస్థల నందు పనిచేయుటకు తెలుగు, హిందీ, ఇంగ్లీషు, మ్యాథ్స్ ఈక్వేషన్స్ టైపింగ్ నందు అనుభవం కలిగిన DTP ఆపరేటర్లు, డిజైనర్లు మరియు హార్డ్‌వేర్ టెక్నీషియన్స్ కావలెను. సంప్రll 98487 78944, 98485 36975.

వెంకటసాయి ఏజన్సీస్ పాల ఆసుపత్రి వద్ద గుంటూరు హిందుస్థాన్ కంపెనీ డిస్ట్రిబ్యూటర్ వద్ద డెలివరీ బాయ్స్ మరియు షాపు వద్ద లేడి కీపర్స్ కావలెను. ✆ 94901 93116.n

MARKETING / SALES

Reavired Sales Executive for A Reputed Brand in Food Products (preferred-popcorn.com) for Vizag Region in General Trade. Pls Contact Mr. Rahul Reddy - 7680944361, Email your Resume. exceltrading.ind@gmail.com

DRIVERS

కారుడ్రైవర్లు వెంటనే కావలెను: జీ: 16-17 వేలు. ఓనర్ వద్ద ఆటోమెటిక్ లగ్జరీకార్లకు సిటీ, హైవేల్లో 8 సంllల అనుభవం. లైసెన్స్, 40 సంllలోపు వయస్సు. బ్రాడీపేట, ఫోన్: 9133386531.

SECURITY GUARDS

గుంటూరు బ్రాడీపేట, పీర్‌చర్లలో పనిచేయుటకు అనుభవం కల్గిన సెక్యూరిటీ గార్డ్స్ (జీ: 9,000/-) 12 గంll డ్యూటి, ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. Ph: 9666066055/ 9010906111

TOURS & TRAVELS

గోవా కర్ణాటక 20 క్షేత్రాలు ఈనెల 19న, శిరిడి + 21 క్షేత్రాలు ఈనెల 29న, శివరాత్రికి రామేశ్వరం + 30 క్షేll ఫిబ్రవరి 7న, ఫిబ్రవరి 27న 5 రోll పూరియాత్ర. ✆ 98662 46466.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నైపుణ్యాన్ని పెంచుకుంటేనే భవిత



మాట్లాడుతున్న ప్రాజెక్టు డైరెక్టర్ నాగేశ్వరరావు

పొన్నూరు(వడ్లమూడి), న్యూస్‌టుడే: విద్యార్థులు విద్యలో రాణించినంత మాత్రాన సరిపోదని, దానిలో నైపుణ్యాలను పెంచుకోవడం ద్వారానే భవితకు బాటలు వేసుకోవచ్చని ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ కార్పొరేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ బి. నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో మూడు జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సాంకేతిక అంశాలపై నిర్వహించిన శిక్షణ తరగతులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆధునిక ప్రపంచంలో సాంకేతిక అంశాలపై నైపుణ్యం పెంచుకుంటేనే ఉద్యోగాలు, ఇతర రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించి పాఠశాలల స్థాయి నుంచే సాంకేతిక అంశాలపై విద్యార్థులకు పట్టు సాధించేలా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థులకు ఇదొక సువర్ణ అవకాశమన్నారు. ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి బి. శివరామయ్య మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు సాంకేతిక అంశాలపై అవగాహన పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. తెలియని విషయాలను విద్యార్థులు భయపడకుండా అడిగి తెలుసుకోవడం ద్వారా ఆ అంశంపై అవగాహన కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి డాక్టర్ ఎంవైఎస్ ప్రసాద్, ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్ డీన్ డాక్టర్ వల్లభనేని మధుసూదనరావు, మోపిదేవి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగం సాహిత్య రంగానికి వేదిక కావాలి

వీవీఐటీ విద్యాసంస్థల అధినేత వాసిరెడ్డి విద్యాసాగర్



మాట్లాడుతున్న విద్యాసాగర్

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: పాఠశాల స్థాయి నుంచి విద్యారంగం సాహిత్య రంగానికి వేదికగా మారాల్సిన అవసరం ఎంతైనా ఉందని వీవీఐటీ విద్యాసంస్థల అధినేత వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. గుంటూరు శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అజో-విభొ-కందాళం ఫౌండేషన్ రజతోత్సవ కార్యక్రమం గురువారం రాత్రి నిర్వహించారు. ప్రారంభోత్సవ సభకు సంస్కృతి అధ్యక్షుడు పిన్నమనేని మృత్యుంజయరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి విద్యాసాగర్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు సాహిత్య సభలను తరచూ పరిచయం చేస్తే తెలుగు సాహిత్య రంగంతో వారి జీవితాలు ముడిపడి ఉంటాయన్నారు. ఆ ప్రభావంతో భవిష్యత్తులో తెలుగు భాష మీద మమకారం పెరగటం, కవిత్వాన్ని రాయటం, తెలుగును ఆదరించటం లాంటి మంచి లక్షణాలు అలవాటవుతాయన్నారు. దీనికోసం ప్రతి విద్యాలయం, కళాశాల ప్రత్యేక కార్యక్రమాలను తరచూ ఏర్పాటు చేస్తుండటం మేలని సూచించారు. సభలో అజో-విభొ-కందాళం ఫౌండేషన్ ఆహ్వాన సంఘం సమన్వయకర్త డాక్టర్ డి.ఎస్.ఎన్.మూర్తి(హైదరాబాద్), బాపట్ల వివేకా సర్వీస్ సొసైటీ నిర్వాహకుడు అంబటి మురళీకృష్ణ, ప్రత్యేక సంచిక సంపాదకుడు మోదుగుల రవికృష్ణ, సంస్కృతి సంస్థ వ్యవస్థాపకుడు సర్రాజు బాలచందర్, తదితరులు ప్రసంగించారు. సాహితీవేత్త దాసరి చంద్రశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఇదే వేదికపై పోటీ నాటికల పరిచయాన్ని కరణం సురేష్ చేశారు. అనంతరం తెలుగు నాటక రంగంలో విశిష్ట వ్యక్తి సత్కారాన్ని శనివారపు నరసింహారెడ్డి(జోత్స్న)కు, రంగస్థల సేవామూర్తి జీవితకాల సాధన పురస్కారాన్ని డీఎస్ఎన్ మూర్తికి నిర్వాహకులు అందించి ఘనంగా సత్కరించారు. ఆ తర్వాత హైదరాబాద్ కళాంజలి సంస్థ వారు బాలగంగాధర్ తిలక్ రచించిన 'ఊరి చివర ఇల్లు' మూలకథకు ఎ. భాస్కర చంద్ర నాటకీకరించిన 'అనంతానంతం' నాటికను ప్రదర్శించారు. కొల్లా రాధాకృష్ణ నాటికకు దర్శకత్వం వహించారు. దీని తర్వాత శ్రీరామచంద్ర మౌళీ మూలకథకు బి.వి.ఆర్. శర్మ, నాటకీకరణ అందించిన 'భూమి దుఃఖం' నాటికను ప్రదర్శించారు. యేపూరి హరిబాబు దర్శకత్వంలో నాటిక సాగింది.

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 86, రిటైల్ ధర - 108, చికెన్ విత్ స్కిన్ - 157, చికెన్ స్కిన్‌లెస్ - 178.
కృష్ణా జిల్లాలో: బ్రాయిలర్ ఫారం ధర - 86, రిటైల్ ధర -108, చికెన్ విత్ స్కిన్ -157, చికెన్ స్కిన్‌లెస్ - 178.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ధర -89, 96, 106, చికెన్ విత్ స్కిన్- 172, చికెన్ స్కిన్‌లెస్- 182.

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.88 పైll.
★ నెక్ విజయవాడ ఆఫీస్: Ph: 0866 - 6582559.

గ్రామగ్రామాన

తపాలా జీవిత బీమా

ప్రీమియం తక్కువ.. బోనస్‌లు ఎక్కువ

తపాలా శాఖ జీవిత బీమా చేయించుకుంటే.. ఇతర సంస్థల కంటే ప్రీమియం తక్కువగా ఉంటుందని, బోనస్‌లు కూడా అధికంగా వస్తాయని వివరిస్తున్నారు. ఇతర సంస్థల్లో పాలసీ తీసుకుంటే.. పాలసీ విలువ కంటే అధిక మొత్తంలో చెల్లించాల్సి వస్తుందని చెబుతున్నారు. తపాలా శాఖలో పాలసీ విలువ కంటే తక్కువ మొత్తం చెల్లించడమే కాకుండా కచ్చితమైన అధిక బోనస్‌లు పొందవచ్చంటున్నారు. పాస్‌బుక్ ఇవ్వడం వల్ల ప్రతి లావాదేవీ రికార్డు ఉంటుందంటున్నారు. ఏజెంట్ల మాయలో పడాల్సిన అవసరం ఉండదని, వాళ్లు ప్రీమియం చెల్లించారో లేదోనన్న ఆందోళన చెందాల్సిన పని ఉండదంటున్నారు. ఏ తపాలా శాఖ కార్యాలయంలోనైనా ప్రీమియం కట్టవచ్చని, ఆన్‌లైన్ సదుపాయం కూడా ఉందని తెలియజేస్తున్నారు. జీవిత బీమా ఉండటం వల్ల కలిగే లాభాలు, అనుకోని సంఘటన ఏదైనా జరిగితే కుటుంబానికి ఆర్థికంగా భరోసా కల్పించవచ్చని వివరిస్తున్నారు.

ఎంపీ రాయపాటి దత్తత గ్రామంలో..

నరసరావుపేట డివిజన్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ఎంపీ రాయపాటి సాంబశివరావు దత్తత గ్రామమైన ధర్మవరంలో 210 కుటుంబాలను గుర్తించి జీవిత బీమా చేయించారు. రాత్రి 7 నుంచి 10 గంటల సమయంలో సిబ్బందితో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్థిక స్థోమతకు అనుగుణంగా పాలసీను వివరించి గ్రామస్థులతో చేయించారు. దీంతో పాటు రొంపిచర్ల మండలం తురుమెళ్ల గ్రామంలో సైతం శత శాతం జీవిత బీమా చేయించేలా ముందుకెళ్తున్నారు.



తెనాలి డివిజన్ పేరలి గ్రామంలో గ్రామస్థులకు వివరిస్తున్న సిబ్బంది

ఈనాడు డిజిటల్, గుంటూరు

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు జీవిత బీమాపై అవగాహన కల్పిస్తూ.. వారందరూ పాలసీ తీసుకునేలా తపాలా శాఖ ప్రయత్నిస్తోంది. జిల్లాలోని మూడు డివిజన్ల(గుంటూరు, తెనాలి, నరసరావుపేట) పరిధిలో ఇప్పటికే దాదాపు 1000 కుటుంబాలతో ఈ విధంగా తపాలా జీవిత బీమా చేయించారు. సంసద్ ఆదర్శ గ్రామ యోజనలో భాగంగా ముందుగా ఎంపీ దత్తత గ్రామాల్లోని కుటుంబాలకు శత శాతం చేయించారు. ఈ స్ఫూర్తితో డివిజన్‌లోని అన్ని గ్రామాల్లోనూ చేయించేలా ముందుకెళ్తున్నారు. ఇది ఒక్కటే కాకుండా తపాలా శాఖ అందిస్తున్న సేవింగ్స్ ఖాతా, ఆర్‌డీ, సుకన్య సమృద్ధి యోజన, తదితర పథకాలను వివరించి, వాటిని వినియోగించుకునేలా అవగాహన కల్పిస్తున్నారు.

జిల్లాలో తపాలా శాఖ డివిజన్‌లు : 3

డివిజన్	ఎంపిక చేసుకున్న గ్రామం	బీమా చేయించిన కుటుంబాలు
గుంటూరు	అనంతవరప్పాడు	421
నరసరావుపేట	ధర్మవరం	210
తెనాలి	పేరలి	293

ఒక్కో డివిజన్‌లో ఒక్కో రకంగా

గ్రామాల్లో దీనిపై అవగాహన కల్పించేందుకు ఒక్కో డివిజన్ ఒక్కో రకమైన ప్రచారాన్ని ఎంచుకొంది. ప్రజలు అందుబాటులో ఉండే సమయంలో సిబ్బంది, గ్రామ సర్పంచి, ఎంపీటీసీ, ఇతర గ్రామ పెద్దలతో కలిసి ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు.

ఎంపీ గల్లా జయదేవ్ దత్తత గ్రామంలో..

గుంటూరు డివిజన్‌లో తపాలా శాఖ సూపరింటెండెంట్ సత్యనారాయణ, ఎంపీ గల్లా జయదేవ్‌ను కలిసి ఆయన దత్తత గ్రామమైన అనంతవరప్పాడులో తపాలా శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న ప్రచారం గురించి వివరించారు. ఎంపీ సహకారంతో గత నవంబరు 3వ తేదీ నుంచి అనంతవరప్పాడులో సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో సిబ్బందితో ఇంటింటికీ వెళ్లి తెలియజేశారు. కుటుంబ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వారికి తగ్గ పాలసీలను వివరించారు. గ్రామంలో 421 పాలసీలు చేయించారు. అంతకుముందు మంగళగిరిలో కురగల్లు సంపూర్ణ బీమా గ్రామంగా ప్రకటించారు. ఈ గ్రామంలో ఉన్న అన్ని కుటుంబాలకు ఆ సౌకర్యం కల్పించారు. డివిజన్‌లోని అన్ని గ్రామాల్లో ఈవిధంగా వంద శాతం అందుకునేలా ముందుకెళ్తున్నట్లు సత్యనారాయణ తెలిపారు.

ఎంపీ మాల్యాద్రి శ్రీరామ్ దత్తత గ్రామంలో..

తెనాలి డివిజన్ సూపరింటెండెంట్ హరికృష్ణప్రసాద్, ఎంపీ మాల్యాద్రి శ్రీరామ్ దత్తత గ్రామమైన పేరలిలో 286 కుటుంబాలను గుర్తించి 293 పాలసీలు చేయించారు. ప్రత్యేకంగా పోస్టుమాస్టర్, పోస్టుమ్యాన్, అసిస్టెంట్ సూపరింటెండెంట్, సిబ్బంది కలిసి ఉదయం నుంచి రాత్రి 9 గంటల వరకు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఎంపీ మాల్యాద్రి సహకారంతో గ్రామపెద్దలతో కలిసి నవంబరు చివరి వారంలో ప్రచారం మొదలుపెట్టారు. డిసెంబరు రెండో వారంలో లక్ష్యాన్ని అందుకున్నారు. వీటితోపాటు తెనాలి సూపరింటెండెంట్ పరిధిలోని తెనాలి, బాపట్ల, రేపల్లె సబ్‌డివిజన్లలో ఒక్కో గ్రామాన్ని ఎంచుకుని, రెండు నెలల్లో అక్కడ కూడా ప్రచారం చేయనున్నట్లు హరికృష్ణప్రసాద్ తెలిపారు.

చట్ట సవరణకు వ్యతిరేకంగా నేడు నిరసనలు



సమావేశంలో మాట్లాడుతున్న నన్నపనేని శివాజీ

మల్లికార్జునపేట(గుంటూరు), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత పేరుతో మోటారు వాహనాల చట్ట సవరణ చేసి డ్రైవర్లపై శిక్షలు కఠినతరం చేయాలనే బిల్లు రాజ్యసభలో ఆమోదానికి పెట్టిందని, ఆ బిల్లును వ్యతిరేకిస్తూ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నిరసన ప్రదర్శనలను చేపట్టనున్నట్లు ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నన్నపనేని శివాజీ తెలిపారు. బ్రాడీపేటలోని సీపీఎం కార్యాలయంలో గురువారం రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. శివాజీ మాట్లాడుతూ చిన్న చిన్న పొరపాట్లుకు కూడా జైలు శిక్షలు, డ్రైవింగ్ లైసెన్సులు, వాహన పర్మిట్ల రద్దు వంటి వాటితో డ్రైవర్ల ఉపాధి దెబ్బ తీస్తుందన్నారు. తక్షణం బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకుమాను నాగేశ్వరరావు, నగర కార్యదర్శి నళినీకాంత్, నగర అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, ఖాసిం షహీద్, అప్పారావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు ఒప్పంద కార్మికుల ఐక్యవేదిక అధ్యక్షుడిగా హరి



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న హరి, రత్నకుమారి తదితరులు

గుంటూరు విద్యుత్తు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు కాంట్రాక్టు కార్మికుల ఐక్యవేదిక గుంటూరు సర్కిల్ కార్యాలయం అధ్యక్షుడిగా ఎస్.హరి, కార్యదర్శిగా రత్నకుమారి ఎన్నికైనట్లు ఆ సంఘం నాయకులు రాజశేఖర్ తెలిపారు. విద్యుత్తు భవన్‌లో గురువారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నికలు జరిగినట్లు తెలిపారు. అనంతరం విద్యుత్తు సంస్థల్లో పనిచేసే ఒప్పంద కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఈనెల 27 నుంచి జరిగే నిరవధిక సమ్మెకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించినట్లు తెలిపారు.

అశ్వమేధ గాయత్రీ మహా యజ్ఞానికి సర్వం సిద్ధం

- ✤ అఖిల విశ్వ గాయత్రీ పరివార్ పర్యవేక్షణ
- ✤ నేడు 11 వేల మందితో కలశ యాత్ర
- ✤ భారీగా తరలి వచ్చిన భక్తులు



501 యజ్ఞకుండములు



నిర్మాణం పూర్తయిన వేదిక

మంగళగిరి, న్యూస్‌టుడే:

అఖిల విశ్వగాయత్రీ పరివార్, శాంతికుంజ్, హరిద్వార్ ఆధ్వర్యంలో మంగళగిరి సమీపంలోని ఎన్.ఆర్.ఐ. మెడికల్ కళాశాల ఆవరణలో అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞం నిర్వహణకు భారీ ఏర్పాట్లు చేశారు. ఈనెల 5 నుంచి 8 వరకు జరిగే మహాయజ్ఞం కోసం విశాలమైన ఆవరణలో పందిళ్లు వేశారు. దేశం నలుమూల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈనెల 5వ తేదీ మధ్యాహ్నం కలశయాత్రతో మహాయజ్ఞం ప్రారంభమవుతుంది. అసంఖ్యాకంగా తరలివచ్చే భక్తులకు వసతి ఏర్పాట్లు చేశారు. ఉత్తర, దక్షిణ భారతదేశం నుంచి వచ్చే వారి కోసం ప్రత్యేక వంటకాలు వండిస్తున్నారు. వేలసంఖ్యలో స్వచ్ఛంద సేవకులు విధులు నిర్వహిస్తున్నారు.

విశ్వాన్ని, దేశాన్ని శక్తిమంతం చేసేందుకు యజ్ఞం: విశ్వాన్ని, దేశాన్ని శక్తిమంతం చేయటానికి ఒక వైజ్ఞానిక, ఆధ్యాత్మిక ప్రయోగమే అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞమని నిర్వాహకులు తెలిపారు. శౌర్యానికి, శక్తికి ప్రతీకలు అశ్వం లక్షణాలు. సామూహికంగా ప్రజలను జాగృతి చేయటం, నిద్రాణమై ఉన్న ప్రతిభా పాటవాలను మేల్కొలిపి, సభ్యత, సంస్కారం వృద్ధి చేయటానికి ఈ మహాయజ్ఞం నిర్వహిస్తున్నామని తెలిపారు. 501 కుండములతో యజ్ఞశాల ఏర్పాటు చేశారు. ఆవరణలో తులసి, గులాబీ, పలురకాల పూలమొక్కలను ఉంచారు. యజ్ఞశాల చుట్టూ మూడు ద్వారాలు నిర్మించారు. భారీ వేదిక ఏర్పాటు చేశారు.

గుర్తింపు కార్డులు జారీ: మహాయజ్ఞం సందర్భంగా ఆవరణలో పలు స్టాల్స్ ఏర్పాటు చేశారు. ప్రత్యేక వైద్య శిబిరాలు, మందులు సిద్ధం చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన వారు వస్తున్నందున వీరందరి పేర్లు నమోదు చేసుకుని గుర్తింపు కార్డులు జారీ చేశారు. స్వచ్ఛంద వలంటీర్లతోనే స్వచ్ఛభారత్, రక్షణ చర్యలు చేపడతారు. చిత్రప్రదర్శనశాల, చలనచిత్రశాల ఏర్పాటు చేశారు.

శ్రీవారి ఆలయం నుంచి కలశయాత్ర: మంగళగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవస్థానం తూర్పు రాజగోపురం నుంచి జనవరి 5వ తేదీ మధ్యాహ్నం 2గంటలకు కలశయాత్ర ప్రారంభమవుతుంది. వేల మంది మహిళలు ఇందులో పాల్గొంటారు. కలశయాత్ర మూడు కిలోమీటర్లు దూరం సాగి మహాయజ్ఞం జరిగే ఆవరణకు చేరుతుంది. ఈ యాత్రలో 11వేల మంది పాల్గొంటారు.

ఇవీ కార్యక్రమాల వివరాలు

✤ యజ్ఞశాలలో 6న అశ్వమేధిక దేవపూజనం, అశ్వమేధిక వైదిక యజ్ఞం నిర్వహిస్తారు. నిర్వహణకు 501 యజ్ఞకుండములు నిర్మించి ఆధ్యాత్మిక భావం ఉట్టిపడేలా అలంకరించారు. సాయంత్రం నుంచి రాత్రి వరకు సంగీత విభావరి, మహాత్ముల దివ్యప్రసంగాలు ఉంటాయి.

✤ 7వ తేదీ ఉదయం 7.30గంటల నుంచి అశ్వమేధిక వైదిక యజ్ఞం, షోడశసంస్కారాలు, ఉదయం 9.30 గాయత్రీ మహామంత్రదీక్ష, (శైలాబాలసండ్యా, డాక్టర్ ప్రణవ్ పండ్యా సముఖం నుంచి), సాయత్రం 5గంటలకు ప్రసంగాలు ఉంటాయి. రాత్రి 7 గంటలకు 24వేల దీపాలతో దీప మహాయజ్ఞం నిర్వహిస్తారు.

✤ 8వ తేదీ ఉదయం 7.30గంటలకు అశ్వమేధిక వైదిక యజ్ఞం, షోడశసంస్కారాలు, గాయత్రీ దీక్ష, మధ్యాహ్నం 1గంటకు మహాపూర్ణాహుతి, దేవతలకు వీడ్కోలు.



భక్తులకు భోజనాలు వడ్డిస్తున్న సేవకులు

ప్రత్యేక వంటశాల, భోజనం ఏర్పాట్లు: ప్రత్యేకంగా వంటలు తయారుచేసేందుకు పాకశాస్త్ర నిపుణులను రప్పించారు. వంటశాలో సాంప్రదాయ పద్ధతిలో కట్టెలతో వంట చేయటానికి ప్రత్యేకమైన పొయ్యిలు నిర్మించారు. ఇందుకోసం వంటచెరకు, వంటపాత్రలు సిద్ధం చేశారు. దేశం నలుమూల నుంచి వచ్చే భక్తులకు ఉచిత భోజనం, వసతి ఏర్పాట్లు చేశారు. 10ఎకరాల విస్తీర్ణంలో అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞం ఏర్పాట్లు చేయగా, మరో 10 ఎకరాల్లో వసతి కల్పించారు. రెండు ఎకరాలలో వంటశాల, భోజనం ఏర్పాట్లు చేశారు. జాతీయ రహదారికి పడమర వైపు 6 ఎకరాల్లో వాహనాల పార్కింగ్, ఎన్.ఆర్.ఐ.మెడికల్ కళాశాల ఉత్తరభాగాన ఉన్న రెండు ఎకరాల్లో మరో పార్కింగ్‌స్థలం ఏర్పాటు చేస్తున్నారు. ప్రత్యేక బస్‌స్టాండ్ ఏర్పాటు చేస్తున్నారు.

చరిత్రకు ప్రాణం

ఉపాధ్యాయుని కృషి

పురాతన కట్టడాలకు రూపం





తొమ్మిది అడుగుల బుద్ధుని పాలరాతి విగ్రహం

విజయపురిసౌత్, న్యూస్‌టుడే

ఓ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుని కృషి ఫలితమే నేటి విశ్వవిఖ్యాత నాగార్జునకొండ మ్యూజియం. 1926లో కృష్ణానది లోయలోని మల్లారెడ్డిగూడేనికి సూరపరాజు వెంకట్రామయ్య ఉపాధ్యాయునిగా వచ్చారు. ఆయన రాకతో పురాతన బౌద్ధ కళాసంపద వెలుగులోకి వచ్చింది. అదెలాగంటే.. బుద్ధధాతువు లభించిన మహాచైత్యం మీద అప్పటికే మట్టిపూడిక వేసింది. ఇక్ష్వాకుల పాలన అనంతరం విజయపురి రాజధాని స్థాయి కోల్పోయింది. బౌద్ధం నిరాదరణకు గురైంది. వైదిక మతం మళ్లీ లోయలో విజృంభించింది. క్రీస్తుశకం 17వ శతాబ్దం నాటికి అలనాటి చారిత్రక వైభవ శిల్పాలు కొన్ని శిథిలమయ్యాయి. వరదల కారణంగా తీరం మీద క్రమంగా మట్టి పేరుకుపోతూ అమూల్యమైన కళాసంపద ఇసుక మేటల కిందకు చేరింది. ఈ చరిత్ర సాక్ష్యాలను పరిశీలించి దాని విశిష్టతను వెంకట్రామయ్య గుర్తించారు. ఈ శిల్పాలు బ్రహ్మాండమైన చరిత్రను వెలుగులోకి తెస్తాయని భావించారు. వెంటనే అప్పటి పల్నాడు తాలూకా స్కూల్ ఇన్‌స్పెక్టర్ వెంకటనారాయణకు మద్రాసులో ఉన్న పురావస్తు కార్యాలయానికి సుదీర్ఘమైన లేఖలు రాశారు. దీంతో 1926 మార్చి నెలలో పురావస్తు శాఖ తెలుగు విభాగంలో పని చేస్తున్న ఎ.రంగనాథ సరస్వతి పరిశోధన నిమిత్తం ఇక్కడికి వచ్చారు. ప్రాముఖ్యం తెలుసుకున్న ఆయన పైఅధికారులకు నివేదిక సమర్పించారు. పురావస్తు శాఖ పర్యవేక్షకుడు ఏహెచ్‌లాంగ్ హార్స్ట్ సూచనల మేరకు 1927 నుంచి 1931 వరకు తవ్వకాలు జరిపి పరిశోధనలు చేశారు. దీంతో పూడిక మధ్య మహా చైత్యం, నాగార్జున విశ్వ విద్యాలయం, విజయపురి నగర నిర్మాణ తీరు వెలుగులోకి వచ్చాయి. నాగార్జునసాగర్ జలాశయ నిర్మాణ ప్రతిపాదన ఒక రూపానికి వచ్చిన తరుణంలో 1954 ఆగస్టులోనే ఆర్.సుబ్రహ్మణ్యం పర్యవేక్షకునిగా కేంద్ర పురావస్తు శాఖ ప్రత్యేక విభాగాన్ని ఇక్కడ ప్రారంభించింది. ఈ లోయలో అనేక ప్రదేశాల్లో తవ్వకాలు జరిపారు. మానవుడి పాతరాతి యుగం నుంచి చారిత్రక యుగం వరకు సాధించిన నాగరికత ప్రగతికి ప్రతిరూపాలుగా పురావస్తు సంచయం లభించింది. తవ్వకాలు జరిపిన ఫలితంగా బుద్ధ జీవిత చరిత్ర తెలిపే శిల్పాలు, బుద్ధజాతక కథలు, కళారూపాలు, పాలరాతి బుద్ధ విగ్రహాలు, కళారూపాలు లభించడం ఉపాధ్యాయుని కృషి ఫలితమే అని చెప్పాలి.



కొండపై పునర్నిర్మించిన స్తూపం

వినూత్న సాగు.. ఆదాయం బాగు

❖ పల్నాడు ఉద్యాన కేంద్రం రెంటచింతల

❖ షేడ్‌నెట్ ద్వారా పంటలు

రెంటచింతల, న్యూస్‌టుడే

పల్నాట రెంటచింతలలో ఆధునిక సేద్యం కొత్తపుంతలు తొక్కుతోంది. షేడ్‌నెట్‌లో మిరప నారు పెంచుతున్నారు. రక్షిత వ్యవసాయం (షేడ్‌నెట్) సాగు ఏటికేడు పెరుగుతోంది. తక్కువ విస్తీర్ణంలో అధిక దిగుబడులు, అధికాదాయం దీని ప్రత్యేకత. మండుటెండల్లోనూ ఉష్ణోగ్రతల్ని 35 డిగ్రీలకు తగ్గించి తక్కువ నీటితో సాగు చేయవచ్చు. పాలినెట్, ఇన్‌సెక్ట్ నెట్ ద్వారా పురుగులు, కీటకాల నియంత్రణ వల్ల మందుల పిచికారీ చేయనక్కర్లేదు. ఎరువులు కూడా నేరుగా మొక్కకే అందించవచ్చు. సాధారణంగా మూడు, నాలుగెకరాల్లో వచ్చే ఉత్పత్తిని షేడ్ నెట్‌లో ఒక ఎకరంలోనే తీయొచ్చన్నది ఉద్యానశాఖ అధికారుల అంచనా. రెంటచింతలలో రక్షిత వ్యవసాయం ప్రస్తుతం వంద ఎకరాల వరకు విస్తరించింది.

రూ.10 లక్షల వరకు రాయితీ: షేడ్ నెట్ సాగుకు ఉద్యానశాఖ 50 శాతం రాయితీలతో ప్రోత్సహిస్తోంది. నాలుగు మీటర్ల ఎత్తుతో ఎకరా విస్తీర్ణంలో బిందు, తుంపర సేద్యం, మంచువర్షం (ఫాగర్స్) పరికరాలు షేడ్‌నెట్ అమరికలకు సుమారు రూ. 20 లక్షల వరకు వ్యయం అవుతుంది. ఇందులో గరిష్ఠంగా రూ. 10 లక్షల వరకు రాయితీని ఉద్యానశాఖ రెండు విడతలుగా మంజూరు చేస్తుంది. మిరప నారు అమ్మిన తర్వాత పండ్లు, పూల తోటలు, కూరగాయలు పండిస్తున్నారు. ఈ పంటల సాగుకు రూ. 40 వేల నుంచి రూ. 3 లక్షల వరకు రాయితీ లభిస్తుంది. అందుకే అధిక శాతం రైతులు ఇటు మొగ్గు చూపుస్తున్నారు. సౌర విద్యుత్తు పరికరాలు ఏర్పాటు చేసుకుని విద్యుత్తు పొదుపు పాటిస్తున్నారు.



షేడ్ నెట్‌లో పెరుగుతున్న మిర్చిపైరు

లాభసాటి వ్యాపారం.: మిర్చి మొక్క రూ. 1.00-1.50 వరకు రైతులకు విక్రయిస్తున్నారు. గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో అన్ని మండలాల నుంచి అన్నదాతలు రెంటచింతలకు వచ్చి కొంటున్నారు. ఉద్యాన శాఖ నర్సరీ యజమానులతో సంఘాన్ని ఏర్పాటు చేశారు.

అన్నదాతల నమ్మకమే ముఖ్యం



రెంటచింతలలో రక్షిత మిర్చి సాగు పెరగటానికి అన్నదాతల నమ్మకమే ముఖ్యం. గతంలో నాణ్యమైన మిర్చి, పత్తి విత్తనాలు సరఫరా చేసేవారు. ప్రస్తుం నర్సరీల నుంచి మిర్చి, కూరగాయలు, పండ్ల తోటలు పండిస్తున్నారు. ఉద్యానశాఖ నిబంధనల పాటించి నెట్ ఏర్పాటు చేయటం వల్ల కూడా అన్నదాతలు రెంటచింతలలో కొనాలనే ఆసక్తి క్రమేణా పెరుగుతోంది. **- తుమ్మా జోజిరెడ్డి రెంటచింతల**




రెంటచింతల షేడ్ నెట్‌లో పెరుగుతున్న పూలతోట

నేనున్నాను.. మిత్రమా..

❖ జిల్లావ్యాప్తంగా 32,261 మంది ఎంపిక

❖ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల చేరవేతే ప్రధాన ఉద్దేశం



రానున్నది ఎన్నికల సంవత్సరం.. ప్రభుత్వం ఎంత చేసినా.. అది విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లితేనే ప్రయోజనం.. కానీ చాలా చోట్ల సర్కారు అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలు ప్రజలకు తెలియటం లేదు. అసలు ఏం ఉన్నాయనేది ఎవరికీ అంతుబట్టడం లేదు.. తెలిసినా వాటిని ఎలా వినియోగించుకోవాలో అవగాహన లేదు. ఇది గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్షేత్రస్థాయిలో పరిస్థితిని చక్కదిద్దేందుకు 'సాధికార మిత్ర'లకు శ్రీకారం చుట్టారు.



సాధికార మిత్రలు

మాచవరం, న్యూస్‌టుడే

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సాధికార మిత్ర ఎంపిక చేపట్టింది. ప్రతి 35 కుటుంబాలకు ఒక డ్వాక్రా మహిళను నియమించి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరించటం, ఎలా వినియోగించుకోవాలో తెలియపరచటం, వారికి ఏమైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించటం దీని ప్రధాన ఉద్దేశం. ఇలా జిల్లావ్యాప్తంగా ఇప్పటి వరకు 32,261 మంది సాధికార మిత్రలను ఎంపిక చేసి, వారికి మూడు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణలో ప్రజలకు ఎలా అవగాహన కల్పించాలి, ప్రభుత్వ పనితీరుపై సానుకూలంగా స్పందించేలా ఏవిధంగా చేయాలి అన్నదానిపై వెలుగు సిబ్బంది వివరించారు.



శిక్షణా తరగతుల్లో వెలుగు సిబ్బంది

సాధికార మిత్ర బాధ్యతలు

రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజలకు వారధిలా పని చేసేందుకు 'సాధికార మిత్రలను ఎంపిక చేశారు. దీనిలో విద్యావంతులకు ప్రాధాన్యం ఇచ్చారు. సాధికార మిత్రలు.. ఎంపిక చేసిన కుటుంబాల సామాజిక, ఆర్థిక పరిస్థితులను అధ్యయం చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను వారికి విపులంగా వివరించాలి. అన్ని కుటుంబాలకు అన్ని పథకాల గురించి ఒకేసారి వివరించటం సాధ్యం కాదు కాబట్టి ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలి. ప్రతి కుటుంబంలో ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారు ఎంతమంది, వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలో చెబుతారు. నిరాశలో ఉన్నవారిలో ప్రేరణ కలిగించి వారిలో ఆత్మవిశ్వాసం పెంచేలా చేస్తారు. ప్రతి మహిళ నెలకు రూ. 10 వేలు సంపాదించేలా జీవనోపాధులను ప్రోత్సహించాలి.

ఆశిస్తున్న విలువలు

'మానవ సేవే.. మాధవ సేవ' అంటారు. సాధికార మిత్ర ఒక స్వచ్ఛంద సేవా కార్యకర్తగా పని చేయాల్సి ఉంటుంది. తాను బాధ్యత తీసుకున్న 35 కుటుంబాల సమస్యలను పరిష్కరిస్తూ వారి నుంచి ఏమీ ఆశించకుండా అభివృద్ధికి తోడ్పడాలి. ప్రజల సమస్యలను టోల్ ఫ్రీ నెంబరు 1100కి ఫోన్ చేసి తెలియపరచాలి. అర్హులైన వారు ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునే సమయంలో సహాయకారిగా మారాలి. వీరిది అధికారం కాదు. బాధ్యత అనే విషయం మర్చిపోకూడదు. నమ్రతతో ఉంటూ గౌరవ మర్యాదలు, వినయ విధేయలతో నడుచుకోవాల్సి ఉంటుంది.

ఉదాహరణకు ఇలా..

స్వంత ఇళ్లు లేక అద్దె, పూరి గుడిసెలో నివసిస్తున్నప్పుడు, ఇంటి నిర్మాణంలో బిల్లు మంజూరు కానప్పుడు, మరుగుదొడ్డి మంజూరు, అర్హత ఉండి పింఛన్ మంజూరు కానప్పుడు, సక్రమంగా అందనప్పుడు, రేషన్ కార్డు, చంద్రన్న బీమాలో సభ్యత్వం లేనప్పుడు, ఉపకార వేతనాల మంజూరు, దుర్వినియోగం, ఉపాధి హామీ వేతనాలు సక్రమంగా అందనప్పుడు, రైతు రుణమాఫీ, చంద్రన్న పెళ్లి కానుక, బ్యాంకు రుణాలు, మాతృ, శిశు మరణాలు, బాల్య వివాహాలు, గృహహింస, మహిళలపై అత్యాచారం, విష వ్యాధులు, లంచాలు, పోలీస్‌స్టేషన్‌లో న్యాయం జరగనప్పుడు, విద్యుత్తు సమస్యలు, మురికి కాలువ, రహదారుల సమస్యలను కాల్‌సెంటర్ (1100) ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లవచ్చు. పైన చెప్పినవి కొన్ని మాత్రమే. ఇవే కాకుండా ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళవచ్చును.

ఆదర్శ బడి



ఆ పాఠశాల పచ్చదనంతో మెరుస్తూ ఆహ్లాదకర వాతావరణాన్ని తలపిస్తూ ఆదర్శంగా నిలిచింది. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో స్వచ్ఛభారత్ పురస్కారం కింద స్వచ్ఛ పాఠశాలగా ప్రథమ ర్యాంకు కైవసం చేసుకుంది. సంపాదనలో కొంత భాగాన్ని తాను పని చేస్తున్న పాఠశాల అభివృద్ధికే ఖర్చు చేస్తూ దాతల సహకారంతో విద్యార్థులకు మెరుగైన వసతులతో నాణ్యమైన విద్యనందిస్తూ, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ దాతలు, ఉపాధ్యాయుల సహకారంతో ప్రధానోపాధ్యాయుడు చేస్తున్న కృషి మంచి ఫలితాలను ఇస్తోంది.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాల

ఉత్తమ స్వచ్ఛ విద్యాలయంగా మొదటి ర్యాంకు

న్యూస్‌టుడే, బాపట్ల

బాపట్ల పట్టణంలో ఆజాద్ పురపాలక ప్రాథమిక పాఠశాలను కార్పొరేట్ పాఠశాలను తలపించేలా ప్రధానోపాధ్యాయుడు ముప్పాళ్ల భాస్కరరావు అభివృద్ధి చేశారు. తరగతి గదిలోకి అడుగు పెడితే అంతరిక్షంలో ఉన్న అనుభూతి కలుగుతుంది. స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయులు, జాతీయ నాయకులు, కవులు, శాస్త్రవేత్తల చిత్రాలతో తరగతి గదులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనంతో తీర్చిదిద్దారు. విద్యార్థులు మొక్కలను దత్తత తీసుకుని ప్రతి రోజూ నీరు పోసి సంరక్షణ బాధ్యతలు చూస్తున్నారు. బడితో పాటు తరగతి గదులు పరిశుభ్రంగా ఉంచుతున్నారు.



ఆజాద్ పురపాలక ప్రాథమిక పాఠశాల

గోడలూ బోధించేలా..

ఒకటో తరగతి గదిలో అడుగు పెట్టిన విద్యార్థి వర్ణమాలను సులభంగా అర్థం చేసుకునేలా అక్షరాల క్రమంలో బొమ్మలు తీర్చిదిద్దారు. తెలుగు సాహిత్యాభివృద్ధికి కృషి చేసిన కవుల చిత్రాలను గోడలపై చిత్రించారు. పాఠశాల ప్రహరీ గోడపై నెహ్రూ, సర్వేపల్లి రాధాకృష్ణన్, బీఆర్ అంబేడ్కర్, స్వామి వివేకానంద, ఝాన్సీ లక్ష్మీబాయి తదితర చిత్రాలను గోడలపై వేయించారు. గోడలపై ర్యాకెట్లు, అంతరిక్ష కేంద్రం, గ్రహాలు, అంతరిక్షి యాత్రికుడు, ఉపగ్రహాల చిత్రాలు, వన్యప్రాణులు, చెట్లు, కొండలు, ప్రకృతి రమణీయ దృశ్యాలతో బొమ్మలు వేయించారు.



గణితంలో గుర్తులు, విలువైన సమాచారం తెలియజేస్తూ గోడలపై వర్ణమాల చిత్రాలు వేశారు. ఉపాధ్యాయులు సైతం అంకితభావంతో పనిచేస్తున్నారు. నూతన తరహా బోధన పద్ధతుల్లో పాఠాలు చెబుతున్నారు.

దాతల చేయూత సద్వినియోగం

దాతల నుంచి సేకరించిన నిధులు, తన సొంత సొమ్ము కలిపి ఏటా విద్యార్థుల కోసం టై, బెల్టులు, బూట్లు, పుస్తకాలు, పెన్నులు, సంచులు, పెన్సిళ్లు కొనుగోలు చేసి పంపిణీ చేస్తున్నారు. కంప్యూటర్, అంతర్జాల సౌకర్యం కల్పించారు. శిక్షణ ఇస్తున్నారు. పాఠశాలను చూసిన దాతలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సాయం చేస్తూ అన్ని రకాల వసతులు సమకూరుస్తున్నారు. అబ్దుల్ కలాం స్మారక గ్రంథాలయం ఏర్పాటు చేశారు. తరగతి గదుల్లో విద్యార్థుల కోసం బల్లలు, ఫ్యానులు అమర్చారు. పాఠశాల స్థాయిని ప్రాథమికోన్నత పాఠశాల స్థాయికి పెంచాలని ప్రతిపాదనలు సిద్ధం చేసి ఎంఈవో ద్వారా డీఈవోకు పంపారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యనందిస్తూ ఆదర్శ పాఠశాలగా నిలిచింది. ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ పాఠశాలను సందర్శించి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం ఇటీవల పాఠశాలను సందర్శించి స్వచ్ఛమైన హరిత పాఠశాలగా ప్రథమ ర్యాంకును ప్రకటించింది.



అంతరిక్షాన్ని తలపించేలా తరగతి గది

ఎంతో సంతృప్తిగా ఉంది



స్వచ్ఛ పాఠశాలగా మొదటి ర్యాంకు సాధించినందుకు చాలా ఆనందంగా ఉంది. సమష్టి కృషితోనే ఈ విజయం దక్కింది. ప్రస్తుతం పాఠశాలలో వంద మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. ప్రాథమికోన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేసేందుకు పురపాలక పాలకవర్గం తీర్మానం చేసి డీఈవోకు పంపారు. దాతలు, తల్లిదండ్రుల సహకారంతో పాఠశాల రూపురేఖలు పూర్తిగా మార్చివేశాం.

- భాస్కరరావు, ప్రధానోపాధ్యాయుడు



పాఠశాల ఆవరణలో పచ్చదనం





పత్తి... దుమ్మెత్తి...

పచ్చగా కళకళలాడుతూ కాయలు కాయాల్సిన పత్తిపైరు ఇది. గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం పేరేచర్ల వద్ద క్వారీ నుంచి వెలువడుతున్న దుమ్మూధూళితో నిండిపోయింది.


చెట్టుకొమ్మలు... చుట్టేసి..





గుంటూరు నగరం మిర్చియార్డు దగ్గరలో ఉన్న ఓ జిన్నింగు మిల్లు నుంచి దూది పోగులు చుట్టుకుని ఎండిపోయిన చెట్టు

– ఈనాడు, గుంటూరు



JUNIOR INTER Chemistry

One can expect 3 to 5 VSAQs from these 4 lessons in inter exams and 5 questions in competitive exams. Inorder to cover all the basics, one must go through all Chapter and VSAQs along with solved problems. List out all important formulas at one place and be perfect with logarithams & square root based calculations for excellent score.

ప్రతిభ

What is 'Compressibility factor'?

States of Matter, Stoichiometry, Thermodynamics, Chemical Equilibrium and Acids - Bases

2 Marks Questions

Q: Calculate Kinetic energy (in SI units) of 4 g of methane at –73°C.

A: $K.E = \frac{3}{2}\ nTR$

$= \frac{3}{2} \times \frac{4}{16} \times (-73 + 273) \times 8.314$

$= 1.5 \times 0.25 \times 200 \times 8.314$

$= 623.6$ J

Q: Calculate Kinetic energy of 5 moles of N_2 at 27°C.

A: $K.E. = \frac{3}{2} nTR = \frac{3}{2} \times 5 \times (27 + 273) \times 8.314$

$= 1.5 \times 5 \times 300 \times 8.314 = 18706.5$ J

Q: Which of the gases diffuses faster among N_2, O_2 and CH_4? Why?

A: At constant P & T, the rate of diffusion of a gas is inversely proportional to its molecular mass. CH_4 diffuses faster as it has least molecular mass (16 g/ mole).

Q: Calculate RMS speed, most probable speed of CO_2 gas at 27°C.

A: $U_{rms} = \sqrt{\frac{3RT}{M}}$

$= \sqrt{\frac{3 \times 8.314 \times (27 + 273)}{\frac{44}{1000}}}$

$= 4.42 \times 10^2$ m/sec

$U_{mp} = 0.8166 \times U_{rms} = 0.8166 \times 4.42 \times 10^2$

$= 3.36 \times 10^2$ m/sec

Q: State Dalton's law of partial pressures.

A: At constant temperature and volume, the total Pressure exerted by the mixture of non reactive gases is equal to sum of partial pressures of component gases (P_1, P_2)

$P_{total} = P_1 + P_2$

Q: What are standard ambient temperature and pressure (S.A.T.P) conditions?

A: 298.15 K temperature & 1 bar Pressure.

Q: Give the ratio of most probable (M.P), Average (AV) and R.M.S speeds of gas molecules.

A: $U_{M.P} : U_{AV} : U_{R.M.S}$

$= \sqrt{\frac{2RT}{M}} : \sqrt{\frac{8RT}{M}} : \sqrt{\frac{3RT}{M}}$

$= 1.000 : 1.128 : 1.224$

Q: What is critical temperature? Give its value for CO_2.

A: The temperature above which any gas can not be liquified by applying any pressure.

T_C of $CO_2 = 30.98$°C

Q: What is Surface tension? Give its units in SI System.

A: The downward force acting per unit length perpendicular to the line drawn on the surface of liquid. Units : Nm^{-1}

Q: What is coefficient of viscosity? Give its units in SI system.

A: The Force, when velocity gradient $\left(\frac{du}{dz}\right)$ is unity and the area of contact is unit area (A). Units: NS m^{-2}

$F = n.A. \frac{du}{dz}$

Q: What is "Compressibility factor"?

A: The ratio of actual molar volume of gas to molar volume of an ideal gas. For ideal gas

$Z = 1. \qquad Z = \frac{PV}{nTR}$

Q: What is "Boyle's temperature"?

A: The temperature at which a real gas obeys ideal gas equation over appreciable range of pressure.

Q: Give Vander Waals equation of state.

A: $\left(P + a\frac{n^2}{v^2}\right)(V - nb) = nTR$

a, b = Vander Waals constants

n = no. of moles, P = pressure, V = Volume,

T = absolute temp., R = Universal gas constant

Q: What is "disproportionation reaction"? Give 1 example.

A: The redox reaction in which an element undergoes oxidation as well as reduction.

$2\ H_2O_2 \rightarrow 2\ H_2O + O_2$

Q: State the "Law of multiple proportions".

A: When 2 elements combine to form 2 or more compounds, then the mass of one element that combines with a fixed mass of other element in the ratio of whole number.

eg. CO & CO_2

Q: Give 2 redox reactions related to environment.

A: ★ Use of liquid H_2 as fuel

★ Development of OZONE hole by CFCs.

Q: What do you mean by "Significant figures"?

A: Meaningful digits which are known with certainity. Eg: 4.007 has 4 significant figures.

Q: Calculate the no. of moles present in

a) 540 g. of glucose b) 200 g. of $CaCO_3$

A: (a) $n_{glucose} = \frac{mass}{g.m.mass} = \frac{540}{180} = 3$ moles

(b) $n_{CaCO_3} = \frac{mass}{g.m.mass} = \frac{200}{100} = 2$ moles

Q: The empirical formula (E.F.) of a compound is CH_2O. Its molecular weight is 90. Calculate the molecular formula of the compound.

A: E.F. = CH_2O

E.F.Wt. = 12 + 2(1) + 16 = 30

$n = \frac{M.F.Wt.}{E.F.Wt.} = \frac{90}{30} = 3$

M.F. = $(E.F.)_n = (CH_2O)_3 = C_3H_6O_3$

Q: Assign oxidation number of underlined elements

a) $\underline{Cr}_2O_7^{-2}$ b) $Ca\underline{O_2}$ C) $\underline{O}F_2$ d) $K_2\underline{Mn}O_4$

A: a) $\underline{Cr}_2O_7^{-2}$

2x + 7 (–2) = –2

∴ x = 6

b) $Ca\underline{O_2}$

+ 2 + 2x = 0

∴ x = –1

(c) $\underline{O}F_2$

x + 2 (–1) = 0

x = +2

d) $K_2\underline{Mn}O_4$

2 (+1) + x

+ 4 (–2) = 0

∴ x = +6

Q: Calculate normality of H_2SO_4 solution if 50 ml of it completely neutralises 250 ml of 0.1 N $Ba(OH)_2$ solutions.

A: $V_1N_1 = V_2\ N_2$

$N_1 = \frac{V_2\ N_2}{V_1} = \frac{250 \times 0.1}{50}$

$= 0.5$ N



Q: Calculate the volume of 0.1 M $KMnO_4$ required to react with 100 ml of 0.1 M $H_2C_2O_4.2H_2O$ solution in presence of H_2SO_4?

A: 2 Moles of $KMnO_4$

= 5 Moles of $H_2C_2O_4.2H_2O$

$\frac{V_1M_1}{n_1} = \frac{V_2M_2}{n_2}$

$V_1 = \frac{V_2M_2n_1}{n_2M_1} = \frac{100 \times 0.1 \times 2}{5 \times 0.1} = 40$ ml

Q: What is the sign conversion of a) work done on the system and b) work done by the system?

A: a) work done on the system = +Ve

b) work done by the system = –Ve

Q: What are "intensive" and "extensive" properties?

A: **Intensive property:** The property of a system which depends upon the total amount of the material. eg: Mass, Volume

Extensive property: The property of a system which doesn't depend upon the total amount of material. eg: Density, Viscosity

Q: The equilibrium constant for a reaction is 10. (T = 300 K). What will be the value of $\Delta G°$?

A: $\Delta G° = -2.303\ RTlog\ K_c$

$= -2.303 \times 8.314 \times 300 \times \log 10$

$= -2.303 \times 8.314 \times 300 \times 1 = -5.744$ K.J

Q: State 3rd law of thermodynamics.

A: The entropy of a pure and perfect crystal is zero at absolute zero temperature.

$\lim_{T \to 0} S = 0$

Q: Define "Enthalpy".

A: The total heat content of a system at constant pressure & temperature.

Q: Define "Entropy", "Standard molar entropy".

A: **Entropy:** The degree of disorderness of molecules of the system.

Standard molar entropy: The entropy of 1 mole of a substance at 1 atm pressure & 25°C.

Q: What is "Gibbs energy"?

A: The amount of energy available from a system which can be converted to useful work at constant Pressure & Temperature.

Q: Enthalpies of formation of CO, CO_2, N_2O and N_2O_4 are –110, –393, 81 and 9.7 K.J mol^{-1} respectively. Find the value of Δ_rH for the reaction $N_2O_4 + 3CO \rightarrow N_2O + 3\ CO_2$.

A: $\Delta_rH = H_{products} - H_{reactants}$

$= [3\ H_{CO_2} + H_{N_2O}] - [H_{N_2O_4} + 3H_{CO}]$

$= [3 \times (-393) + 81] - [9.7 + 3(-110)]$

$= -778$ K.J

Q: What is "homogeneous equilibrium"?

A: The equilibrium in which all the reactants and the products are present in same phase

$N_2\ (g) + 3\ H_2\ (g) \rightleftharpoons 2\ NH_3\ (g)$



Writer:
ANS Sankara Rao
Subject Expert

Q: What is "heterogeneous equilibrium"?

A: The equilibrium in which reactants & products are present in different phase.

$CaCO_3\ (s) \rightleftharpoons CaO\ (s) + CO_2\ (g)$

Q: What is meant by "dynamic equilibrium"?

A: The reversible reaction in which the rate of forward reaction is equal to the rate of backward reaction and both are taking place even at equilibrium state.

Q: Calculate pH of 0.1825% HCl aqueous solution.

A: $[H^+] = N = \frac{0.1825}{36.5} \times \frac{1000}{100} = 5 \times 10^{-2}$

pH = –log [H+]

$pH = -\log [5 \times 10^{-2}] = -[\log 5 + \log 10^{-2}]$

$= -[0.6990 - 2] = 1.3010$

Q: Calculate pH of 10^{-8} M NaOH.

A: $[OH^-] = [OH^-]_{NaOH} + [OH^-]_{H_2O}$

$= 10^{-8} + 10^{-7} = 10^{-7}\ (10^{-1} + 1)$

$= 1.1 \times 10^{-7}$

$pOH = -\log[OH^-] = -\log[1.1 \times 10^{-7}] = 6.96$

∴ pH = 14 – pOH= 14 – 6.96 = 7.04

Q: Calculate pH of 0.05 M $Ba(OH)_2$ solution.

A: $[OH^-] = N = 2 \times 0.05 = 0.1 = 10^{-1}$

$pOH = -\log[OH^-] = -\log[10^{-1}] = -(-1) = 1$

pH = 14 – pOH = 14 – 1 = 13

Q: Define pH.

A: Negative logarithm of H^+ ion concentration

pH = –log [H+]

Q: What is "Solubility Product"?

A: The product of concentration of Cations & Anions present in saturated salt solution.

Units: $(moles/lit)^n$

Q: 50 ml of NH_4OH & 25 ml of 2M NH_4Cl were mixed to make a buffer. What is its pH if its Pk_b is 4.8

A: $pOH = pk_b + \log \frac{M_sV_s}{M_bV_b}$

$= 4.8 + \log \frac{2 \times 25}{0.1 \times 50} = 4.8 + 1 = 5.8$

∴ pH = 14 – pOH

= 14 – 5.8 = 8.2

Q: All the bronsted bases are Lewis bases. Explain.

A: Bronsted base is proton acceptor.

$NH_3 + H^+ \rightarrow NH_4^+$. Lewis base is electron pair donor. Where NH_3 can accept a proton (H^+) and donates lone pair of electrons to H^+ ion. So NH_3 is Bronsted base as well as Lewis base.

Q: Classify the following solutions of salts into acidic and basic $AlCl_3$, Na_2CO_3, $CuSO_4$, CH_3COONa.

A: **Acidic:** $CuSO_4$ & $AlCl_3$

Basic: CH_3COONa & Na_2CO_3

Q: What are 'London Forces'?

A: Forces of attraction between 2 temporary dipoles. Eg: n-pentane.

Send your feedback to...
pratibhadesk@eenadu.net

BANK EXAMS

REASONING

In the last few years reasoning section has seen major changes. The difficulty level in reasoning section has tremendously increased, and it has been increasing year on year by introducing new models. Earlier this section used to be considered as the scoring area where in students could easily score around 20 questions from these topics which were regular feature in the paper. (Coded inequalities (5), Coding decoding (5), Input and output (5), Syllogisms (5)).

'yap lap map' would mean...?



Writer:
G.Shashi Kumar
Subject Expert

After the introduction of prelims and mains, the regular models in the above said scoring topics were shifted to prelims. Very few questions, that too new and different questions from these topics were given in the mains. Thus making it very difficult for the students to score in this reasoning section. Today, let us discuss about the latest changes in the reasoning section.

CODED INEQUALITIES

(Old Pattern):

Model-I:

Some statements given followed by two or three conclusions. For example:

1. Statement: E > A = B ≥ C ≤ H > N

Conclusions: I. E > N II. C < E

Solution:

As two opposite symbols are there between E and N, no relation can be established between E and N. So, I does not follow. From the statements as E > C is true, obviously C < E also follows. So, only conclusion II follows.

Model-II:

In this model, the meanings for the symbols will be given. First we should convert the symbols according to their meanings and then start solving the questions.

For example:

A@B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A # B means 'A is neither greater nor smaller than B'

A $ B means 'A is not smaller than B'

A © B means 'A is neither smaller nor equal to B'

1. Statements: E$V, K#V, K©P, W@P, W#X

Conclusions: (i) X ★ V (ii) W # K

Solution:

Here @ stands for ≤, ★ stands for <, # stands for =, $ stands for ≥, © stands for >.

Statements: E ≥ V, K = V, K > P, W ≤ P, W = X.

Conclusions: (i) X < V (ii) W = K

By combining the above statements, we get

E ≥ V = K > P ≥ W = X

From this as V > X follows ⇒ X < V also follows

As K > W follows W = K does not follow.

New Pattern

Now let us discuss in detail about the new patterns in this topic. The major differences between the old pattern and new pattern is that in the old pattern we used to have a set of 5 questions but where as in the new pattern each question is of a different type and that to at the most only 2 or 3 questions used to be given.

For example:

1. Which of the following elements replace the question marks in that order in the given expressions to make the expressions A ≤ B and B > C definitely true?

? ≤ ? = ? < ? ≥ ? ≥ ?

1) D, A, C, E, B, F 2) F, B, E, C, A, D

3) C, D, E, B, F, A 4) D, C, B, E, A, F

5) D, C, E, F, B, A

Solution:

For these type of questions students should always go through each choice, making it time consuming.

From Choice (1) A ≤ B is false as there are two opposite symbols between A and B it cannot be the answer.

Choice (2) if false, as two opposite symbols are there, no relation can be established.

Choice (3), C ≤ D = E < B ≥ F ≥ A, from this A ≤ B as well as B > C both follow.

Ans: Choice (3)

2. Which of the following symbols replace the question marks in that order in the given expressions to make expressions K < V and Z ≥ S definitely true?

U ? W ? S ? K ? Z ? V

1) >, ≥, =, <, ≤ 2) ≤, <, =, ≥, <

3) ≥, >, =, ≤, < 4) <, ≤, =, ≥, <

5) =, ≤, <, ≥, >

Solution:

From Choice (1), K < V is true but Z ≥ S is false.

From Choice (2) no relation can be established between K and V

From Choice (3), both the conclusions K < V and Z ≥ S are true.

Ans: Choice (3)

3. Which of the following set of symbols should replace the question marks in that order in the given expression in order to make the expressions X > S and A ≤ X are definitely false?

"T ≥ S ? V ≥ X; S = L ≤ D ? A"

1) >, = 2) ≥, > 3) <, ≥

4) ≥, = 5) None

Solution:

From Choice (1), we have

T ≥ S > V ≥ X, S = L ≤ D = A

Combining the two statements

X ≤ V < S = L ≤ D = A

From this both the conclusions X > S and A ≤ X are definitely false.

Ans: Choice (1)

Set - 1

This model is a combination of model-II of the old pattern and model-I of new pattern.

For example:

A @ B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A $ B means 'A is neither smaller than nor equal to B'

A % B means 'A is not smaller than B'

A # B means 'A is neither greater than nor smaller than B'

1. Which symbol should come in place of question mark (?) in the given expression so as to make the conclusion D ★ O definitely true?

N $ O % M ? P % D ★ Q

1) # 2) % 3) $ 4) ★ 5) @

Solution:

In this @ means ≤, ★ means <, $ means >, % means ≥ and # means =



First one should convert the statements according to the information given,

N ≥ O ≥ M ? P ≥ D < Q

D ★ O means D < O, in order to make D < O true the symbol that has to be replaced is $.

Ans: Choice (3)

2. In which of the following statements both the conclusions A $ D and F @ B definitely false?

1) B % M # F ★ A $ Q # D

2) D $ F # A $ L # K % B

3) M $ F @ D @ B # K ★ A

4) D % Q $ F # A @ B @ T

5) None of these

Solution:

The conclusions A > D and F ≤ B should be definitely false.

From (1), we have A > D is true. So (1) cannot be the answer.

From (2), we have A < D and F > B, hence the conclusions A > D and F ≤ B definitely false.

Ans: Choice (2)

CODING & DECODING

(Old Pattern):

In this topic one can witness huge variation from one exam to the next examination. Some surprise element is being introduced every time, let us have a glance through these changes.

Earlier this model used to be a regular feature in the bank exams where the students can rely upon this model for five marks.

For example:

According to a certain code,

	Sentences	Codes
1	focus on your goal	lap tap cap gap
2	successful people have goal	sap pap lap zap
3	people depends on happiness	gap sap yap map
4	your happiness have memories	pap nap tap yap

1. 'Focus have memories' would be written as

1) sap pap tap 2) cap lap yap

3) pap map cap 4) map zap nap

5) pap nap cap

Solution:

Comparing (1) & (2), the code for 'goal' is 'lap'. From (1) & (3), the code for 'on' is 'gap'. From (1) & (4) the code for 'your' is 'tap'. From (1) the code for 'focus' is 'cap'.

Similarly, we can find the codes for the other words. The codes for the remaining words is as follows: people-sap, have-pap, successful-zap, happiness-yap, depends-map, memories-nap.

The code for 'Focus have memories' is 'cap pap nap'.

Ans: Choice (5)

2. 'yap lap map' would mean

1) happiness on goal

2) people goal happiness

3) successful depends focus

4) goal depends happiness

5) None of these

Solution:

'yap lap map' is the code for 'happiness goal depends'.

Ans: Choice (4)

Condition based:

This model is frequently given in clerical examinations.

In this some elements will be given in row-I, and their corresponding codes in row-II.

Below this table some conditions will be given followed by questions.

Study the following information carefully and answer the questions given below it.

Digits in the numbers are to be coded as follows:

Digit	4	7	1	8	2	6	0	9	3	5
Code	W	R	Q	M	D	U	K	E	Z	I

Following conditions are to be observed:

(i) If the first digit is even and the last digit is odd-prime, they are to be coded as # and © respectively.

(ii) If the first digit is odd and the last digit is zero, then they are coded as & and @.

(iii) If '0' is preceeded by even and followed by prime then '0' is coded as ★ and the codes of first and last digits in the number will interchange.

(iv) If '0' is preceeded by odd (non-prime) and followed by even (non-prime) then '0' is coded as '$' and the codes of first and last digits in the number will interchange.

Note:

★ 0 (Zero) is not considered as either even or odd.

★ If no condition is being followed then the codes for the digits are according to the given table.

1. 20375826

1) #KZRIMD© 2) U★ZRIMDD

3) UKZRIMDD 4) D★ZRIMDU 5) None

Solution:

This satisfies condition (iii), hence the code for 20375826 is U★ZRIMDD.

Ans: Choice (2)

2. 35724910

1) ZIRDWEQ& 2) @IRDWEQ&

3) &IRDWEQ@ 4) &IRDWEQK 5) None

Solution:

This satisfies condition (ii), hence the code for 35724910 is &IRDWEQ@.

Ans: Choice (3)

(To be continued...)

రెండో రోజు మద్యం సరఫరా బంద్

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : జిల్లాలో మద్యం దుకాణాలకు రెండో రోజు కూడా అధికారులు మద్యం సరఫరా చేయలేదు. హెచ్‌పీఎఫ్‌యస్ విధానం ద్వారా విక్రయాలు జరపాలంటూ ఆబ్కారీ శాఖ అధికారులు గత కొంతకాలంగా వ్యాపారులకు తెలియజేస్తున్నారు. అయినా ఆ విధానాన్ని అమలు చేయడం లేదని అధికారులు తనిఖీల్లో వెలుగు చూసి బుధవారం సరఫరా నిలిపివేసిన సంగతి తెలిసిందే. గురువారం సరఫరాను పునరుద్ధరిస్తారని వ్యాపారులు ఆశపడ్డారు. ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు అందాల్సిందేనని స్థానిక అధికారులు తేల్చి చెప్పడంతో ఏమి చేయాలో అర్థంకాక తలలుపట్టుకుంటున్నారు. మద్యం దుకాణానికి రూ.లక్షలు కట్టి లైసెన్సులు తీసుకోవడం, మళ్లీ హెచ్‌పీఎఫ్ఎస్ యంత్రాల నిర్వహణకు లక్షల ఖర్చులు భరించడం, దుకాణాల అద్దెలు, కార్మికుల జీతాలు, రవాణా భత్యం ఇవన్నీ ఎలా భరించాలంటూ పెదవి విరుస్తున్నారు.

గంజాయి స్వాధీనం

బాపట్ల: బాపట్ల రైలుపేటలో రైల్వేట్రాక్ సమీపంలో ఇట్టా దుర్గా అనే వ్యక్తి గంజాయి విక్రయిస్తుండగా దాడి చేసి పట్టుకొన్నట్లు ఆబ్కారీ సీఐ నయనతార తెలిపారు. సీఐ గురువారం మాట్లాడుతూ ముందస్తు సమాచారం మేరకు మెరుపు దాడి చేసి పట్టుకున్నామన్నారు. నిందితుడిని అరెస్టు చేసి 850 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని సీలు వేశామన్నారు. దుర్గారావుపై కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెడతామని పేర్కొన్నారు. గంజాయి విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.



దుర్గారావు అరెస్టు వివరాలు తెలుపుతున్న సీఐ నయనతార

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: పనుల్లో ఆటంకాల నివారణకు గణపతిని ఎలా పూజించాలి? రైతులకు లాభాన్నిచ్చే వ్యవసాయ వాస్తు నియమాలు.. 8-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: లాహిరి లాహిరి లాహిరిలో.. (హరికృష్ణ, భానుప్రియ).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా ఆనపకాయకుర్మా', మీ చేతి వంట 'సోయాకాజూకర్రీ', 'వెజ్ కోకోనట్ పలావు', జస్ట్ ఎ మినిట్ 'చిక్కుడు గింజల ఛాట్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: సైసై సయ్యారే (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: 100% కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 నేను..తను రిపీట్
01:15 ప్రేమిస్తే చుక్కలు చూపిస్తా రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ
03:30 పటాస్ పంచెస్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 కిర్రాక్ కిడ్స్
09:00 పటాస్
09:30 డీజే
09:45 స్టే..పూలిష్
10:00 ఈ-జంక్షన్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస – (ఉ.6:00, రా. 11:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
★ అమృతం: తృణ ధాన్యాలు (ఉ.8:00, మ.12:30, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.01:00, రా.8:30)
★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
★ జీవనరేఖ చైల్డ్ కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా ? (ఉ.9:30)
★ హోమియో – మోనోపాజ్ కంటే ముందు నొప్పులు (మ.2:00, రా.7:00)
★ సుఖజీవనం (ఉ.10:00)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, రా.9:30)
★ ఆరోగ్యమస్తు – 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (ఉ.10:30)
★ ఆరోగ్యమస్తు – 1. పొడిబారిన కళ్ళు - తీసుకోవలసిన జాగ్రత్తలు, 2. మన శరీరం మీద మద్యం ప్రభావం, 3. అల్లం తీసుకోవడం ఎప్పుడు మంచిది కాదు (మ.3:00, రా.9:00)
★ డా. ఈటీవి – అజీర్తి సమస్యలు (ఉ.11:00)
★ డా. ఈటీవి – జనరల్ హెల్త్ (ఉ.11:15)
★ డా. ఈటీవి – శ్వాసకోశ సమస్యలు (మ.3:30, రా. 7:30)
★ డా. ఈటీవి – ఎముక ఆరోగ్యం - కీళ్లవాతం (మ. 3:45, రా. 7:45).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ , 7-00: సన్‌రైజ్ సినిమా: మోసగాడు, (శోభన్‌బాబు, శ్రీదేవి) 10-00: మార్నింగ్ షో: భలే అబ్బాయిలు (కృష్ణ, కె.ఆర్.విజయ), మధ్యాహ్నం: 1-00: మాటినీ: ధర్మక్షేత్రం (బాలకృష్ణ, దివ్యభారతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ముసుగుదొంగ, (సుమన్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పెద్దకొడుకు (శోభన్‌బాబు, కాంచన), 10-00: సెకండ్ షో: 47 రోజులు (చిరంజీవి, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలి శెనగల పుదీనా బ్రౌన్ రైస్ & క్యారెట్ కీన్వా మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - మిక్స్డ్ గ్రీన్ ఓట్స్ కబాబ్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - పంచ్ ఖద్యా, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చిల్లీ ఛీజ్ ఫ్రైస్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - రైస్ సేమ్యా చికెన్ బిర్యాని, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - స్వీట్ కార్న్ బంగాళదుంప బేల్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఎండురొయ్యల పొట్టు కూర, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - తలకాయ కూర & షికమ్ పూరీ కబాబ్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - కోకోనట్ ఫింగర్స్, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - వెల్లుల్లి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: మా ఊరి రుచులు - గ్రీన్ చిల్లీ చికెన్ & బ్రెడ్ గులాబ్ జామున్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, చిట్టినగర్, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సంతోషిమాతా ఆలయం, సూర్యాపేట, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 05-01-2018

SVBC – ఉదయం: 05-30 తిరుప్పావై + గోదాస్తుతి, 06-30 తిరుప్పావై + గోదాస్తుతి + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు - (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 లైవ్ డయల్ యువర్ ఈ.ఓ., 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కళ్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం, లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జితబ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ శ్రీ పద్మావతి అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 04-00 శ్రీ లలితా సహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + లైవ్ ఎస్.డి. సేవ తిరుచానూరు, - తిరుచానూరు, 06-00 ఎస్.డి. సేవ - తిరుచానూరు, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం +శ్రీనివాస గద్యం + అలివేలుమంగ నామావళి 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు, భక్తుల అనుభవాలు, 08-30 మల్లికార్జున సుప్రభాతం - శ్రీ చాగంటి, 09-00 ఆలయదర్శనం, 09-30 శివమహాపురాణం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు.

భక్తి TV – ఉదయం: 06-00 శ్రీలక్ష్మి సహస్రం 6-30 శ్రీకనకధారస్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రీలలితా సహస్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతిస్వరూపా అయ్యప్ప 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధార స్తోత్రం, 05-30 శ్రీలలితాసహస్రం, 6-00 శ్రీ లక్ష్మీసహస్రం, **రాత్రి:** 7-00 భక్తి విశేషాలు 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగద్గీత 9-00 త్యాగయ్య (డాక్యుమెంటరీ), 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11.00 గోదామృతం.

జీ తెలుగు – ఉదయం: 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్ 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: కొత్తబంగారులోకం, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం, 03-30 కల్యాణ వైభోగం, **సాయంత్రం:** 04-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా , 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా (రిపీట్).

మా – ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం (రిపీట్), 02-30 సినిమా: మల్లన్న, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 సినిమా: సింహా.

జెమిని – ఉదయం: 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 సినిమా: పెళ్లైన కొత్తలో, 11-30 నాగిని, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ 12-30 చక్రవాకం, 01-00 నందిని, 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: శంఖం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: పెళ్లైన కొత్తలో...

HBO – ఉదయం: 06-00 ది నేక్ట్ గన్ : ఫ్రం ద ఫైల్స్ ఆఫ్ పోలీస్ స్క్వాడ్, 07-01 ఇన్‌సెప్షన్, 09-42 జాక్ ద జయంట్ స్లేయర్, 11-46 మడగాస్కర్, **మధ్యాహ్నం:** 01-14 బ్యాట్‌మేన్ × సూపర్‌మేన్ : డాన్ ఆఫ్ జస్టిస్, 03-58 ది అకౌంటెంట్, **సాయంత్రం:** 06-11 ట్రాన్స్‌పార్మర్స్ : డార్క్ ఆఫ్ ది మూన్, **రాత్రి:** 09-00 స్మర్ఫ్స్: ది గ్రేటర్ గుడ్.

నువ్వు సాగులో జాగ్రత్తలు

వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ నీటి తడులతో సాగుచేసే పంటలలో నువ్వు పంట ప్రధానమైనది. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో నువ్వులను విత్తుకుని తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో అధిక రాబడి పొందేందుకు ఈ పంట ఉపకరిస్తుంది. కాగా నువ్వులో వచ్చే తెగుళ్లు, వాటి నివారణ పద్ధతులను పశ్చిమగోదావరి జిల్లా వ్యవసాయ అధికారులు వివరించారు.

ఆకుమచ్చ తెగులు: గాలిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ తెగులు వ్యాపిస్తుంది. ఆల్టర్నేరియా అనే శిలీంద్రం వల్ల ఆకులు, కాండం, కాయల మీద గోధుమరంగు మచ్చలు కనిపిస్తాయి. ముదురు గోధుమరంగు చిన్న చిన్న వలయాకారపు మచ్చలు ఆకంతా వ్యాపించి ఆకులు ఎండి రాలిపోతాయి. దీని నివారణకు కిలో విత్తనాలకు 2 గ్రాములు కార్బండిజంతో విత్తనశుద్ధి చేసుకుని విత్తుకోవాలి. పంట దశలో ఈ తెగులు కనిపిస్తే 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా ఒక గ్రాము కార్బండిజమ్‌ను లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో 2, 3 సార్లు పిచికారీ చేయాలి.

బూడిద తెగులు: ఈ తెగులు ఎరిసెఫె అనే శిలీంద్రం వల్ల సోకుతుంది. లేత ఆకులపై తెల్లటి బూడిదతో కూడిన మచ్చలు ఏర్పడతాయి. తెగులు ఆశించిన ఆకులు పసుపు వర్ణంలోకి మారి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 3 గ్రాములు నీటిలో కరిగే గంధకం పొడి కలిపి ఆకులు తడిచేటట్లు పిచికారీ చేయాలి.

వెర్రి తెగులు: ఈ తెగులు పూత సమయంలో ఆశిస్తుంది. ఇది సోకిన మొక్కల్లో ఆకులు చిన్నవిగా మారి పువ్వులోని భాగాలన్నీ ఆకుల మాదిరిగా రాలిపోయి కాయలు ఏర్పడవు. దీపపు పురుగుల ద్వారా ఒక మొక్క నుంచి ఇంకొక మొక్కకు వ్యాధి వ్యాప్తి చెందుతుంది. నివారణకు తెగులును తట్టుకునే చందన, హిమ రకాలను ఎంపిక చేసుకోవాలి. తెగులు సోకిన మొక్కలను పీకి తగులబెట్టాలి. దీపపు పురుగుల నివారణకు లీటరు నీటికి 2 మి.లీ. డైమిథోయేట్ కలిపి పిచికారీ చేయాలి.

వేరు, కాండంకుళ్లు తెగులు: ఇది సోకిన మొక్కలు పసుపు వర్ణంలోకి మారి కాండం మీద నల్లని చారలు కనిపిస్తాయి. వేర్లు కూడా కుళ్లిపోతాయి. ఈ తెగులును కలుగచేసే శిలీంద్రం భూమిలో, విత్తనాలు, పంట అవశేషాలపై జీవిస్తుంది. నివారణకు పంటమార్పిడి పద్ధతి పాటించాలి. పంట అవశేషాలను కాల్చివేయాలి. కిలో విత్తనాలకు 3 గ్రా. కాప్టాన్, 3 గ్రా. మాంకోజెబ్ కలిపి శుద్ధిచేసి విత్తుకోవాలి. లీటరు నీటికి ఒక గ్రాము కార్బండిజమ్ కలిపి మొక్కల మొదళ్లు తడపాలి.



– న్యూస్‌టుడే, జీలుగుమిల్లి

ఆరుతడి పైర్లలో సూక్ష్మనీటి పద్ధతులు

ప్రస్తుత పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉంది. వ్యవసాయంలో నీటి వినియోగ సామర్థ్యం తక్కువగా ఉంది. వినియోగించే నీటిలో దాదాపు 60-70 శాతం వృథా అవుతోంది. దీనివల్ల సాగునీటి వృథా, భూసారం క్షీణించడం వంటి సమస్యలు వస్తున్నాయి. అధునాతన నీటి పారుదల విధానాలైన బిందు, తుంపర్ల సేద్య పద్ధతుల వల్ల దిగుబడి పెరగడమే గాకుండా, నీటి వినియోగ సామర్థ్యం పెరుగుతుంది.

నీరు ఎక్కువగా లభ్యమయ్యే చోట ఆ నీటిని విచ్చలవిడిగా వాడటం వల్ల సారవంతమైన భూములెన్నో చౌడు భూములుగా మారి పంటల దిగుబడి క్రమేణా తగ్గుతున్నాయి. నేలలు కోతకు గురవుతున్నాయి. ఆశించిన దిగుబడులు సాధించాలంటే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి. నీటిని పెట్టిన మొదటి మూడు రోజులలో నేల లోపలి పొరలు నీటితో నిండిపోయి పొరలలో ఉన్న గాలి బయటికి వెళ్ళిపోతుంది. దీనివల్ల నేలలో సామర్థ్యం కంటే ఎక్కువ నీరు నిల్వ ఉంటుంది. మొక్కలకు కావల్సిన పోషకాలు భూమిలో ఉన్నా మొక్కలకు లభ్యం కావు. దీని వల్ల మొక్కల పెరుగుదల ఆగిపోతుంది. కానీ బిందు సేద్య పద్ధతిలో నీటిని ప్లాస్టిక్ గొట్టాలు, ఇతర పరికరాలతో బిందువుల రూపంలో అన్ని మొక్కలకు సమానంగా మొక్క వేరు భాగానికి కావల్సినంత అందించవచ్చు. ఈ విధానం ద్వారా భూమిలో ఎప్పుడు తేమ మాత్రమే ఉండేలా చేయవచ్చు.

★ మొక్కజొన్న జళ్ళు వేసేటప్పుడు, పాలు పోసుకునేటప్పుడు, గింజ గట్టిపడే సమయంలో నీరు చాలా అవసరం. వేసవిలో 7-10 రోజులకొకసారి నీటితడి ఇవ్వాలి.

★ వేరుశనగలో విత్తిన వెంటనే ఒకతడి, తరువాత 20-25 రోజులకు, ఆ తరువాత పూత, కాత దశలో ప్రతి 10-15 రోజులకు ఒక తడి ఇవ్వాలి.

★ పొద్దుతిరుగుడులో ఆశించిన దిగుబడులు సాధించాలంటే మొగ్గతొడిగే దశ, పువ్వు వికసించే దశ, గింజ కట్టే దశలలో నీటితడి అవసరం.

★ శనగ పంటలో విత్తిన 20-25 రోజులలో తడి ఇవ్వాలి. శనగ పంట ఎక్కువ నీటిని తట్టుకోదు. అవసరాన్ని బట్టి నీటి తడులు అందించాలి.



గతం : కిట్టీ పార్టీ అంటే ఎగువ తరగతి కుటుంబాలకు చెందిన కొందరు మహిళలు ఒకచోటకు చేరి విందు.. వినోదాలతో డబ్బు దుబారా చేస్తారనే ప్రచారం ఉంది. ఇప్పటికీ చాలాచోట్ల ఈ అపోహ తొలగిపోలేదు.

అమరావతిలో ప్రస్తుతం : కిట్టీ పార్టీ తీరు మారింది. పొదుపు చీటిగా అది రూపుదిద్దుకుంటోంది. ప్రతినెలా మహిళలు నగదు పొదుపు చేసుకోవడం లాటరీ ద్వారా నగదు ఒకరికి అందేలా చేయడం, అందులోనే కొంత వినోదానికి వెచ్చించడం చేస్తున్నారు. వినోదం.. వ్యాపారం.. సమష్టితత్వం మిళితంగా కిట్టీ పార్టీలు మారుతున్నాయి.

కిట్టీ పార్టీ...

పొదుపు చీటీ..

న్యూస్‌టుడే, సత్తెనపల్లి

- పరస్పర సహకారం దిశగా అతివలు
- నగరాలు, పట్టణాల్లో నయా ట్రెండ్
- వినోదం.. వ్యాపారం.. సమష్టితత్వం



సత్తెనపల్లి - గుంటూరు రోడ్డులోని బహుళ అంతస్తులో నివశిస్తున్న లక్ష్మికి కుటుంబ అవసరాల కోసం అత్యవసరంగా డబ్బులు కావాల్సి వచ్చింది. ఇరుగుపొరుగు.. స్నేహితుల్ని అడగాలంటే నామోషీగా భావించింది. కిట్టీ పార్టీలో సభ్యురాలిగా ఉన్న ఆమె ప్రతినెలా రూ.వెయ్యి నగదును అందజేస్తుంది. ఈ నెల లాటరీలో తన పేరు వస్తే బాగుండని ఆమె అనుకుంది. అదృష్ట వశాత్తు ఆమెకే ఒక్కసారిగా రూ.20వేల నగదు అందడంతో పిల్లల ఫీజులుపోను కుటుంబ అవసరాలకు కొంత మిగిలాయి.

పొదుపు ఇలా...: 20 నుంచి 30 మందిని ఒక బృందంగా చేర్చి వారి నుంచి నెలకు రూ.వెయ్యి కిట్టీ పార్టీకి తీసుకుంటారు. ప్రతినెలా ఒక రోజు మహిళలందరూ సమావేశమై లాటరీ నిర్వహిస్తారు. అందులో ఎవరి పేరు వస్తే వారికి ఒకేసారి రూ.20వేలు లేదా రూ.30వేలు సభ్యుల సంఖ్య ఆధారంగా అందిస్తారు. ఇందులో ఆ రోజు మంచి భోజనం.. చిన్నపాటి వినోద కార్యక్రమానికి 10 నుంచి 20 శాతం నగదు వెచ్చిస్తారు. మిగతా మొత్తాన్ని లాటరీ వచ్చిన మహిళ గృహ అవసరాలకు వినియోగించుకుంటారు.

వ్యాపారాలతో ఆదాయం.. : మహిళల్లోనే కొందరు సౌందర్య సాధనాల అమ్మకాలు.. మహిళలు, యువతులకు ఆకట్టుకునే చీరలు, చుడీదార్లు అమ్ముతూ స్వయం ఉపాధి సాధిస్తున్నారు. కిట్టీ పార్టీలో లాటరీ తగిలినవారు తమకు కావాల్సిన వాటిని అక్కడే కోనుగోలు చేస్తున్నారు. దీంతో వారికి ఆదాయం వస్తోంది. డబ్బులు వేరే వరికో చెల్లించకుండా అక్కడక్కడే తిరుగుతున్నాయి. దీంతో పరస్పర సహకారం.. నగదు ఆర్జనకు అతివలకు అవకాశం ఉంటుంది.

సమష్టితత్వం.. సేవాభావం : కిట్టీ పార్టీలతో మహిళలందరూ ఒకచోటకు చేరి తమ కష్టసుఖాలను పంచుకుంటున్నారు. ఇదే సందర్భంలో ఎవరికైనా అనుకోని ఆపద వస్తే మిగిలినవారు అండగా నిలిచి సమష్టి తత్వాన్ని చాటుతున్నారు. సందర్భానికి అనుగుణంగా సేవాభావంతోనూ వారు మెలుగుతున్నారు. చేతికందిన నగదులో కొంత వృద్ధాశ్రమాలు.. అనాథ శరణాలయాలకు కుటుంబ సభ్యుల ద్వారా అందిస్తున్నారు. తమ బృందం తరఫున పండుగలు.. ముఖ్య కార్యక్రమాల సమయంలో పేదలను ఆదుకునే చర్యలు చేపడుతున్నారు. దీంతో సేవాభావం వారిలో పెంపొందుతుంది.

సందడే.. సందడి..



నెలలో ఒకరోజు.. రెండు, మూడు గంటలు.. కిట్టీ పార్టీ అంటే ఆ బహుళ అంతస్తులో అంతటా సందడిగా ఉంటుంది. అదృష్టవంతుల నుంచి నగదు తీసుకుని కావాల్సిన అన్నపానీయాలు తెచ్చుకున్న తర్వాత చిన్నారులకు తమ పార్టీలో చోటు కల్పిస్తున్నారు. నృత్యాలు.. గీతాలాపన.. ఆటపాటలతో సరదాగా సమయం గడిచిపోతుంది.

పొదుపుతో అవసరాలు తీర్చుకుంటూ..



లాటరీతో తేలే అదృష్టవంతురాలిని ఆటపట్టిస్తూ ఆమెతో కొంత నగదు ఆహారానికి ఖర్చు చేయిస్తూ ఆనందంగా గడుపుతున్నారు. పెద్దమొత్తంలో నగదు చీటిలు కాకపోవడంతో మోసానికి అవకాశం లేని పరిస్థితి ఉంటుంది. ఎంతమంది సభ్యులుంటే అన్ని నెలలే ఉంటుంది. దీనికి తోడు ఒకేసారి లాటరీ తలుపు తట్టిన కొన్ని నిమిషాలకే చేతికి డబ్బు అందడంతో చిన్నపాటి అవసరాల్ని అతివలు తీర్చుకుంటున్నారు. కుటుంబంతో పాటు తమ వ్యక్తిగత సౌందర్యానికి సంబంధించి ఆభరణాలు, నూతన వస్త్రాలు, పిల్లలకు కావాల్సినవి కోనుగోలు చేసుకుంటున్నారు. కుటుంబ యజమానిపై ఒకేసారి భారం వేయకుండా ఈ నగదు వారికి ఎంతోకొంత ఉపకరిస్తుంది. కొన్నిసార్లు ఇంట్లో ఇబ్బందికర పరిస్థితి ఉంటే యజమానికి అందజేసి ఆసరాగా నిలబడుతున్నారు.

రొయ్యల చెరువు వద్ద వ్యక్తి దారుణ హత్య



మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ కోటేశ్వరరావు



రాంబాబు (పాతచిత్రం)

అల్లూరు(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే : చెరువు లీజు వ్యవహారంలో కౌలురైతును దారుణంగా హత్య చేసిన సంఘటన పిట్టలవానిపాలెం మండలం అల్లూరులో సంచలనం సృష్టించింది. పోలీసుల కథనం ప్రకారం... నగరం మండలం గట్టువారిపాలెం గ్రామానికి చెందిన అచ్యుత రాంబాబు(47) తొమ్మిదేళ్లుగా అల్లూరు రక్షిత మంచినీటి పథకం చెరువు డొంకలో 10 ఎకరాలు రొయ్యల చెరువును కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నారు. కౌలు గడువు డిసెంబరు 30వ తేదీతో ముగియడంతో యజమాని స్వామిరాజు మరొకరికి కౌలుకు ఇచ్చారు. తనకు తెలియకుండా.. రొయ్యలు పట్టుకోకుండా మరొకరికి ఎలా కౌలుకు ఇస్తావు అని రాంబాబు రైతును నిలదీశారు. ఇలా నాలుగు రోజుల నుంచి స్వామిరాజుకు, కౌలుకు తీసుకొన్న వారికి, రాంబాబుకు మధ్య వాగ్వాదం జరుగుతోంది. గురువారం తెల్లవారుజామున కూలీలు రొయ్యలను పట్టేందుకు వెళ్లగా రాంబాబు రక్తపు మడుగులో పడి ఉన్నారు. కొన ఊపిరితో ఉన్న ఆయన్ను కూలీలు, బంధువులు పొన్నూరు వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తలపై బలమైన వస్తువుతో కొట్టడం వల్లే రాంబాబు మృతిచెందారని చందోలు ఎస్సై చెన్నకేశవులు తెలిపారు. మృతుని భార్య ధనలక్ష్మి చెరువు యజమాని స్వామిరాజుతో పాటు ఇంటి పక్కనే నివాసం ఉంటూ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సుబ్బారావుపై ఫిర్యాదు చేశారన్నారు. సుబ్బారావుకు, రాంబాబుకు మధ్య ఏడాది క్రితం ఘర్షణ జరిగిందని.. అది మనసులో పెట్టుకుని ఇలా చేసి ఉంటాడని ఆమె ఫిర్యాదులో పేర్కొనటంతో రెండు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు. సమాచారం అందుకొన్న బాపట్ల సీఐ కోటేశ్వరరావు సిబ్బందితో వెళ్లి మృతదేహం పరిశీలించారు. అనంతరం సంఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి స్థానికులను విచారించారు. ఎప్పుడూ కలుపుగోలుగా ఉంటూ, గట్టువారిపాలెం, అల్లూరు గ్రామాల్లో ఎలాంటి ఉత్సవాలు జరిగినా తనవంతు సహకారం అందిస్తూ ముందుండే రాంబాబు మృతితో రెండు గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకొన్నాయి.

నేటి నుంచి విజ్ఞాన్ మహోత్సవం

జాతీయ స్థాయి క్రీడా సంబరాలకు సర్వం సిద్ధం

పొన్నూరు(వడ్లమూడి), న్యూస్‌టుడే: విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం జాతీయ స్థాయి క్రీడలు ప్రారంభం కానున్నాయి. ఇవి రెండు రోజులపాటు జరుగుతాయి. ఇప్పటికే వివిధ రాష్ట్రాల నుంచి 4వేల మంది క్రీడాకారులు పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు వర్సిటీ ఉపకులపతి డాక్టర్ ఎంవైఎస్ ప్రసాద్ చెప్పారు. బాస్కెట్‌బాల్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, చెస్, అథ్లెటిక్స్, త్రోబాల్ తదితర అంశాల్లో పోటీలు ఉంటాయని, క్రీడాకారులకు కావాల్సిన అన్ని మౌలిక వసతులను కల్పించినట్లు చెప్పారు. తొలి రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆరికపూడి రమణారావు, విజయవాడ ఆదాయపు పన్ను శాఖ ప్రధాన కమిషనర్ ఎం.భూపాల్‌రెడ్డి హాజరవుతారని ఆయన తెలిపారు.



వాలీబాల్ పోటీలకు సిద్ధమైన క్రీడా ప్రాంగణం



పేర్లు నమోదు చేయించుకుంటున్న క్రీడాకారులు

ఆహా... ఆహారశుద్ధి ఉత్పత్తులు

విజయవాడ, న్యూస్‌టుడే

ఇది వరకు కొన్ని ప్రాంతాల వారు రాగులు, సజ్జలు ఆహారంగా తీసుకునేవారు. క్రమేపి వాతావరణం అనుకూలంగా మారి వర్షాలు కురవడం, సాగునీటి వనరుల అభివృద్ధి జరిగి అన్ని ప్రాంతాల్లో వరిని పండిస్తున్నారు. ధాన్యం అందుబాటులోకి రావడంతో అంతా వరన్నం తింటున్నారు. అయితే రాగులు, సజ్జలు వంటి ప్రకృతి సాగుకు సంబంధించిన ఉత్పత్తులను ప్రస్తుతం ధనికులే అధికంగా ఆహారంగా తీసుకుంటున్నారు. మారుతున్న జీవనశైలితో పొంచి ఉన్న వ్యాధులే ఇందుకు కారణం. మరోవైపు ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరంగా ఉండాలంటే మంచి ఆహారాన్ని తీసుకోవాలని వైద్యనిపుణులు సూచనలు, సలహాలు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే విజయవాడలో ఏర్పాటు చేసిన ఆహార శుద్ధి పరిశ్రమ ఉత్పత్తుల ప్రదర్శనను తిలకించడానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.

ఎంజీ రోడ్డులోని శేషసాయి కల్యాణ వేదికలో గురువారం ది ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఆహారశుద్ధి పరిశ్రమల ఉత్పత్తుల ప్రదర్శన నిర్వహించారు. రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్ర, అరిక, ఒరిగ, సామలు వంటి చిరుధాన్యాలను రైతుల నుంచి సేకరించి వాటిని శుద్ధి చేసి ఇడ్లీ, దోస, పాయసం, పకోడి, వడలు, పొంగలి, బిస్కట్లు, రొట్టె, చాక్లెట్లు, లడ్డూ తదితర ఆహార పదార్థాలను తయారు చేసి స్టాళ్లలో ఏర్పాటు చేశారు. జొన్న రొట్టె తయారు చేసే విధానాన్ని కూడా ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ప్రియ పచ్చళ్లతో పాటు వివిధ రకాల ఉత్పత్తులను ప్రదర్శించారు. పాల ఉత్పత్తులతో పాటు వివిధ ఆహారశుద్ధి పరిశ్రమల ఉత్పత్తులను ప్రదర్శనలు ఉంచారు. ఉత్పత్తిదారులు ప్రజలకు అవగాహన కల్పించారు.



రొట్టెల తయారీ యంత్రాన్ని పరిశీలిస్తున్న మహిళలు

హాయ్! బుజ్జీ!!

నేర్చుకుందాం!


ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

honest - ఆనెస్ట్
honor - ఆనర్



కొన్ని రకాల చెట్లున్నాయి... ఒకటినొకటి అస్సలు ముట్టుకోవు... ఎందుకో ఏమిటో? వెంటనే తెలుసుకోవాలనుందా? ఆలస్యం దేనికి చదివేయండి మరి!

ఈ చెట్లకు సిగ్గెక్కువ!



నేలపై నెర్రలు ఏర్పడటం చూశాం కానీ ఇదేంటీ చెట్ల మధ్య పగుళ్లు కనిపిస్తున్నాయి' అనుకుంటారు ఈ ఫొటోల్ని చూసినవారెవరైనా. దీనికి కారణం చెట్లకున్న ఓ గమ్మత్తయిన తీరు. దీన్ని 'క్రౌన్ షైనెస్' అని పిలుస్తారు.

✦ ఈ స్వభావం వల్లే చెట్లు ఒకదాన్నొకటి 'అంటను ముట్టను' అన్నట్లు భలేగా పెరుగుతాయి. గుబుర్లు గుబుర్లుగా, చెట్ల కొమ్మలన్నీ దట్టమైన ఆకులతో ఉన్నా పక్క చెట్టుకు తగలకుండా ఉంటాయి. అందుకే ఈ వృక్షాల పందిర్లపైన చివర్లో సన్నని కాలువల్లా ఖాళీ స్థలం కనిపించేస్తుంది. చూడ్డానికి ఎవరో గీసిన చిత్రలేఖనంలా గమ్మత్తుగా అనిపిస్తుంది. అందుకే ఫొటోగ్రాఫర్లు కూడా కింది నుంచి వీటి అందాల్ని కెమెరాల్లో బంధించడానికి ఆసక్తి చూపిస్తుంటారు.

✦ ఎక్కువగా మలేషియా, ఇండోనేషియా దేశాల్లోని అడవుల్లో డ్రయోబలనోప్స్, యూకలిప్టస్ వంటి కొన్ని రకాల జాతి చెట్లలో చూడొచ్చు ఈ తీరు.

✦ మొదటిసారిగా 1920లో చెట్లలోని ఈ క్రౌన్ షైనెస్ గురించి ప్రపంచానికి తెలిసింది.

✦ టచ్ మి నాట్ అన్నట్టు చెట్లలో ఈ వింతేంటో అన్న దానిపై భిన్నమైన కారణాలున్నాయి అంటూ చెబుతున్నారు పరిశోధకులు. ఒకటేమో... ఆకులు తినే ఓ రకమైన పురుగులు ఒక చెట్టు నుంచి మరో చెట్టుపైకి చేరకుండా ఉండటానికే ఈ చెట్లు ఇలా ఖాళీ స్థలాల్ని వదులుతూ పెరుగుతాయని. రెండోదేమో ఒక చెట్టు ఆకులు మరో చెట్టుకు తగలకుండా, చెట్ల కిరణజన్యసంయోగ క్రియకు అడ్డు రాకుండా ఉండటానికేనని.

✦ కారణం కచ్చితంగా తెలియకపోయినా ఈ స్వభావంతో అందర్నీ ఆకట్టుకుంటున్నాయీ చెట్లు.



సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్

కనుక్కోండి!


ఒకే దేశం ఉన్న ఏకైక ఖండం ఆస్ట్రేలియా మాత్రమే అని మనకు తెలుసు. ఇక్కడున్న మ్యాప్‌ను సరిగ్గా చూడండి. మన దేశం కింద శ్రీలంక ఎలా ఉంటుందో, సరిగ్గా ఆస్ట్రేలియా కింద కూడా ఓ భూభాగం ఉంది. అయితే ఇది ప్రత్యేక దేశం కాదు. ఆస్ట్రేలియాలోని ఓ రాష్ట్రం. అయితే దాని పేరేంటో చెప్పుకోండి?





పూర్తి చేస్తారా?

గడుల సాయంతో మిగతా బొమ్మని పూర్తి చేసి రంగులేయండి




మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?

స్కూల్ సవాల్

1. హరిత విప్లవ పితామహుడెవరు?
2. ఆర్య సమాజాన్ని స్థాపించిందెవరు?
3. మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?



- ఆకల శ్రీధాత్రి, తొమ్మిదో తరగతి



- ఎస్‌వీఆర్ ఉత్తేజ్, ఏడో తరగతి, కె.వి.ఎస్, విజయనగరం

జవాబులు: స్కూల్ సవాల్:
1. ఎంఎస్ స్వామినాథన్
2. స్వామి దయానంద సరస్వతి
3. ఆర్యభట్ట
సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్: టాస్మేనియా

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు ప్రధాన కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501512
email: hb.eenadu@gmail.com


ఆణిముత్యం

మన సుగుణం మనల్ని రాజును చేస్తే,
మన మూర్ఖత్వం మనల్ని బానిసల్ని చేస్తుంది
- ఆస్కార్ వైల్డ్

అవునా!



● హిప్పోలు మనిషికంటే వేగంగా పరిగెడతాయి.



● కప్పలు నీరు తాగవు. వాటి చర్మం నుంచే దాన్ని లోపలికి గ్రహిస్తాయి.



● అంత శరీర ఆకారంతో ఉండే ఏనుగులకు చిన్న తేనెటీగల్ని చూస్తే చెప్పలేనంత భయమట.

● కొన్ని ఉడుతలు పిల్లల్ని వదిలి పెట్టేస్తుంటాయి. అలాంటప్పుడు వేరే ఉడుత వాటి బాధ్యత తల్లి తీసుకుంటుంది.





● సాలీళ్లు ఎగరలేవు, దూకుతాయంతే.

పోలీసు స్టేషన్లో ప్రేమజంట

వినుకొండ పట్టణం, న్యూస్‌టుడే: ఓ ప్రేమ జంట స్థానిక స్టేషన్‌కు చేరగా పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. మండలంలోని ఒక గ్రామానికి చెందిన బాలిక తన ప్రియుడు ప్రకాశం జిల్లా మార్టూరుకు చెందిన యువకునితో కలిసి వివాహం చేసుకునేందుకు దుర్గిలో ఉన్న తన సోదరుడి వద్దకు వెళ్లింది. అయితే అతడు వారిని వారించి, దుర్గి పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్లగా, కానిస్టేబుల్ సాయంతో జంటను పట్టణ స్టేషన్‌కు తీసుకు వచ్చారు. దాంతో వారిద్దరికీ సీఐ టి.వి. శ్రీనివాసరావు కౌన్సెలింగ్ నిర్వహించారు. బాలికను తల్లిదండ్రులకు అప్పగిస్తామన్నారు. మరో కేసులో పట్టణానికి చెందిన ఓ యువకుడు, హనుమాన్‌నగర్‌కు చెందిన ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న బాలిక ప్రేమించుకుని ఇంటి నుంచి వెళ్లారు. గురువారం వారిద్దరూ కన్పించకపోవటంతో యువతి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. యువకునిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

విద్యార్థులకు అందిన పుస్తకాలు

'ఈనాడు' కథనానికి స్పందించిన విద్యాశాఖ యంత్రాంగం

ఈనాడు, గుంటూరు: జిల్లా పరిషత్ నిధులతో 'పదవ తరగతి' విద్యార్థులకు ముద్రించిన చంద్రన్న విద్యాజ్యోతి అభ్యసనావళిని(స్టడీ మెటీరియల్) ఎట్టకేలకు విద్యార్థులకు అందజేశారు. ఈ పుస్తకాలను ముద్రించి విద్యాశాఖ యంత్రాంగం విద్యార్థులకు అందించకుండా జన్మభూమి గ్రామ సభల్లో ప్రజాప్రతినిధుల చేతులమీదగా పంపిణీ చేయించాలని పక్కనపెట్టేశారు. ఈ నిర్వాకంపై 'ఈనాడు'లో గురువారం 'వెలగని విద్యాజ్యోతి' శీర్షికన ప్రచురితమైంది. దీనికి స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారులు ఆగమేఘాలమీద స్పందించి అన్ని మండలాల విద్యాశాఖ అధికారులకు తక్షణమే పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకున్నారు. గురువారం సాయంత్రానికి జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పంపిణీ పూర్తయ్యేలా చూడాలని ఎంఈఓలను ఆదేశించారు. దీంతో ఉపవిద్యాశాఖ అధికారులు, ఎంఈఓలు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఫోన్లు చేసి వెంటనే పట్టుకెళ్లి పంపిణీ చేయాలని సూచించారు. మరోవైపు జిల్లా పాలనాధికారి కోన శశిధర్, జిల్లా పరిషత్ పాలకవర్గం కూడా జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్వాకంపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.


వెలగని విద్యా జ్యోతి

'ఈనాడు'లో ప్రచురితమైన కథనం

చెరువులో పారేద్దాం చెంబులు

జంపని (వేమూరు): నియోజకవర్గాన్ని బహిరంగ మలవిసర్జన రహితంగా మార్చటానికి రాష్ట్ర మంత్రి ఆనందబాబు చేస్తున్న కృషి అభినందనీయమని రాష్ట్ర మహిళా శిశుసంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత తెలిపారు. గురువారం జంపనిలో నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నిర్మించుకున్న మరుగుదొడ్డి వినియోగించుకుంటూ చెంబులను చెరువులో విసిరేయాలని మహిళలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఆనందబాబు కూడా మాట్లాడారు. డ్వాక్రా సంఘాలకు రూ. 97లక్షలు విలువచేసే రుణాల చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు, నూతన రేషన్‌కార్డుల లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ఇద్దరు లబ్ధిదారులకు రైతురథం ట్రాక్టర్లను అందించారు. గ్రామాన్ని బహిరంగ మలవిసర్జన రహితగ్రామంగా ప్రకటించి చెంబులను చెరువులో విసిరివేశారు. 'జన్మభూమి' ప్రత్యేకాధికారి రత్నాకర్‌జవహర్, డీఆర్‌డీఏ పీడీ హబీబ్‌బాషా, నియోజకవర్గ ప్రత్యేకాధికారి మల్లికార్జునరావు, తెనాలి ఆర్‌డీఓ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.


చెరువులో చెంబుల పారవేతకు వెళ్తున్న మంత్రులు

లూప్ లైన్లోకి లాగేశారు

మొదటిపేజీ తరువాయి

నివేదికలు ఇచ్చాయి. 2012లో జరిగిన సర్వేలో ప్రయాణికులకు కలిగే ప్రయోజనం, రైల్వేశాఖకు ఒనగూరే ఆదాయంపై పరిశీలన చేశారు. మాచర్ల, వినుకొండ, ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం, నరసరావుపేట, చిలకలూరిపేట, గురజాల నియోజకవర్గాల ప్రజలకు ముఖ్యంగా వ్యాపారులు పత్తి, మిరప, వరి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాలకు నల్గొండ వైపు రాకపోకలు సాగించడానికి ఎంతో ఉపకరిస్తుందని తేల్చారు. అయితే ప్రస్తుతం వారు నడికూడి వెళ్లి రైలు ఎక్కాల్సివస్తుండగా ఇబ్బందులు పడలేక పలువురు బస్సులు, కార్లు, ప్రైవేటు వాహనాలపై రాకపోకలు సాగిస్తున్నారు. ప్రపంచ పర్యటక ప్రాంతంగా నాగార్జునసాగర్ గుర్తింపు పొందడంతో దేశీయంగా అనుసంధానం చేసేందుకు ఈ మార్గం దోహదం చేస్తుందని నిపుణులు సైతం అభిప్రాయపడ్డారు. తీరా 2009-2017 వరకు పలుమార్లు సర్వేలు చేసి చివరకు చేతులెత్తేస్తున్నట్లు రైల్వేశాఖ ప్రకటించి పల్నాటివాసుల చిరకాల వాంఛను నెరవేరకుండా చేసింది.

ప్రజాప్రతినిధులు పట్టించుకుంటే...

మాచర్ల-నల్గొండ మార్గంలో రైళ్లు కూత పెట్టాలంటే మాత్రం ప్రజాప్రతినిధులు స్పందించాల్సిన అవసరం ఉంది. నరసరావుపేట ఎంపీ రాయపాటి సాంబశివరావుపైనే ఈ మార్గం ఆశలు ఆధారపడి ఉన్నాయి. ఇప్పటికే పలుమార్లు నల్గొండ ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి పార్లమెంటులో ఈ మార్గంపై రైల్వేమంత్రికి గళం విన్పించారు. మరోవైపు సీఎం చంద్రబాబు వద్దకు ఈ ప్రతిపాదన ప్రజాప్రతినిధులు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని ఉన్న జిల్లాకు ఈ మార్గం మంజూరైతే వెనుకబడిన పల్నాడు ప్రాంత అభివృద్ధిలోనూ కీలకపాత్ర పోషిస్తుందనడంలో సందేహం లేదు.

భవనం వదిలేస్తారేమో!

మాచర్ల-నల్గొండ రైలు మార్గం కోసం రూ. కోటి వ్యయంతో మాచర్ల రైల్వేస్టేషన్లో పరిపాలన భవనం నిర్మించారు. మూడేళ్ల క్రితమే దీనిని నిర్మించగా నాణ్యత లోపాలు మొదట్లోనే బయటపడ్డాయి. ప్రస్తుతం ఈ మార్గాన్ని రైల్వేశాఖ పక్కన పెట్టినందున ప్రజాధనంతో రూపుదిద్దిన దీని వ్యవహారం ప్రశ్నార్థకంగా మారింది. చుట్టూ ముళ్లపొదలు పెరిగి ఉన్న దీనిని మరో విధంగా వినియోగించుకుంటుందా, లేక అలాగే వదిలేస్తుందా అనేది తేలాల్సివుంది.



ఉతికితే ఉంటాయా?

మొదటిపేజీ తరువాయి

నాసిరకమైనవి అంటగట్టి ప్రభుత్వ ధనాన్ని భారీగా సర్వశిక్ష అభియాన్, ఆప్కో యంత్రాంగం కొల్లగొట్టాయి. రెండు లక్షల మంది ప్రభుత్వ, ఎయిడెడ్ విద్యార్థులకు తాజాగా సరఫరా చేసిన ఏకరూప దుస్తులు అత్యంత నాసిరకంగా ఉండటంతో అవి పిల్లల ఒంటిమీద ఎన్నాళ్లు ఉంటాయనేది ప్రశ్నార్థకమవుతోంది. మనం షాపులోకి వెళ్లి దుస్తులు కొంటున్నామంటే తొలుత వాటి నాణ్యత, మన్నిక ఎలా ఉందని తరిచిచూస్తాం. ఆతర్వాత అవి ఎన్నాళ్లు ఉంటాయని అంచనా వేస్తాం. కేవలం ఒకటి రెండు జతల దుస్తుల కొనుగోళ్లకే ఇన్ని జాగ్రత్తలు తీసుకుంటాం. కానీ సర్కారీ పాఠశాలల్లో చదివే లక్షలాది మంది విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించే 'ఏకరూప దుస్తుల' కొనుగోళ్ల విషయంలో ఇంకెన్ని జాగ్రత్తలు తీసుకోవాలో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మరి అధికారులు మాత్రం పేద పిల్లల పట్ల ఎంతటి నిర్దయ ప్రదర్శించారో చూస్తే అర్థమవుతుంది. ఇంతకు ముందే గతేడాది అక్టోబరు మొదటి వారంలో ఒక జత దుస్తులు పంపిణీ చేశారు. అప్పట్లోనే వాటి నాణ్యతపై 'ఈనాడు'లో కథనం రాగా నాడు సర్వశిక్ష అభియాన్ ఎస్పీడీ శ్రీనివాసులు స్పందించి జిల్లాకు ప్రత్యేక బృందాలను పంపారు. దీంతో వస్త్రాన్ని సరఫరా చేసిన ఆప్కో యంత్రాంగం రంగంలోకి దిగి ఈ దుస్తులు నాణ్యత లేకపోతే వాటిని సరఫరా చేయబోమని వాటిని వెనక్కు తీసుకుపోతున్నామని తిరిగి మళ్లీ నాణ్యమైన వస్త్రాలను పంపుతామని నానా హడావుడి చేశారు. ఆప్కో మేనేజరు లక్ష్మీనారాయణ తదితరులు తెనాలి డివిజన్ పరిధిలోని కొల్లూరు, కొల్లిపర తదితర మండలాల్లో పాఠశాలలకు వెళ్లి ఉపాధ్యాయులను నమ్మబలికారు. ఈ ఏడాది నీలం రంగు చొక్కా, బ్లూ నిక్కరు ఇవ్వగా గడిచిన విద్యా సవత్సరం మాత్రం కొంచెం మందంగా ఉన్న నీలంరంగు చొక్కాపై గీతలు ఉండి నిక్కరు కూడా మన్నికగా ఉన్నాయని అవే ఈ ఏడాది కూడా బాగానే ఉపయోగపడుతున్నాయని కొందరు విద్యార్థులు తెలిపారు. కానీ ఈ ఏడాది దుస్తులు అలా లేవని ఇప్పటికే మొదటి విడత పంపిణీ చేసిన దుస్తులను తొడుక్కోవటంతో తమకు అర్థమైందని విద్యార్థులు వివరించారు. రెండోసారి మళ్లీ అలాంటివే పంపారు.


నాసిరకంగా కనిపిస్తున్న చొక్కా, నిక్కరు

రెండేళ్ల క్రితం...: రెండేళ్ల కిందట దాకా జిల్లాల వారీగా వస్త్రం కొనుగోలు చేసి పిల్లల నుంచి కొలతలు తీసుకుని పాఠశాల కొలువుదీరిన గ్రామంలోనే దర్జీలకు ఇచ్చి వాటిని నాణ్యంగా కుట్టించి పిల్లలకు ఇచ్చేవారు. అప్పట్లో ఈ వస్త్రం నాణ్యతపై ఎలాంటి విమర్శలు రాలేదు. గత రెండేళ్ల నుంచి కేంద్రీయ కొనుగోళ్లు పేరుతో ఏకరూప దుస్తుల కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వ వర్గాలు అడ్డదారులు తొక్కుతున్నారు. రాష్ట్రం మొత్తానికి ఒకే గుత్తేదారు ద్వారా అదీ కొలతలు లేకుండా ఎగుడుదిగుడుగా కుట్టించి పంపిణీ చేయిస్తోంది. ఆప్కో, సర్వశిక్ష అభియాన్ యంత్రాంగం ఎంఈఓలపై విపరీతమైన ఒత్తిడి తీసుకొచ్చి తమకు దుస్తులు అందాయని, వాటిని స్వీకరించామని (అక్విటెన్సులు) బలవంతంగా రాయించుకుంటున్నారు. ఈ క్రమంలో వస్త్రం నాణ్యత పరిశీలించినా, వచ్చినవి ఎన్ని జతలో ధ్రువీకరించుకునే దాకా ఆగకుండా అక్విటెన్సులు ఇవ్వాలని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారని కొందరు ప్రధానోపాధ్యాయులు గుర్తు చేస్తున్నారు. కృష్ణా జిల్లాలో కూడా రెండు,మూడు రోజుల్లో పంపిణీ చేయాలని భావిస్తున్నారు. అక్కడ కూడా 1.80 లక్షల మంది విద్యార్థులకు ఇవి అందాల్సి ఉన్నాయి.

ఒక్కో విద్యార్థికి రూ.400 వెచ్చింపు..

ఈ దుస్తుల కొనుగోళ్లకు ప్రభుత్వం సగటున ఒక్కో విద్యార్థికి రూ. 400 వెచ్చిస్తోంది. ఇంత వెచ్చించేటప్పుడు ఆ ధరతో నాణ్యమైన వస్త్రాన్ని సమకూర్చుకోవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరో మూడు మాసాల్లో విద్యాసంవత్సరం ముగుస్తుండగా అందించడం వల్ల పెద్దగా ప్రయోజనం లేదు. గుంటూరు అర్బన్ మండలంలో ఈ దుస్తులను గురువారం పాఠశాలలకు అందజేశామని **ఎంఈఓ ఖుద్దూస్** చెప్పారు.

కిడ్నీల వ్యవహారం కలకలం

మొదటిపేజీ తరువాయి

ఆరు నెలలుగా జరుగుతోందన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఇందుకుగాను ఇప్పటి వరకు సుమారు ఆరుగురు దరఖాస్తు చేసుకోగా అధికారులు పూర్తిస్థాయి విచారణ జరపకుండా పెద్ద మొత్తంలో ముడుపులు పుచ్చుకొని తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించారని సమాచారం. పట్టణానికి చెందిన ఓ బంగారు వ్యాపారి అల్లుడు గుంటూరులో నిర్వహిస్తున్న ఆసుపత్రిలో ఈ అక్రమమంతా జరుగుతున్నట్లు వెలుగుచూసింది. 'నరసరావుపేటలో కిడ్నీల రాకెట్' శీర్షికన గురువారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనంతో గ్రామీణ ఎస్పీ అప్పలనాయుడు స్పందించి రెండు రోజుల్లో సూత్రధారులను అరెస్టు చేయాలని ఒకటో పట్టణ పోలీసులను ఆదేశించినట్లు సమాచారం. దీంతో దీని వెనుక ఎవరెవరు ఉన్నారో, ఎవరి పాత్ర ఎంత ఉందో పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకునేందుకు వారు సిద్ధమయ్యారు. అందులో భాగంగా నిందితులను పట్టుకునేందుకు ఇప్పటికే రెండు బృందాలు గాలింపు జరుపుతున్నాయి. ఈ వ్యవహారంతో తమకు సంబంధం లేదని తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్న వారి మెడకే కేసు చుట్టుకునే విధంగా మారింది. దీంతో తహశీల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆందోళనకు గురవుతున్నారు.

కూడబల్కొని తప్పుడు పత్రాలు జారీ: దళారులతో తహశీల్దార్ కార్యాలయం కుమ్మక్కై తప్పుడు ధ్రువపత్రాలు జారీ చేసేందుకు పథకం పన్నిందన్న ఆరోపణలు వినవస్తున్నాయి. కిడ్నీలు అవసరమైన వారి అవసరాన్ని ఆసరా చేసుకొని రూ. లక్షలు గుంజేందుకు రంగం సిద్ధం చేసుకుందన్న వాదన లేకపోలేదు. అందులో భాగంగా ఆధార్ కార్డులో ఫొటో మార్పిడి దగ్గర నుంచి విచారణ జరిపే తంతు అంతా గోప్యంగా సాగించిందని, ఎవరికీ అనుమానం రాకుండా కిడ్నీ అవసరమైన వారి బంధువులే దానం చేస్తున్నట్లు అవసరమైన పత్రాలను పకడ్బందీగా రూపొందించిందన్న విమర్శలు వస్తున్నాయి. చివరకు ముడుపుల పంపకాల విషయంలో తేడాలు వచ్చి పోలీసుస్టేషన్‌కు చేరడంతో వ్యవహారం బట్టబయలైందని తెలిసింది.

మీడియా ముసుగులో దళారి పాత్ర: మీడియా పేరుతో హల్‌చల్ చేసే కొందరు వ్యక్తులు కిడ్నీ మార్పిడి వ్యవహారంలో ప్రధాన పాత్ర పోషించినట్లు కార్యాలయ వర్గాలే చెబుతున్నాయి. వారు తరచూ కార్యాలయానికి వస్తూ గుట్టుచప్పుడు కాకుండా వైద్యులు, కార్యాలయానికి వారధిగా వ్యవహరించారని బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. సామాన్య ప్రజలు ఏదైనా సమస్య చెప్పుకునేందుకు వస్తే గంటల తరబడి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఎదురవుతుండగా ఇందుకు కారణం కొందరు మీడియా పేరు చెబుతూ తిష్టవేయడమేనన్న వాదన ఉంది. ఒక్కో రోజు పనివేళలు ముగిసినా రాత్రి పొద్దుపోయే వరకు వారు చర్చలు జరుపుతుండడం చూస్తే కిడ్నీ వ్యవహారంలో వీరే ప్రధాన పాత్ర పోషించినట్లు అర్థమవుతోంది. ఆయా అంశాలపై తహశీల్దార్ విజయజ్యోతికుమారిని వివరణ కోరగా చెప్పేందుకు నిరాకరించారు.

ప్రమేయం ఉన్న ఎవరినీ వదలం



కిడ్నీల మార్పిడి వ్యవహారంలో ఎవరి ప్రమేయం ఎంత మేర ఉందో దర్యాప్తులో తేలుస్తామని, ఇందుకు కారణమైన ఎవరినీ వదిలిపెట్టేది లేదని **డీఎస్పీ నాగేశ్వరరావు** 'న్యూస్‌టుడే'కు తెలిపారు. తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి ఈ తతంగానికి సూత్రధారులైన వారిని త్వరలోనే అరెస్టు చేస్తామని చెప్పారు. ఇప్పటికే రెండు బృందాలు వీరి కోసం గాలిస్తున్నాయన్నారు. మూడావత్ వెంకటేశ్వర్లునాయక్, రావూరి రవిల కోసం గాలింపు చేపట్టామని, తహశీల్దార్ కార్యాలయ సిబ్బందితోపాటు ఈ కేసుతో సంబంధం ఉందని భావించిన ప్రతి ఒక్కర్నీ విచారిస్తామని పేర్కొన్నారు.

చెంబు చచ్చింది.. ఆత్మగౌరవం బతికింది

జిల్లావ్యాప్తంగా అవగాహన ప్రదర్శనలు

మద్దిరాల (చిలకలూరిపేట గ్రామీణ) న్యూస్‌టుడే: బహిరంగ మలవిసర్జన మానుకొని, ప్రతిఒక్కరూ మరుగుదొడ్లు వినియోగించాలని జిల్లా వ్యాప్తంగా ప్రదర్శనలు నిర్వహించారు. పాఠశాల, కళాశాల విద్యార్థులు, ప్రజాప్రతినిధులు అధికారులు ప్రదర్శనలు చేపట్టారు. చిలకలూరిపేట మండలం మద్దిరాలలో చెంబు చచ్చింది... ఆత్మగౌరవం బతికింది నినాదంతో బహిరంగ మలవిసర్జన మానుకోవాలని నిర్వహించిన ర్యాలీలో నరసరావుపేట ఆర్డీవో రవీందర్ పాల్గొన్నారు. ప్రతిఒక్కరూ మరుగుదొడ్లు వినియోగించాలని కోరారు.. కేంద్ర ప్రభుత్వం రూ.7,200, రాష్ట్ర ప్రభుత్వం రూ.7,800 మొత్తం కలిపి రూ.15 వేలతో ప్రతిఒక్కరికీ ప్రభుత్వం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించిందన్నారు. ఇప్పటికీ చాలా మంది మరుగుదొడ్లను వినియోగించకుండా బహిరంగ మలవిసర్జన చేయడం బాధాకరమన్నారు. కనీసం ఇలాంటి అవగాహన ర్యాలీలతో చెంబు పట్టుకెళ్లే వారిలో మార్పు రావాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల వాడకం వలన కలిగే ప్రయోజనాలు ప్రజలకు వివరించారు. తహశీల్దార్ పీసీహెచ్. వెంకయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో పెద్దఎత్తున గ్రామస్థులు, జవహర్ నవోదయ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం చెంబులను పెద్ద గుంత తీసి పూడ్చివేశారు.



చిలకలూరిపేటలో చెంబును గుంతలో పూడ్చుతూ...



కర్లపాలెంలో ప్రదర్శన

కర్లపాలెంలో చెంబుకు శవయాత్ర

కర్లపాలెం: బహిరంగ మలవిసర్జన నివారిద్దామంటూ కర్లపాలెం ఎంపీడీవో పులి శరత్‌బాబు, పంచాయతీ కార్యదర్శి పులుగు రాంబాబురెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు గురువారం 'చెంబుకు శవయాత్ర' ప్రదర్శన నిర్వహించారు. వెలుగు సీసీ శ్రీధర్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మన ఊరు... మన పరువు

★ స్వచ్ఛ గుంటూరు నినాదం ఇదే

★ అత్తోటలో ఆవిష్కరించిన మంత్రులు, అధికారులు



స్వచ్ఛ గుంటూరు నినాదాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: బహిరంగ మలమూత్ర విసర్జన వెనుకబాటు తనానికి చిహ్నమని, ఈ విషయంపై మనం ఇప్పటికైనా బహిరంగంగా మాట్లాడుకుని సమస్యను పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ కోన శశిధర్ అన్నారు. తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపర మండలం అత్తోట గ్రామంలో గురువారం జరిగిన జన్మభూమి సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై పక్కా కార్యాచరణతో ముందుకు సాగుతుందని, మన గుంటూరు జిల్లా మరి కొద్ది రోజులలో ఓడీఎఫ్ అవుతుందన్నారు. మరుగుదొడ్ల నిర్మాణాలు ఒక ఎత్తు అయితే వాటి సద్వినియోగం మరో ఎత్తు అని, మనమంతా ఈ విషయంలో నిబద్ధతగా వ్యవహరించాలని పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా బహిరంగ మల విసర్జలేని జిల్లా కోసం ' స్వచ్ఛ గుంటూరు, మన ఊరు-మన పరువు' పేరిట నినాదాన్ని మంత్రులు నారా లోకేష్, పత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనంద్‌బాబుతో పాటు జడ్పీ ఛైర్‌పర్సన్ జానీమూన్, ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీలు రామకృష్ణ, ఫిలిప్‌సిదాచర్ ఇతర నాయకులు, అధికారులు ఆవిష్కరించారు. రూరల్ ఎస్పీ వెంకట అప్పలనాయుడు, జిల్లా పంచాయతీ అధికారిణి అరుణ, మున్సిపల్ ఆర్డీ శ్రీనివాసరావు తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో అధికారులు హాజరయ్యారు.

కానుకల పంపిణీలోనూ కక్కుర్తి

అప్పికట్లలో 150 గ్రాములు తక్కువగా కందిపప్పు, పచ్చిశనగ పప్పు ★ రేషన్ దుకాణంలో తనిఖీ చేసి పట్టుకొన్న అధికారులు

అప్పికట్ల, న్యూస్‌టుడే : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పంపిణీ చేస్తున్న చంద్రన్న సంక్రాంతి కానుకల్లో కొందరు డీలర్లు కక్కుర్తి పడుతున్నారు. నిర్ణీత పరిమాణం కన్నా తక్కువగా కంది పప్పు, పచ్చిశనగ పప్పును తెల్లరేషన్ కార్డుదారులకు పంపిణీ చేస్తూ బాపట్ల మండలం అప్పికట్లకు చెందిన డీలరు అధికారులకు అడ్డంగా దొరికిపోయారు. బాపట్లలో పౌరసరఫరాల గోదాము నుంచి ఈ నెల 21 నాటికే సరకులను డీలర్లకు అందజేశారు. అప్పికట్లలో డీలరు ఇనగంటి శైలజ రేషన్ దుకాణం పరిధిలో మొత్తం 653 కార్డులు ఉన్నాయి. వీటిలో వంద కార్డులకు క్రిస్మస్ కానుకలు పంపిణీ చేయగా జనవరి 1 నుంచి సంక్రాంతి సరకులు ఇస్తున్నారు. డీలర్ పంపిణీ చేస్తున్న కందిపప్పు, పచ్చిశనగ పప్పు అరకిలో కన్నా తక్కువ ఉన్నాయని తహశీల్దారు వల్లయ్య, సీఎస్‌డీటీ రమేష్‌కుమార్‌కు ఫోన్లో ఫిర్యాదులు అందాయి. తహశీల్దారు ఆదేశాల మేరకు వీఆర్వో మహేష్‌బాబుతో కలిసి రేషన్ దుకాణంలో సీఎస్‌డీటీ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. 86 ప్యాకెట్లలో కందిపప్పు, 91 ప్యాకెట్లలో పచ్చిశనగ పప్పు నిర్ణీత బరువు కన్నా తక్కువ ఉన్నట్లు గుర్తించారు. ఈ ప్యాకెట్లను నిశితంగా పరిశీలిస్తే వీటి సీల్ చేసి ఒక్కోదాని నుంచి 150 గ్రా. పప్పు బయటకు తీసి మిగిలిన పప్పుతో మళ్లీ సీల్ చేసినట్లుగా గుర్తించారు. డీలరే ఈ అక్రమానికి పాల్పడ్డారని, ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని 6ఏ కేసు నమోదు చేయాలని ఉన్నతాధికారులకు నివేదిక అందజేయనున్నట్లు సీఎస్ డీటీ తెలిపారు. డీలరు భర్త నాగేశ్వరరావు మాట్లాడుతూ పప్పుల ప్యాకెట్లు తక్కువ బరువు ఉన్న విషయంలో తమకెలాంటి సంబంధం లేదని.. ఎంఎల్ఎస్ పాయింట్ నుంచే ఆ విధంగా వచ్చాయని చెప్పుకొచ్చారు. ఒక్కో గోతాంలో వంద ప్యాకెట్లు ఉండాలని.. కానీ గోదాము నుంచి డీలర్లకు ఇస్తున్న గోతాంలో రెండు నుంచి మూడు అర కిలో ప్యాకెట్లు తక్కువగా వస్తున్నాయని, పగిలిపోయిన, తక్కువ బరువు ఉన్న వాటికి తమకు అంటగట్టారని ఆరోపించారు. నియోజకవర్గంలో మరో ఐదుగురు డీలర్లు ఇదే విధంగా ప్యాకెట్ల రూపంలో వచ్చిన సరకుల్లో కొంత భాగాన్ని బయటకు తీసి నల్లబజారుకు తరలించి విక్రయించి లాభపడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉచిత సరుకుల పంపిణీపై అధికారుల పూర్తి స్థాయి పర్యవేక్షణ లేకుండా పోయింది. అధికారులు గట్టి చర్యలు చేపట్టి ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సి ఉంది. ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద గోదాములో తక్కువగా వస్తున్న ప్యాకెట్ల విషయంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి అక్కడ జరిగే అక్రమాలకు బాధ్యులను గుర్తించి వారిపైన చర్యలు తీసుకోవాలని డీలర్లు కోరుతున్నారు.



ప్యాకెట్ల బరువును కాటా వేసి చూస్తున్న సీఎస్‌డీటీ రమేష్‌కుమార్, వీఆర్వో మహేష్



అధికారులు స్వాధీనం చేసుకొన్న కందిపప్పు, పచ్చిశనగ పప్పు ప్యాకెట్లు

గణతంత్ర పెరేడ్ కోసం స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంపికలు

నగరపాలకసంస్థ (గుంటూరు): ఈనెల 26తేదీన రాష్ట్ర స్థాయిలో నిర్వహించే గణతంత్ర దినోత్సవం వేడుకల్లో జిల్లా నుంచి పాల్గొనేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంపికలు గురువారం నిర్వహించారు. స్థానిక స్కౌట్స్ భవనం వద్ద ఏఎస్‌వో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ ఎంపికలు పూర్తి చేశారు. దీనిలో భాగంగా మార్చ్‌ఫాస్ట్, డ్రిల్‌ను నిర్వహించారు. ప్రతిభ చూపిన వారిలో స్కౌట్స్ విభాగంలో 16, గైడ్స్ విభాగంలో 12 మందిని ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. వారికి ఈ నెల 14 నుంచి 25వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఎంపికైన విద్యార్థులను డీఈవో గంగాభవాని ప్రత్యేకంగా అభినందించారు.

రాజధానిలో మరో రెండు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల ఏర్పాటుకు యోచన

తుళ్ళూరు: రాజధాని అమరావతిలో మరో రెండు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు ఏపీ సీఆర్‌డీఏ యోచిస్తోంది. ఇప్పటికే తుళ్ళూరు, మందడం, అనంతవరం గ్రామాల్లో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు ఏర్పాటయ్యాయి. వీటితోపాటు వెంకటపాలెం, రాయపూడి గ్రామాల్లో ఏర్పాటు చేసేందుకు గురువారం జిల్లా రిజిస్ట్రార్ తన సిబ్బందితో పరిశీలించారు. వెంకటపాలెంలో ఏర్పాటు చేసే కార్యాలయంలో కృష్ణాయపాలెం, వెంకటపాలెం రైతులకు, రాయపూడిలో ఏర్పాటుచేసే కార్యాలయంలో రాయపూడి, కొండంరాజుపాలెం, లింగాయపాలెం, ఉద్దండ్రాయునిపాలెం గ్రామ రైతులు సేవలు పొందే వెసులుబాటు ఉంటుందని రిజిస్ట్రార్ రామకృష్ణ తెలిపారు.

23వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

మల్లికార్జునపేట(గుంటూరు), న్యూస్‌టుడే: ఈనెల 6, 7 తేదీల్లో గుంటూరులోని గడ్డిపాటి కల్యాణ మండపంలో జరుగనున్న సీపీఎం 23వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 6న ఉదయం 10 గంటలకు సభ ప్రారంభమవుతుందన్నారు. పార్టీ సీనియర్ నాయకులు పోపూరి రామారావు జెండా ఆవిష్కరిస్తారన్నారు. సభల్లో రాష్ట్ర నాయకులు వి.కృష్ణయ్య, వై.వెంకటేశ్వరరావు, సీహెచ్.బాబూరావు, డి.రమాదేవి తదితరులు పాల్గొంటారని తెలిపారు.

అరుదైన శస్త్రచికిత్సతో క్యాన్సర్ గడ్డ తొలగింపు

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: ఒమేగా ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స ద్వారా కడుపులో ఉన్న క్యాన్సర్ గడ్డను తొలగించినట్లు సర్జికల్ ఆంకాలజిస్ట్ ఎం.జి.నాగకిశోర్ తెలిపారు. గుంటూరులోని ఒమేగా ఆసుపత్రిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగకిశోర్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా యుద్ధనపూడి గ్రామానికి చెందిన ఓ మహిళ(51) ఆయాసం, కడుపు ఉబ్బరం తదితర లక్షణాలతో తమ వైద్యశాలలో చేరిందని తెలిపారు. వైద్య పరీక్షలు నిర్వహించగా పెరిటోనియల్ ట్యూమర్ అని తేలిందన్నారు. ఈ గడ్డ పేగులకు వెనుక వైపు రక్త నాళాల మీదుగా ఉన్నట్లు గుర్తించామన్నారు. పేగులు, గర్భసంచి, మూత్రపిండాలు, మూత్రనాళాలు, యూరినరీ బ్లాడర్ మొదలైన అవయవాలు ఉబ్బి ఉన్నాయన్నారు. వాస్తవానికి రక్తనాళాలు, పేగులతో పాటు వివిధ అవయవాల మధ్య ఉన్న పెద్ద పరిమాణం(4.5 కేజీలు)లో ఉన్న గడ్డను తొలగించడం ఎంతో సంక్లిష్టమైందన్నారు. శస్త్రచికిత్స చేసే సమయంలో కదలికలకు ఏదైనా రక్తనాళం తెగితే అందుకు సంబంధించిన అవయవం దెబ్బతింటుందన్నారు. ఇలాంటి సమస్యలు ఎదురైనప్పుడు దీనిలో ప్రత్యేక నైపుణ్యం ఉన్న వైద్యులే సర్జరీ చేయగలరని తెలిపారు. గుంటూరులో ఇటువంటి శస్త్రచికిత్స తొలిసారి జరిగిందని తెలిపారు. నిపుణులైన వైద్యులే గాకుండా అత్యాధునిక వైద్య పరికరాలున్నందునే ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు.



(నిన్నటివి) కాకరకాయ-30, గోరుచిక్కుడు-30, టమాట-14, బెండకాయ-40, దోసకాయ-25, వంకాయ-40, సన్నవంకాయ-30, బంగాళాదుంప-18, దొండకాయ-20, పచ్చిమిర్చి-25, క్యాబేజీ-25, బీరకాయ-50, క్యారెట్-60, మునగకాయ-140(కేజీ), సొరకాయ(1)-20, పొట్లకాయ(1)-20.

చేపలు కిలో(రూ.లలో): మొయ్యిలు-330, బొచ్చులు-320, మోసులు-260, బంగారు తీగలు-170, కొరమేను-250

బాపట్ల

గ్యాస్ సమాచారం

హెచ్.పి.గ్యాస్, కర్లపాలెం	08643- 272645	(9666023456)	30-12-17
హెచ్.పి. గ్యాస్, బాపట్ల	08643-224145	(9666023456)	02-01-18
ఇండేన్‌గ్యాస్, బాపట్ల	08643-224737	(9848824365)	03-01-18
ఇండేన్‌గ్యాస్, పిట్టలవానిపాలెం	08643-258555	(9848824365)	31-12-17





ప్రదర్శన నిర్వహిస్తున్న విలియం బూత్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు

స్వచ్ఛతే ఆరోగ్యం

బాపట్ల, న్యూస్‌టుడే : ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుని వ్యక్తిగత శుభ్రత పాటించడంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విలియంబూత్ కళాశాల ప్రిన్సిపల్ విక్లీఫ్ అన్నారు. పచ్చదనం, పరిశుభ్రతపై విలియంబూత్ జూనియర్ కళాశాల, సరస్వతి స్మారక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, విద్యార్థులు పట్టణంలో గురువారం వేర్వేరుగా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వేదవతి మాట్లాడుతూ జన్మభూమి అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. స్వచ్ఛతతో ఆరోగ్య సమాజానికి పాటుపడాలని పేర్కొన్నారు. మొక్కలు నాటి పెంచి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ విజయకుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

యువకుని ఆత్మహత్య



జాన్సన్‌బాబు మృతదేహం

బాపట్ల, న్యూస్‌టుడే : బాపట్లలోని ఉప్పరపాలేనికి చెందిన యువకుడు కట్టుపల్లి జాన్సన్‌బాబు(32) ఇంట్లో పురుగుల మందు తాగి గురువారం ఆత్మహత్యాయత్నం చేశాడు. చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు అతడ్ని స్థానిక ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఆత్మహత్య చేసుకోవటానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

బాపట్ల నుంచి బస్సు సర్వీసుల వేళలు

హైదరాబాద్ (బీహెచ్‌సీఎల్)- రాత్రి 8, 10 గం.
హైదరాబాద్ (ఈసీఐఎల్) - రాత్రి 9 గం.
విజయవాడ- ఉదయం 6, 7.30గం, మధ్యాహ్నం 1 గం, సాయంత్రం 4.15 గం.



జి.ఎన్.పాలెంలో ఆకుకూరలు

పచ్చని సాగు.. ఆరోగ్యం బాగు

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే : పిట్టలవానిపాలెం మండలంలో ఇటీవల ఆకు, కూరగాయల సాగు గణనీయంగా పెరిగింది. రెండేళ్ల క్రితం 140 ఎకరాలకు పరిమితమైన సాగుపీ ఏడాదికి 300 ఎకరాలకు చేరింది. జి.ఎన్.పాలెం, ఖాజీపాలెం, అల్లూరు, పిట్టువారిపాలెం తదితర గ్రామాల్లో రైతులు ఎక్కువగా పండిస్తున్నారు. పంట కాలువలు, మెట్ట భూముల్లో వేశారు. అల్లూరు, జి.ఎన్.పాలెంలో గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకొని రసాయన రహిత కూరగాయలు సాగు చేస్తున్నారు.

తెలుగుదేశం పేదల ప్రభుత్వం : ఎమ్మెల్సీ

పెదగొల్లపాలెం(కర్లపాలెం) : తెదేపా ప్రభుత్వం బలహీన వర్గాల ప్రభుత్వమని.. పేదల సంక్షేమానికి నిరంతరం పాటు పడుతోందని శాసనమండలి సభ్యుడు అన్నం సతీష్ ప్రభాకర్ తెలిపారు. పెదగొల్లపాలెం గ్రామంలో గురువారం నిర్వహించిన ఐదో విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పెదగొల్లపాలెం గ్రామ పంచాయతీని దత్తత తీసుకొన్నానని, వచ్చే జన్మభూమి కార్యక్రమం నాటికి నూరుశాతం అభివృద్ధి చేస్తానని చెప్పారు. నక్కలవారిపాలెంకు చెందిన ఇద్దరు చిన్న పిల్లలకు పుట్టుకతో కళ్లు కనిపంచడం లేదని వారి తల్లిదండ్రులు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకురాగా ఆయన మఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని భరోసానిచ్చారు. అనంతరం నోడల్ అధికారి కె.వి.మోహనరావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి వెంకటసుబ్బయ్య మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచి మార్పు కనకరత్నం, తహశీల్దారు ఎన్‌వీ ప్రసాదు, మండల ప్రత్యేక అధికారి ఏవీఎస్ శాస్త్రి, జన్మభూమి కమిటీ సభ్యులు నక్కల వెంకటస్వామి, ఎంపీపీ మాడా వెంకటరత్నం, ఎంపీటీసీ సభ్యుడు పి.సుబ్బారావు, తెదేపా నాయకులు కోమటి సుదాకర్, పమిడి భాస్కరరావు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

దుండివారిపాలెంలో..

గ్రామాభివృద్ధి ప్రతి ఒక్కరి కర్తవ్యమని అని ఎంపీడీవో పులి శరత్‌బాబు అన్నారు. సర్పంచి మందపాటి ఎస్తేరమ్మ అధ్యక్షతన గురువారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. తెదేపా మండల అధ్యక్షుడు నక్కల వెంకటస్వామి, ఎంపీపీ మాడా వెంకటరత్నం, ఎంపీటీసీ సభ్యురాలు వెంకటేశ్వరమ్మ, ఎంఈవో మనోరంజని తదితరులు పాల్గొన్నారు.



బాపట్ల: వంటల పోటీల విజేతలకు బహుమతుల అందజేత

అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం...

బాపట్ల, న్యూస్‌టుడే : అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని 03, 15, 16, 26, 21 వార్డుల్లో జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. మూడో వార్డు రెల్లికాలనీలో నిర్వహించిన సభలో ఎమ్మెల్సీ పాల్గొని మాట్లాడారు. పురపాలక అధ్యక్షురాలు మల్లీశ్వరి, ఉపాధ్యక్షుడు రాంబాబు, కమిషనర్ వెంకటకృష్ణయ్య, డీఈ సీతారామారావు, టీపీవో రమణమూర్తి, తెదేపా పట్టణాధ్యక్షుడు దయాబాబు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు రామ్మోహనరావు, నాగేశ్వరరావు, రత్నకుమారి, రాజ్యలక్ష్మి, సుగుణ, హనుమంతరావు, నాయకులు ఆంద్రేయ, శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు.



పీవీపాలెం: రేషన్ కార్డు అందజేస్తున్న ఎంపీపీ వెంకటసులోచన

ప్రజల వద్దకే ప్రభుత్వం...

చెరువుజమ్ములపాలెం, నరసాయపాలెం, చుండూరుపల్లి(బాపట్ల): జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వం వచ్చి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు చేపడుతోందని ఎంపీపీ మానం విజేత అన్నారు. చెరువుజమ్ములపాలెం, నరసాయపాలెం, చుండూరుపల్లిలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నపిల్లలకు ఎంపీపీ విజేత, ఎంపీటీసీ సభ్యులు పంగులూరి కమల, దుంపల నాగమల్లేశ్వరి, సీడీపీవో గీతాంజలి సామూహికంగా అన్నప్రాసన, గర్భిణులకు సీమంతాలు జరిపారు. మహిళలకు వంట పోటీలు పెట్టి బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగురైతు జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు, ప్రత్యేకాధికారి రత్నావతి, తహశీల్దారు వల్లయ్య, ఎంపీడీవో సుబ్బారావు, ఎంఈవో నిరంజన్, సర్పంచులు నాగరాజు, సుబ్బరామయ్య, హల్లెలూయ, శివ, సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు నాగభూషణమ్మ, తెదేపా మండల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి..

అలకాపురం(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే : గ్రామాల్లో సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం చేపట్టిందని ఎంపీపీ బొలగాని వెంకట సులోచన అన్నారు. అలకాపురం, కొత్తపాలెం గ్రామాల్లో గురువారం నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు అధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన జరిపారు. తహశీల్దారు సుధారాణి, ఈవోపీఆర్డీ సుజాత, సర్పంచులు కమలమ్మ, పార్వతి, ఎంపీటీసీ సభ్యుడు సుందర్‌సింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



పీవీపాలెం: కొత్తపాలెంలో చిన్నారి అన్నప్రాసన కార్యక్రమంలో తహశీల్దారు సుధారాణి తదితరులు

బలహీన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేడ్కర్

మరుప్రోలువారిపాలెం(బాపట్ల), న్యూస్‌టుడే : సమాజంలో బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు బీఆర్ అంబేడ్కర్ అని డీఎస్పీ డి.గంగాధరం అన్నారు. మరుప్రోలువారిపాలెం గ్రామ పంచాయతీ దాసరిపాలెంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని డీఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేడ్కర్‌ను దళిత యువత స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత చదువులు చదివి సమాజం గర్వించే స్థాయికి ఎదగాలన్నారు. మద్యం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. వేగేశన ఫౌండేషన్ అధ్యక్షుడు, తెదేపా నేత నరేంద్రవర్మ మాట్లాడుతూ అంబేడ్కర్ ప్రపంచ మేధావి అని పేర్కొన్నారు. ఉన్నత చదువులు చదివి గొప్ప మేధావిగా ఎదిగి సమాజంలో వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసి సమసమాజ స్థాపనకు పాటుపడ్డారన్నారు. బహుజన కెరటాల వ్యవస్థాపకుడు పల్నాటి శ్రీరాములు మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా అంబేడ్కర్ కల్పించిన హక్కుల వల్లే బలహీనవర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతున్నారని పేర్కొన్నారు. అంటరానితన నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జి.చార్వాక మాట్లాడుతూ ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ఓటును అమ్ముకోకుండా ఐకమత్యంతో ఉండి బహుజన రాజ్యాధికారం కోసం ఉద్యమించడమే బాబాసాహెబ్‌కు అర్పించే నిజమైన నివాళి అని చెప్పారు. నాయకులు ఎంపీటీసీ సభ్యురాలు వరమ్మ, నాయకులు జోసఫ్, ఏలియా, ఏసుదాసు, శామ్యూల్, శంకరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న డీఎస్పీ గంగాధరం, చార్వాక

అయ్యప్ప ఆలయంలో మహా అన్నదానం



పూజలు చేస్తున్న సతీష్ ప్రభాకర్

కర్లపాలెం, న్యూస్‌టుడే : శ్రీధర్మశాస్త్ర స్వామి అయ్యప్ప ఆలయంలో గురువారం మహా అన్నదానం నిర్వహించారు. ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపారు. సుమారు 5 వేల మంది భక్తులు అన్నప్రసాదాలు స్వీకరించారు. తొలుత ఆలయంలో పడిపూజ చేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ అయ్యప్ప సేవా సంఘం కమిటీ సభ్యులు ఏటా అయ్యప్ప స్వాములకు దాతల సహకారంతో 40 రోజులపాటు సద్ది నిర్వహించడం అభినందనీయమన్నారు. అయ్యప్ప సేవా సంఘం అధ్యక్షుడు పి.ఆంజనేయరాజు, సభ్యులు వేణు, శ్రీనివాసరావు, సుబ్బారావు, గిరిరావు తదితరులు అన్నదానం పర్యవేక్షించారు.

బాపట్ల

రేషన్ దుకాణాల్లో ప్రత్యేక బృందాల తనిఖీలు

బాపట్ల, న్యూస్‌టుడే : రేషన్ దుకాణాల్లో చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీలో డీలర్లు అక్రమాలకు పాల్పడుతున్న నేపథ్యంలో గుంటూరు నుంచి పౌరసరఫరాల శాఖకు చెందిన ప్రత్యేక బృందాలు గురువారం రాత్రి బాపట్ల వచ్చి తనిఖీలు చేపట్టాయి. ఆరు రకాల సరకుల బరువు నిర్ణీత పరిమాణంలో ఉన్నాయా లేదా, పంపిణీ సక్రమంగా పంపిణీ చేస్తున్నారా లేదా అన్న కోణంలో విచారణ చేపట్టి రికార్డులు తనిఖీ చేసినట్లు తెలిసింది. ఈ దాడులతో రేషన్‌డీలర్లు అప్రమత్తమయ్యారు.

ఒక వ్యక్తి అభివృద్ధి చెందేందుకు మంచి స్నేహితుడు తోడ్పాటునిస్తాడు. ఈ విషయం అందరికీ తెలిసిందే. ఈ ఆలోచనతోనే ప్రతి కుటుంబానికి మంచి మిత్రుడు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భావించారు. తన ఆలోచనను ఆచరణలో పెడుతూ ప్రభుత్వం తరఫున సాధికార మిత్రలను ఎంపిక చేశారు. వీరి వల్ల 45 రకాలుగా ప్రజలు లబ్ధి పొందేలా అధికారులు ప్రణాళిక రూపొందించారు. ప్రతి కుటుంబం అభివృద్ధే లక్ష్యంగా కార్యక్రమాలు అమలు కానున్నాయి.

- న్యూస్‌టుడే, బాపట్ల పట్టణం



మిత్రులొస్తున్నారు..!

- ☛ 30 నుంచి 35 కుటుంబాలకు ఒక సాధికార మిత్ర
- ☛ ప్రతి కుటుంబం స్థితిగతులపై ఆరా
- ☛ అన్ని అంశాలపై ఎప్పటికప్పుడు ప్రభుతానికి నివేదిక

బాపట్ల మండలంలో 25 పంచాయతీలున్నాయి. వెలుగు ప్రాజెక్టు పరిధిలో మొత్తం 1575 గ్రామ సంఘాలు పని చేస్తున్నాయి. గ్రామాల్లో పది మంది ఒక బృందంగా ఏర్పడి ప్రభుత్వ రుణాలు పొందుతున్నారు. వారిలో చురుకైన 723 మందిని సాధికార మిత్రలుగా అధికారులు ఎంపిక చేశారు. వీరు చేయాల్సిన విధులపై ఇటీవల శిక్షణ పొంది జన్మభూమి సభల ద్వారా ప్రజలకు పరిచయమవుతున్నారు. ఒక్కో సాధికార మిత్ర 30 నుంచి 35 కుటుంబాలతో మిత్రత్వంగా వ్యవహరిస్తారు. మంచి మిత్రులుగా కుటుంబంలో స్థితిగతులపై ఆరా తీస్తారు. వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటారు. కాబట్టి ప్రతి కుటుంబం పరిస్థితులపై పూర్తి అవగాహన కలిగి ఉంటారు.

విధులు ఇవీ..

☛ కుటుంబంలో ఎంతమంది ఉన్నారు.. అందరూ విద్యావంతులా కాదా..? ఉద్యోగాలు ఎంతమంది చేస్తున్నారు. మిగతావారికి ఏ విధంగా ప్రభుత్వ సాయం అవసరం అనే అంశాలపై ఆరా

☛ బ్యాంకు రుణాల సద్వినియోగం ఎలా ఉంది... రుణం మొత్తంతో ఎలా అభివృద్ధి చెందుతున్నారో పరిశీలన

☛ ఇంకా అభివృద్ధి చెందేందుకు ఎలాంటి ప్రోత్సాహం అందించాలి. ఇలా ఆర్థిక, విద్య, వైద్యం, కుటుంబ నేపథ్యం తదితర అంశాలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదిక ఇస్తారు.

సభ్యురాలినే ఎంపిక చేశాం



గ్రూపుల్లో ఉన్న సభ్యులనే మిత్రలుగా ఎంపిక చేశాం. గ్రూపులో ఆమెతో పాటు మరో తొమ్మిది కుటుంబాల స్థితిపై అవగాహన ఉంటుంది. అదనంగా వారి ప్రాంతాల్లో ఉన్న మరో రెండు సంఘాలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ అన్ని విషయాలు గమనించగలరు. స్మార్ట్ ఫోన్ ఉన్న వారినే ఎంపిక చేశాం. ఒక యాప్‌ను వారి ఫోన్‌లోనే డౌన్‌లోడ్ చేస్తున్నాం. వివరాలను నేరుగా ఆన్‌లైన్‌లో పొందపరుస్తారు.

- ఇనగంటి లక్ష్మి, ఏపీఎం, బాపట్ల

అవకాశం అందిపుచ్చుకుంటాం



మండలంలో ఉన్న గ్రూపులు ఇప్పటి వరకు రుణాలు తీసుకోవడం చెల్లించడంలో ఎంతో బాధ్యతగా ఉన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశం అందిపుచ్చుకుంటాం. మంచి మిత్రలుగా సాధికార మిత్రలను ప్రభుత్వం తీర్చిదిద్దుతోంది. వారి సూచనలతో కుటుంబాభివృద్ధి సాధిస్తాం.

- నక్కా మేరిమ్మ, మండల సమాఖ్య అధ్యక్షురాలు

ఉమ్మడి కుటుంబాల తరహాలో..



ఈ విధానంలో ఉమ్మడి కుటుంబంగా వ్యవహరించాల్సి ఉంటుంది. సమస్యలను మా కుటుంబంలో సమస్యగా గుర్తించి పరిష్కారం దిశగా పనిచేయాల్సి ఉంది. ప్రభుత్వం ఇప్పటికే 45 రకాల పథకాలు అమలు చేస్తూ అండగా ఉంది. వాటి ఫలాలు అందరికీ అందేలా అవగాహన కల్పించడమే నా బాధ్యత.

- పీటా ధనలక్ష్మి, సాధికార మిత్ర, నందిరాజుతోట

నిపుణులకు మెండుగా ఉపాధి అవకాశాలు



మాట్లాడుతున్న వెంకటనరసింహ

బాపట్ల, న్యూస్‌టుడే : ఉద్యోగ నైపుణ్యాలు బాగా ఉండి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఉన్న ఇంజినీరింగ్ పట్టభద్రులకే ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉపాధి అవకాశాలు బాగా లభిస్తున్నాయని ఉపాధి కల్పన విభాగం నిపుణులు, ఆచార్యులు డాక్టర్ వెంకట నరసింహ ఇంకొల్లు అన్నారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో ఈసీఈ, సీఎస్‌ఈ విభాగాల ఆధ్వర్యంలో సాంకేతిక విద్య, ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు అనే అంశంపై అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ, విదేశాల్లో ఇంజినీరింగ్ రంగంలో వస్తున్న కొత్త తరహా కోర్సులు, పరిశ్రమల్లో వినియోగిస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానం, విద్యా విధానాలు, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. పరిశోధన నైపుణ్యాలు పెంచుకోవాలని పేర్కొన్నారు. పరిశోధనల్లో రాణించేవారికి గొప్ప అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. ఈసీఈ, సీఎస్‌ఈ విభాగాధిపతులు ఆచార్య బి.చంద్రమోహన్, ఆచార్య ఎస్కే నజీర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

11న రుణమేళాకు సిద్ధంగా ఉండాలి



ప్రసంగిస్తున్న ఎంపీడీవో పులి శరత్‌బాబు

కర్లపాలెం, న్యూస్‌టుడే : ఈ నెల 11న జరిగే రుణమేళాకు బ్యాంకర్లు సిద్ధంగా ఉండాలని ఎంపీడీవో పులి శరత్‌బాబు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి ఏవీఎస్ శాస్త్రి ఆధ్వర్యంలో మండల స్థాయి బ్యాంకర్ల సమావేశం గురువారం ఏర్పాటు చేశారు. శాస్త్రి మాట్లాడుతూ మండలంలోని లబ్ధిదారులకు బ్యాంకర్లు సహకరించి ఈ నెల 11న గ్రౌండింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. అందుకు బ్యాంకర్లు సుముఖత వ్యక్తం చేశారు. సమావేశంలో తహశీల్దారు నూనె వెంకటప్రసాదు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

'అసత్య ప్రచారం వద్దు'



మాట్లాడుతున్న ఉద్యోగ సంఘం అధ్యక్షుడు నిరంజన్‌కుమార్, కార్యదర్శి బాబు తదితరులు

బాపట్ల, న్యూస్‌టుడే : ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలో కళాశాలలు, పరిశోధనా కేంద్రాలు, వ్యవసాయ క్షేత్రాల్లో టైమ్ స్కేల్ ఉద్యోగులుగా పని చేస్తున్న వారికి హెచ్‌ఆర్‌ఏ వచ్చేలా సహకరించానని విశ్వవిద్యాలయ బోధనేతర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కె.వెంకటేశ్వరరావు ప్రచారం చేసుకోవటాన్ని ఖండిస్తున్నట్లు ఉద్యోగులు, కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.నిరంజ్‌కుమార్ అన్నారు. ఏజీ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వరరావు కరపత్రాలు ముద్రించి ఉద్యోగులకు హెచ్‌ఆర్‌ఏ రావటానికి తన కృషే కారణమని అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఉద్యోగులు, కార్మికులు ఎంతో కష్టపడి 15 రోజుల పాటు ధర్నా, ఆందోళనలు చేసి హెచ్‌ఆర్‌ఏ సాధించుకున్నారని స్పష్టం చేశారు. సమావేశంలో ఆంగ్రూ ఉద్యోగులు, కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి సీహెచ్‌బాబు, నాయకులు పాల్గొన్నారు.

వైద్యశాల నిర్మాణానికి రూ.27.50 లక్షలు



సంగుపాలెం(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే : సంగుపాలెం గ్రామీణ పశువైద్యశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. పైకప్పు బీటలు వారి పెచ్చులు పడుతున్నాయి. ఎప్పుడు ఎలాంటి ప్రమాదానికి గురి కావాల్సి వస్తుందోనని సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. కొత్త భవనం నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ 'ఈనాడు' మినీలో కథనాలు ప్రచురితమయ్యాయి. గ్రామంలోని రైతులు కూడా ఎమ్మెల్సీ సతీష్ ప్రభాకర్‌కు సమస్య విన్నవించాచరు. ఎట్టకేలకు వైద్యశాల పునర్నిర్మాణానికి నాబార్డు నిధులు రూ.27.50 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్సీ గురువారం స్థానిక తెదేపా నాయకులకు తెలిపారు.

6న శ్రీనివాస కల్యాణోత్సవం



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కన్వీనర్ శ్రీనివాస్, సహ కన్వీనర్ సత్యనారాయణ

బాపట్ల, న్యూస్‌టుడే : తితిదే, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మండల పరిధిలో రామనగర్‌లో ఈ నెల 6న వేదపండితుల వేద మంత్రోచ్ఛారణల నడుమ శ్రీనివాస కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు సమరసత సేవా ఫౌండేషన్ కన్వీనర్ శ్రీనివాసుల శ్రీనివాస్ తెలిపారు. బాపట్లలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తొలుత 6న మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు నగర సంకీర్తన, అనంతరం భజన బృందాల ప్రదర్శన, కోలాటం, అన్నమయ్య సంకీర్తనలు, హరికథా కార్యక్రమాల ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు వివరించారు. రాత్రి 6 గంటల నుంచి 8 గంటల వరకు శ్రీనివాస కల్యాణం అనంతర సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటుందన్నారు. ఉత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీనివాసుని కృపకు పాత్రులు కావాలని కోరారు. అనంతరం కల్యాణోత్సవ కరపత్రాలు, గోడపత్రికలు ఆవిష్కరించారు. ఫౌండేషన్ నాయకులు నరసింహారావు, వెంకటేశ్వరరెడ్డి, వెంకటేశ్వర్లు, సీఆర్ సుకుమారన్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ చిన్నారికి సాయం



చిన్నారి ఎలేష్‌కు ఆర్థిక సాయం చేస్తున్న సర్పంచి నాగరాజు, తహశీల్దారు వల్లయ్య

నరసాయపాలెం(బాపట్ల), న్యూస్‌టుడే : నరసాయపాలెం ఎస్సీ కాలనీకి చెందిన ఐదేళ్ల చిన్నారి పానుగంటి ఎలేష్ తల్లిదండ్రులు ఏడాది క్రితం అనారోగ్యంతో మృతిచెందారు. చిన్నారి పోషణ భారం 90 ఏళ్ల ముని నాయనమ్మ వామనగుంట సుబ్బులమ్మపై పడింది. వృద్ధురాలు కదలేని స్థితిలో ఉన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఎలేష్‌కు ఆహారం అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో నరసాయపాలెంలో గురువారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో చిన్నారి దీనస్థితి తెలుసుకొన్న తహశీల్దారు వల్లయ్య, సర్పంచి నాగరాజు మానవతా హృదయంతో స్పందించి దాతల సహకారంతో రూ.30 వేల ఆర్థిక సాయం చేశారు. ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ స్పందించి రూ.5వేలు అందజేశారు. సర్పంచి మాట్లాడుతూ ఎలేష్ చదువుకు అయ్యే ఖర్చు తాను భరిస్తానని, బాలుడిని దత్తత తీసుకుని సంరక్షణ బాధ్యతలు చేపడతానని ప్రకటించి తన దాతృత్వం చాటారు.

సవరణ

[illegible]

చిలకలూరిపేట

సందడిగా ముగ్గుల పోటీలు

కోమటినేనివారిపాలెం(చిలకలూరిపేట గ్రామీణ) న్యూస్‌టుడే: మండలంలోని కోమటినేనివారిపాలెం ఎస్వీఆర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో జన్మభూమి కార్యక్రమాల్లో భాగంగా గురువారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన సీహెచ్. శిరీష, శివనిర్మల, వై. శిరీష, ఎం. స్రవంతిలకు జడ్పీటీసీ సభ్యురాలు రాయిపూడి సుజ్ఞానమ్మ బహుమతులు అందజేశారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు చంద్రన్న విద్యాజ్యోతి పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సాంబానాయక్, ఉపాధ్యాయులు పరిమి పద్మారావు పాల్గొన్నారు.



విద్యార్థులు వేసిన ముగ్గులు

రాష్ట్ర పోటీలకు సాతులూరు విద్యార్థి



లక్ష్మణ్

సాతులూరు (నాదెండ్ల), న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు నాదెండ్ల మండలం సాతులూరు జిల్లా పరిషత్తు పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు వ్యాయమ ఉపాధ్యాయిని అంజమ్మ తెలిపారు. బేస్‌బాల్ గుంటూరు జిల్లా జట్టుకి పదో తరగతి విద్యార్థి ఆర్‌వీఎస్ లక్ష్మణ్‌ని జిల్లా అధికారులు ఎంపిక చేశారని చెప్పారు. ఈనెల 16 నుంచి 18 వరకు కాకినాడలో నిర్వహించనున్న పోటీల్లో పాల్గొంటాడని పేర్కొన్నారు. క్రీడాకారుడిని ప్రధానోపాధ్యాయిని ప్రసాదిని, ఉపాధ్యాయులు గురువారం అభినందించారు.

చినయలమందయ్యకు నివాళి



చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న మర్రి రాజశేఖర్, నాయకులు

యడ్లపాడు, న్యూస్‌టుడే: వైకాపా రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆలోకం చినయలమందయ్య సంస్మరణ సభ గురువారం మండలంలోని లింగారావుపాలెంలో నిర్వహించారు. వైకాపా రాష్ట్ర కార్యదర్శి మర్రి రాజశేఖర్, మురికిపూడి సహకార బ్యాంకు అధ్యక్షుడు సోమేపల్లి వెంకటసుబ్బయ్య, తోకల కోటేశ్వరరావు తదితరులు సంతాప సభలో చిలయలమందయ్యకు నివాళి అర్పించారు. నాయకులు కల్లూరి విజయ్‌కుమార్, రాచమంటి చింతారావు, ఎంబీటీ సుభానీ తదితరులు కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలిపారు.

దాతల సాయంతో బోరు ఏర్పాటు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని చీరాల రోడ్డులోని బాపూజీ వృద్ధాశ్రమంలోని ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం బోరును ప్రారంభించారు. నాగభైరు బాలకృష్ణ, బోడావుల సుమంత్, మాచవరపు పద్మిని, కాలేషా, గట్టు సరోజినిల ఆర్థిక సహకారంతో వృద్ధుల సౌకర్యార్థం బోరును వేయించారు.

పేద విద్యార్థులకు ఆసరాగా నిలిచే వసతి గృహాలంటే అందరికీ చిన్నచూపు.. ఎక్కడిబడితే అక్కడ చెత్త ఉంటుంది.. మరుగుదొడ్లు బాగుండవు.. భోజనం అసలు తినలేం.. ఈ అపోహలు దూరం చేస్తూ చిలకలూరిపేట అంబేడ్కర్ కాలనీ సాంఘిక సంక్షేమ వసతి గృహం ఆదర్శంగా నిలుస్తోంది.. మంచి క్రమశిక్షణ.. నూతన విషయాలు తెలుసుకోవాలనే ఆసక్తి .. ఏదైనా సాధించగలమన్న ఆత్మవిశ్వాసం.. పెంపొందించేలా ఇక్కడి విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు. చదువుతో పాటు ఒక ప్రణాళికాబద్ధమైన ఆలోచనలను రేకెత్తించి దానికి అనుగుణంగా భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. ఆ వసతి గృహం ప్రత్యేకతలు ఏంటో తెలుసుకుందామా..

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే

సం‘క్షేమం’

స్వచ్ఛతకు పెద్దపీట ★ ఆదర్శంగా పట్టణ వసతిగృహం



పచ్చదనంతో వసతిగృహం



ఇటీవల పేట పర్యటనలో వసతిగృహ విద్యార్థులతో ముచ్చటిస్తున్న జయప్రకాష్‌నారాయణ్

వసతి గృహంలో విద్యార్థులు ఎవరి పని వారు చేసుకోవాలనే గాంధీసూక్తిని తూచా తప్పకుండా పాటిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 15 నిమిషాలు వసతిగృహంలో స్వచ్ఛ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఇది వారికి వ్యాయామంగా కూడా ఉపయోగపడుతుంది. అనంతరం 30 నిమిషాలు యోగా సాధన కూడా చేస్తున్నారు. చదువుతో పాటు సమాజంపై అవగాహన పెంపొందించే కార్యక్రమాలను వసతిగృహంలో నిర్వహిస్తున్నారు. పలువురి ప్రముఖులను వసతిగృహానికి ఆహ్వానించి వారు జీవితంలో ప్రణాళికాబద్ధంగా ఎదిగిన విధానం, సమస్యలు వచ్చిన సమయంలో ధైర్యంగా ఎదుర్కొనే స్వభావం తదితర విషయాల గురించి విద్యార్థులకు తెలియజేసి, వారిలో మంచిస్ఫూర్తిని నింపుతున్నారు. వసతి గృహం అంటే తినడం, చదువుకోవడమే కాకుండా సమాజంలో ఎలా మెలగాలి? ఏ విధమైన దారిని ఎంచుకుంటే మనం జీవితంలో స్థిరత్వాన్ని సాధించగలమనే విషయాలను కూడా విద్యార్థులకు అవగాహన కలిగిస్తున్నారు. ఇటీవల లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జయప్రకాష్ నారాయణ కూడా వసతిగృహానికి వచ్చి విద్యార్థులతో ముచ్చటించి. వసతిగృహ నిర్వాహకులు, విద్యార్థులను అభినందించారు కూడా.

లక్ష్యం సాధించేలా ప్రతిజ్ఞ

వసతి గృహాల్లో విద్య అంటే తల్లిదండ్రులు ఆలోచన చేయకుండా ధైర్యంగా పంపించే విధంగా విద్యార్థుల్లో మార్పును తీసుకువస్తున్నారు. ప్రతి రోజు కూడా విద్యార్థులకు ఎంచుకున్న లక్ష్యాలను గుర్తు చేసేలా వసతి గృహంలో భారీఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. వసతిగృహ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్నారు. పదో తరగతి విద్యార్థులకు పాఠశాలలో చెప్పిన పాఠాలతో పాటు వసతి గృహంలో కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఉదయం తెల్లవారుజామున 5 నుంచి 8 గంటల వరకు ప్రత్యేక తరగతులు, సాయంత్రం 5 నుంచి రాత్రి 8 వరకు కూడా విద్యార్థులను ట్యూటర్స్ చదివిస్తున్నారు. దీంతోపాటు పది విద్యార్థులకు ప్రతిరోజు కూడా క్రమం తప్పకుండా పాఠ్యాంశాల్లో పరీక్షలు పెడుతున్నారు. విద్యార్థుల్లో తక్కువ మార్కులు వచ్చిన పాఠ్యాంశానికి సంబంధించి ప్రత్యేక శ్రద్ధ చూపి నిపుణులైన ఉపాధ్యాయులతో శిక్షణ కూడా ఇప్పిస్తున్నారు. గత విద్యా సంవత్సరంలో ఈ వసతి గృహం నుంచి వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా 27 మంది ఎ-గ్రేడ్ సాధించారు. కళాశాల విద్యకు 8 మంది కూడా ఎంపికయ్యారు. జిల్లాలో 45 వసతి గృహాలు ఉండగా వసతిగృహంలో ఉత్తీర్ణత, ఉచిత విద్యకు ఎంపికైన విద్యార్థుల ఈ వసతిగృహం నుంచే ఎక్కువ మంది ఉన్నారు. ఇలా అన్ని విషయాల్లో కూడా చిలకలూరిపేట ఎస్సీ వసతిగృహం విద్యార్థులు ప్రతిభ చూపుతున్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఎక్కువ మంది విద్యార్థులు 10 గ్రేడ్ పాయింట్లు సాధించాలనే పాఠశాలతో పాటు వసతిగృహంలో కూడా ప్రత్యక శ్రద్ధ చూపుతున్నారు.

ఆహ్లాదకరమైన వాతావరణం

వసతి గృహంలో అడుగుపెట్టగానే పచ్చదనం కనువిందు చేస్తుంది. శాస్త్రవేత్తలు కనిపెట్టిన విషయాలను విద్యార్థులు తరచూ మననం చేసుకునేలా భవనంపైన శాస్త్రవేత్తల బొమ్మలను అమర్చారు. దీంతో పాటు కూరగాయలు మొక్కలు, పూలమొక్కలు పండ్ల మొక్కలు విద్యార్థులను బాధ్యులుగా చేస్తూ పెంచుతున్నారు. ఆవరణ మొత్తం శుభ్రం ఉంచుకుని స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇస్తున్నారు. వసతిగృహం పరిశీలనకు వచ్చిన అధికారులు ఎవరైనా సరే నిర్వహిస్తున్న తీరును అభినందిస్తున్నారు. మిగతా వసతి గృహాలకు ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దుతున్నారు.

పరిపూర్ణమైన విజ్ఞానం అందించేలా కృషి



వసతిగృహంలో ఉంటూ చదువుకునే విద్యార్థి సామాజిక జ్ఞానం కూడా పొందాలి. అప్పుడే జీవితంలో త్వరగా స్థిరపడలగడు. ఆ దిశగా విద్యార్థులకు మంచి లక్షణాలు, మంచి ఆహారపు అలవాట్లపై అవగాహన కలిగిస్తున్నాం. వసతిగృహంలో చదువుకునే విద్యార్థి సాధ్యమైనంత మేర పరిపూర్ణమైన విజ్ఞాన్ని అందించేలా కృషి చేస్తున్నాం. దూర ప్రాంతాల నుంచి వచ్చిన పేద విద్యార్థులకు దాతల సహకారంతో కూడా ఉండటంతో వారికి కావాల్సిన సౌకర్యాలను సమకూర్చగలుగుతున్నాం. **– కోట రాజాబాబు, ఎస్సీ వసతిగృహ వార్డెన్**

చెంబుకి సమాధి.. స్వచ్ఛతకు జై

నాదెండ్ల, న్యూస్‌టుడే: స్వచ్ఛతకు ప్రాధాన్యం కల్పించడంతో పాటు బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా మార్చాలని ముఖ్యమంత్రి నారా చంద్రబానాయుడు ఇచ్చిన సందేశంతో పంచాయతీల్లో చైతన్యం ఉప్పొంగింది. సామాజిక దురాచారంగా వస్తున్న బహిరంగ మలవిసర్జన ప్రక్రియకు స్వస్తి చెప్పడంతో పాటు బహిర్భూమికి చెంబుతో వెళ్లే సంప్రదాయం మానుకోవాలని అధికారులు సూచించారు. చెంబుకి పాడి కట్టి అంత్యక్రియలు నిర్వహించారు. పాడిపైన చెంబుని ఉంచి గ్రామంలో ప్రదర్శన చేశారు. శ్మశానంలో పాతిపెట్టారు. ప్రతిఒక్కరూ మరుగుదొడ్లు వినియోగించాలని నినాదాలు చేశారు. గణపవరంలో సీఆర్ కళాశాల విద్యార్థులు, పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛతపై చైతన్య ప్రదర్శనను నిర్వహించారు. తూబాడు, కనపర్రుతో పాటు మిగతా అన్నీ పంచాయతీల్లో చెంబుకి శవ యాత్రను నిర్వహించారు



కనపర్రులో ప్రదర్శన చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



గణపవరంలో చెంబుకు అంతిమయాత్ర



చిలకలూరిపేట పట్టణంలో విద్యార్థుల ప్రదర్శన

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: ప్రస్తుతం పట్టణంలో జరుగుతున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా బహిరంగ మల విసర్జన చేయరాదని(ఓడీఎఫ్) ర్యాలీని నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు చేసింది. దీనిలో భాగంగా రెండో వార్డులోని పురపాలకసంఘ మర్రి చెన్నారెడ్డి పురపాలక సంఘ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. పాఠశాల పరిసర ప్రాంతాల్లో విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. నాగమణి, ఉపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు, కొరివి అనిల్‌కుమార్, సుధ, పఠాన్‌జాన్, బాష, మీరాబీ పాల్గొన్నారు.

చిలకలూరిపేట

అనాథ పాఠశాలకు వితరణ

మైనంపాడు (నాదెండ్ల): మండల పరిధిలోని మైనంపాడులో ఉన్న నైస్ అనాథ పాఠశాలకు బెంగళూరు ఫార్మా కంపెనీ ఉద్యోగి కట్టా రామకృష్ణ రూ. 25వేలు అందించినట్లు ప్రధానాచార్యులు శ్రీదేవి గురువారం తెలిపారు. అతని కుమారుని మొదటి పుట్టిన రోజుని పురస్కరించుకొని ఈ సాయాన్ని అందించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో బాధ్యుడు మార్కండేయులు, డైరెక్టరు ఆంజనేయులు పాల్గొన్నారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందే!

జన్మభూమి సభలో ఆర్డీవో రవీందర్

మద్దిరాల, గోపాళంవారిపాలెం(చిలకలూరిపేట గ్రామీణ) న్యూస్‌టుడే: పరిశుభ్రతకు ప్రతిఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాల్సిందేనని నరసరావుపేట ఆర్డీవో జి. రవీంద్ర అన్నారు. మండలంలోని మద్దిరాల, గోపాళంవారిపాలెం గ్రామాల్లో గురువారం జరిగిన జన్మభూమి మాఊరు గ్రామసభల్లో ఆర్డీవో పాల్గొన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల్లో వచ్చిన సమస్యల అర్జీలను అక్కడికక్కడే 50 శాతం వరకు పరిష్కరించారు. మిగిలినవి త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచులు మాలెంపాటి త్రిపురాంబ, గోరంట్ల లీలావతి, ఎంపీపీ యలగాల సాంబయ్య, ఎంపీటీసీ సభ్యులు కేతినేని ఆశారాణి, పిడతల అన్నమ్మ, సొసైటీ అధ్యక్షులు చిన్నం రవికుమార్, తహశీల్దార్ పీసీహెచ్ వెంకయ్య, ఎంపీడీవో వసంతలక్ష్మి పాల్గొన్నారు.

చిలకలూరిపేట పట్టణం: జన్మభూమి కార్యక్రమం ద్వారా అధికారులు ప్రజల ముందుకు వస్తున్నారని దీనిని సద్వినియోగం చేసుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని పురపాలకసంఘ కమిషనర్ నామా కనకారావు పేర్కొన్నారు. పట్టణంలో గురవారం 10, 11, 12 వార్డుల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలు జరిగాయి. అనంతరం ఆయా వార్డుల్లో అర్హులైన వారికి రేషన్‌కార్డులు, చంద్రన్న కానుక, పింఛన్లు అందజేశారు. వార్డు సభల్లో నియోజకవర్గ జన్మభూమి ప్రత్యేకాధికారిణి హేమముని వెంకటప్ప, జిల్లా నోడల్ అధికారి శారదాదేవి పాల్గొన్నారు


ప్రతిజ్ఞ చేస్తున్న ఆర్డీవో రవీందర్, తహశీల్దార్ వెంకయ్య

తూబాడు, కనపర్రు(నాదెండ్ల),: నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ఆర్థికాభివృద్ధి చేకూరుతోందని, అర్హులైన ప్రతిఒక్కరూ లబ్ధి పొందేలా సాధికారమిత్రలు కృషి చేస్తారని మండల ప్రత్యేకాధికారి సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని కనపర్రు, తూబాడు పంచాయతీల్లో 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమం గురువారం జరిగింది. తహశీల్దారు శిరీష, ఎంపీడీవో కాశయ్య సామూహిక అక్షరాభ్యాసం, సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో సర్పంచి కుంభా సాంబయ్య, ఉప సర్పంచి నాతాని సీతారామయ్య, ఎంపీటీసీ సభ్యుడు నాగోతు సుందరరాజు, నాయకులు చింతలపూడి వెంకయ్య చౌదరి, వజ్జా సింగయ్య, వెంకటేశ్వర్లు, జయప్రసాదు, రాఘవయ్య, చిన్నయ్య పాల్గొన్నారు.

సందెపూడి, తుర్లపాడు(యడ్లపాడు): మరుగుదొడ్ల నిర్మాణంతో సమాజంలోని మహిళల ఆత్మగౌరవం పెరిగిందని, పారిశుద్ధ్యం మెరుగుపడిందని ఎంపీపీ పిల్లి స్టీఫెన్ కరుణాకర్ అన్నారు. మండలంలోని సందెపూడి, తుర్లపాడు గ్రామాల్లో గురువారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వచ్ఛభారత్, వ్యక్తిగత మరుగుదొడ్లు వంటి వివిధ కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ముందుగా లూయిస్ బ్రెయిలి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సందెపూడి జడ్పీ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు చంద్రన్న విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్ అందించారు. తహశీల్దార్ రాగి రామాంజనేయులు, ఎంపీడీవో స్వరూపరాణి, ఎంఈవో పిల్లి డేవిడ్‌రత్నం, జడ్పీటీసీ సభ్యుడు కామినేని సాయిబాబు, తుర్లపాడు సర్పంచి పోలినేని వీరయ్య, సందెపూడి సర్పంచి సింగు కోటేశ్వరరావు, తెదేపా నాయకులు ముద్దన నాగేశ్వరరావు, మద్దినీటి రామకృష్ణ, మద్దినీటి పూర్ణయ్య, సుబ్బనారాయణ, పుల్లగూర భక్తవత్సలరావు పాల్గొన్నారు.


చిలకలూరిపేటలో సంక్రాంతి కానుక అందజేస్తూ..


యడ్లపాడులో సైన్సు ప్రదర్శన

జన్మభూమిలో సమస్యల నివేదన


అధికారులకు వినతులు అందజేస్తున్న కనపర్రు గ్రామస్థులు

నాదెండ్ల, న్యూస్‌టుడే: నాదెండ్ల మండల పరిధిలోని కనపర్రు, తూబాడు పంచాయతీలల్లో గురువారం జరిగిన 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమానికి ప్రజలు తమ వినతులను అందజేశారు.

★ ట్రాన్స్‌ఫార్మర్ నిప్పులు కక్కుతూ ఇబ్బందిగా మారిందని, పిల్లలు, పశువులు విద్యుదాఘాతానికి గురయ్యే అవకాశం ఉందని దీన్ని సత్వరమే పరిష్కరించాలని తూబాడు గ్రామస్థులు కోరారు.

★ తూబాడు ఎస్సీ కాలనీలో చేతి పంపు పనిచేయడం లేదని నీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు విన్నవించారు.

మహిళల సంరక్షణ సామాజిక బాధ్యత

పోతవరం(చిలకలూరిపేట గ్రామీణ) న్యూస్‌టుడే: బాలికల, మహిళలల సంరక్షణ ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా చూడాలని ల్యాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్‌పాల్ అన్నారు. మండలంలోని పోతవరం కస్తూర్బా విద్యాలయంలో మై బాయిసెస్ ఫౌండేషన్ సహకారంతో ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం సురక్షిత గ్రామజ్యోతి అవగాహన సదస్సు నిర్వహించారు. సంస్థ సమన్వయకర్త కె. వెంకటేశ్వరరావు సురక్షిత గ్రామజ్యోతి పుస్తకాలను విద్యార్థినులకు, తల్లిదండ్రులకు, గ్రామస్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ బి.కళ్యాణి, ఉపాధ్యాయినులు ఆదిలక్ష్మి, రాజేశ్వరీ, జైనాబీ తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళన కరపత్రాల ఆవిష్కరణ


కరప్రతం విడుదల చేస్తున్న దృశ్యం

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: నియోజకవర్గ స్థాయిలో ఈనెల 7న ప్రత్తిపాటి గార్డెన్స్‌లో జరుగుతున్న విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళన కరపత్ర ఆవిష్కరణ గురువారం చేశారు. మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ తేళ్ళ సుబ్బారావు చేతుల మీదుగా కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు పూసపాటి బాలాజీ, నాయకులు మేడూరి వాసుదేవరావు, ఉండవల్లి శ్రీనివాసరావు, సిద్దు వీరభద్రాచారి, దండమూడి పిచ్చమ్మచారి, నెల్లూరి రాఘవాచారి, రావూరి శరత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ


కళ్లజోళ్లు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక బీఆర్‌జీజీ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఎల్‌వీ ప్రసాద్ కంటి వైద్యశాల సిబ్బంది గురువారం విద్యార్థులకు కళ్లజోళ్లను ఉచితంగా అందజేశారు. పాఠశాలలో చదువుకుంటున్న 6 నుంచి 10వ తరగతి విద్యార్థులు 450 మందిని గత డిసెంబర్‌లో వైద్య సిబ్బంది పరీక్షించారు. వారిలో 24 మందికి నేత్ర సమస్యలున్నట్లు గుర్తించి వారికి కళ్లజోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు జి. సాంబశివరావు మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉచిత పరీక్షలు చేయడంతో పాటు కళ్లజోళ్లను కూడా అందించడం అభినందనీయమన్నారు.

హమ్మయ్యా.. బొమ్మ కనిపించింది!


టీవీలో సీఎం ప్రసంగాన్ని వీక్షిస్తున్న అధికారులు

స్పందనకు వందనం

కనపర్రు(నాదెండ్ల), న్యూస్‌టుడే : 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సందేశాన్ని ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు అధికారులు ఎట్టకేలకు సఫలీకృతులయ్యారు. వరుసగా రెండు రోజుల పాటు సాంకేతిక సమస్య, తెర ఏర్పాటులో చోటుచేసుకున్న లోపాల కారణంగా ప్రసారానికి ఆటంకం ఏర్పడటంపై 'ఈనాడు'లో ప్రచురితమైన వార్త కథనానికి తహశీల్దారు శిరీష స్పందించారు. మండల పరిధిలోని కనపర్రులో మూడో రోజు టెలివిజన్‌తో పాటు సీసీ కేబుల్ కనెక్షన్ ద్వారా సీఎం ప్రసంగం ప్రసారం చేయించారు. శ్రీకాకుళం జిల్లా నుంచి సీఎం చేసిన ప్రసంగాన్ని అధికారులు, ప్రజలు ఆసక్తిగా వీక్షించారు.

గురజాల

చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ

గుత్తికొండ (పిడుగురాళ్ల గ్రామీణ), న్యూస్‌టుడే : సంక్రాంతి పండుగ పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అందించే చంద్రన్న సంక్రాంతి కానుకను మండల పరిధిలోని గుత్తికొండలో గురువారం పంపిణీ చేశారు. మాజీ సర్పంచి శివన్నారాయణ, ఎంపీటీసీ సభ్యులు దరియాబీ, సుభానీ లబ్ధిదారులకు సరకులు అందజేశారు.

బాధిత కుటుంబానికి కాసు పరామర్శ

జానపాడు (పిడుగురాళ్ల గ్రామీణ), న్యూస్‌టుడే : మండల పరిధిలోని జానపాడులో రాగిడి బాబు కుమారుడు శ్రీనివాసరావు ఇటీవల మృతి చెందారు. గురజాల వైకాపా సమన్వయకర్త కాసు మహేష్‌రెడ్డి గురువారం బాబును కలసి పరామర్శించారు. ఆయన వెంట వైకాపా మండల కన్వీనర్ పిచ్చిరెడ్డి, నేత బుడే ఉన్నారు.

అందరికీ.. ఆరోగ్యం

విజయవంతంగా 'జన్మభూమి- మాఊరు'

వ్యక్తిగత పరిశుభ్రతపై చర్చ


గంగిరెడ్డిపాలెం : మాట్లాడుతున్న తహశీల్దారు


గురజాల : ప్రసంగిస్తున్న ప్రత్యేక అధికారి శామ్యేల్ ఆనందకుమార్


పిడుగురాళ్ల : ప్రతిజ్ఞ చేస్తున్న నేతలు, అధికారులు

కొత్తగణేశునిపాడు, గంగిరెడ్డిపాలెం (మాచవరం), న్యూస్‌టుడే : అందరూ ఆరోగ్యంగా ఉండాలనే ధ్యేయంతో ప్రభుత్వం 'స్వచ్ఛభారత్', 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని తహశీల్దారు తుపాకుల మస్తాన్ తెలిపారు. గురువారం మూడోరోజు 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమాన్ని మండలంలోని గంగిరెడ్డిపాలెం, కొత్తగణేశునిపాడు గ్రామాల్లో నిర్వహించారు. ఈసందర్భంగా గంగిరెడ్డిపాలెం గ్రామసభలో తహశీల్దారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, నిర్మించుకోని వారికి రూ.500 జరిమానాతో పాటు పింఛన్లు, రేషన్ కార్డు, వెబ్‌ల్యాండ్‌లో పేర్లు తొలగిస్తామని హెచ్చరించారు. కొందరు నిర్మించుకున్నా వాటిల్లో పురుగుమందు డబ్బాలు నిల్వ చేస్తున్నారని, అలా చేయవద్దని హితవు పలికారు. తొలుత రెండు గ్రామాల్లో విద్యార్థులు జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగంలోని ఐటీ, పోర్టులు, విమానాశ్రయాలు, ఓడరేవులు, పట్టిసీమ ఎత్తిపోతల పథకం, క్యారిడార్లు, ఎకనామిక్ జోన్లు, ఇండస్ట్రియల్ జోన్లు, స్మార్ట్ సిటీలు, రాయితీపై గ్యాస్ కనెక్షన్లు, సిమెంట్ రహదారులు, విద్యుత్తు, సాగునీటి ప్రాజెక్టులు, ఆహార భద్రత, పింఛన్లు, రుణమాఫీ, సంక్రాంతి కానుక వంటి ప్రభుత్వ పనితీరును ప్రస్తావించారు. గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. గంగిరెడ్డిపాలెం గ్రామాన్ని ఓడీఎఫ్‌గా ప్రకటించటంతో ముఖ్యమంత్రి పిలుపు మేరకు అధికారులు స్థానికులతో కలిసి చెంబు శవయాత్ర నిర్వహించారు. ఆయా కార్యక్రమంలో సర్పంచులు నంబుల వెంకటేశ్వర్లు, మధిర వెంకటేశ్వర్లు, ఎంపీపీ కత్తి సరోజని, ప్రత్యేకాధికారి రెడ్డి శంకర్, ఎంపీడీఓ దాసరి రాంబాబు, ఇన్‌ఛార్జి ఈఓపీఆర్డీ శేషగిరిరావు, మండల కన్వీనర్ గడిపూడి వెంకటేశ్వర్లు, యారాశి వెంకట్రావు, ఎంపీటీసీ సభ్యులు రాయల బుల్లిబాబు, బీసిపోగు కోటేశ్వరరావు, కల్లం అప్పారావు, చల్లగుండ్ల భిక్షమయ్య, ముప్పూరి రామకోటయ్య, చల్లగుండ్ల సాంబశివరావు, పల్లా నరేంద్ర పాల్గొన్నారు.

మాడుగుల (గురజాల) : బహిరంగ మలవిసర్జన చట్టరీత్యా నేరమని నియోజకవర్గ ప్రత్యేక అధికారి శామ్యేల్ ఆనందకుమార్ అన్నారు. మండలంలోని మాడుగులలో జన్మభూమి- మా ఊరు గ్రామసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఇంటిలో మరుగుదొడ్డి ఉంటే మహిళల ఆత్మగౌరవాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. బహిరంగంగా మలవిసర్జన చేయడం ద్వారా అనేక రోగాలకు కారణంగా నిలుస్తున్నాయని వివరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని సూచించారు. గ్రామసభల ద్వారా మండల, జిల్లాస్థాయి అధికారులు పాల్గొని మీ సమస్యలను పరిష్కరిస్తారని వివరించారు. సభలో ఆర్డీఓ ఇ. మురళి మాట్లాడుతూ మాడుగుల పంచాయతీ పరిధిలో మరుగుదొడ్ల నిర్మాణం ఆలస్యంగా సాగుతోందని పేర్కొన్నారు. సంక్రాంతి లోపు పూర్తి చేసి ప్రతి ఒక్కరు వినియోగించాలని కోరారు. పండగ తర్వాత బహిరంగ మలవిసర్జన చేస్తే రూ 500 జరిమానా విధిస్తామని వెల్లడించారు. నిర్మాణాలు ప్రారంభించిన వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు. మహిళలు అత్యధికంగా గ్రామసభలో పాల్గొన్నారు. మాడుగుల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థినులు చేసిన నృత్యాలు అలరించాయి. సభలో జన్మభూమి కమిటీ ఛైర్మన్ పులుకూరి కాంతారావు, గనిపల్లి శ్యామ్, మండల ప్రత్యేక అధికారి రవిబాబు, ఎంపీడీఓ మేరికమలమ్మ, తహశీల్దార్ డి.వెంకటేశ్వర్లు, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ఎన్.వి.అరుణకుమారి, మండల వ్యవసాయాధికారి పుల్లారెడ్డి, పశువైద్యులు మల్లారెడ్డి, ఎం.ఇ.ఒ. జి.వెంకటేశ్వర్లు, సర్పంచి బండ్ల వెంకయ్య, నేతలు యాగంటి రామారావు, చావా రామారావు, సాధనాల హనుమంతరావు, ఇ.ఒ.ఆర్.డి. మోషే, ఎ.పి.ఒ. మల్లికార్జునరావు, ఏపీఎం ఎం.వెంకట్రావు పాల్గొన్నారు.


గురజాల : నృత్యం చేస్తున్న విద్యార్థిని

పిడుగురాళ్ల : పట్టణంలోని అర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేయిస్తామని పురపాలిక అధ్యక్షులు భవనాసి హైమావతి చెప్పారు. గురువారం పట్టణంలోని లెనిన్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1,28,29,30వ వార్డులకు జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఆమె మాట్లాడుతూ లెనిన్‌నగర్ ప్రాంతంలో ఎస్సీ ఉప ప్రణాళిక ద్వారా సుమారు రూ.5 కోట్లతో రోడ్లు నిర్మించినట్లు చెప్పారు. పురపాలిక కమిషనరు కె.శివరామిరెడ్డి మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు, చంద్రన్న బీమా పత్రాలు అందజేశారు. పురపాలిక ఉపాధ్యక్షుడు అద్దంకి రత్నాకరరావు, నేత భవనాసి యల్లారావు, కౌన్సిలర్లు వేముల సాంబయ్య, బత్తుల శ్రీనివాసరావు, చిలుకా చిననరసింహారావు, షేక్ ఖాదర్‌వలి, వైద్యులు పి.శ్యామల, కె.వెంకటరెడ్డి, ఎ.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చినఅగ్రహారం, పెదఅగ్రహారం (పిడుగురాళ్ల గ్రామీణ) : అర్హులందరికీ ప్రభుత్వ పథకాల్ని అందించేందుకు తగు చర్యలు తీసుకుందామని తెదేపా మండల అధ్యక్షుడు మేకల వెంకట సాంబశివరావు, ప్రత్యేక అధికారి మధు అన్నారు. మండల పరిధిలోని చినఅగ్రహారం, పెదఅగ్రహారం గ్రామాల్లో తహశీల్దారు రవిబాబు, ఎంపీడీఓ పాండు ఆధ్వర్యంలో గురువారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. తొలుత సీఎం ప్రసంగం తర్వాత ప్రతిజ్ఞ చేశారు. గ్రామసభలను గ్రామాల అభివృద్ధికి వేదికలుగా ఉపయోగించుకోవాలని వారు కోరారు. గ్రామసభల్లో పాల్గొన్న ప్రజలు తమ సమస్యలు విన్నవించారు. మరుగుదొడ్ల నిర్మాణాలపై విద్యార్థులు ప్రదర్శన చేశారు. పింఛన్లు, ఇళ్లు మంజూరు చేయాలని గ్రామస్థులు వినతిపత్రాలు అందజేశారు. ప్రభుత్వ పథకాలపై అధికారులు గ్రామస్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సొసైటీ అధ్యక్షుడు జంగటి రామకోటేశ్వరరావు, సర్పంచులు చౌడయ్య పాల్గొన్నారు.

నడికూడి (దాచేపల్లి) : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్షుడు గుంటుపల్లి నాగేశ్వరరావు ప్రజలను కోరారు. గురువారం నడికూడి మేజరు పంచాయతీ కార్యాలయం వద్ద జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభకు ఎంపీపీ అంబటి నవకుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన గుంటుపల్లి మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం పని చేస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయ శాఖ కమిషనరు శామ్యూల్ ఆనంద్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఆర్డీఓ మురళీ, సర్పంచి బుర్రి విజయకుమార్‌రెడ్డి, డీసీ అధ్యక్షులు నర్రా పుల్లయ్య, చింతపల్లి హసన్‌అహమ్మద్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు షేక్ నజీర్, ఎంపీటీసీ సభ్యులు గోళ్ల ప్రసన్నలక్ష్మి, తోట రజని, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కోగంటి శివన్నారాయణ, మార్కెట్ యార్డు కమిటీ మాజీ అధ్యక్షుడు వేముల వినోద్‌రెడ్డి, తహశీల్దార్ దేవిశెట్టి మల్లికార్జునరావు, ఎంపీడీఓ కృష్ణకుమారి, అన్ని శాఖల అధికారులు మాట్లాడారు. అనంతరం 179 మంది రేషన్‌కార్డులు, 634 మంది విద్యార్థులకు రూ.7.60 లక్షల వెలుగు విభాగం ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. పలువురికి గ్యాస్ కనెక్షన్లు, చంద్రన్న బీమా నగదు సాయం చేశారు. పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు, మహిళలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలు ఇచ్చారు.


చిన అగ్రహారంలో పాల్గొన్న తహశీల్దారు


దాచేపల్లి : నడికూడి సభలో మాట్లాడుతున్న గుంటుపల్లి


దాచేపల్లి : హాజరైన ప్రజలు, మహిళలు

స్వచ్ఛభారత్‌లో భాగస్వాములవుదాం


ప్రదర్శన ప్రారంభిస్తున్న ప్రత్యేక అధికారి శామ్యేల్

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే : స్వచ్ఛభారత్ కార్యక్రమం అమలులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మార్కెటింగ్ శాఖ కమిషనర్, జన్మభూమి కార్యక్రమం నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్యామ్యేల్ ఆనంద్‌కుమార్ చెప్పారు. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాన్ని గురువారం పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వినియోగించాలని కోరారు. తల్లిదండ్రులను కూడా మరుగుదొడ్లు వినియోగించేలా అవగాహన కలిగించాలని విద్యార్థులకు చెప్పారు. ఆర్డీవో ఇ.మురళి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటారని.. మరుగుదొడ్డి లేని వారు నిర్మించుకోవాలని తెలిపారు. కమిషనరు కె.శివరామిరెడ్డి మాట్లాడుతూ రోడ్ల మీద చెత్త, చెదారం వేయవద్దని చెప్పారు. విద్యార్థులతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేయించారు. ప్రదర్శనను ప్రత్యేక అధికారి జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ప్రధానరోడ్డు మీదుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు బయలుదేరి ఐలాండ్ కూడలి దాకా వెళ్లారు. కార్యక్రమంలో పురపాలక సంఘ ఉపాధ్యక్షుడు అద్దంకి రత్నాకరరావు, ప్రధానోపాధ్యాయురాలు కె.రామతులశమ్మ, తెదేపా నేత భవనాసి యల్లారావు, అంబటి హనుమంతురావు, టి.పి.ఎస్.ఎస్.ఎల్.సుబ్బారావు, ఎస్.హెచ్.ఒ ఎం.హనుమంతురావు, డి.ఇ. కె.ఎర్రినాయుడు పాల్గొన్నారు.

గురజాలలో...విద్యార్థులు

గురజాల : గురజాలలోని ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల విద్యార్థులు గురువారం పట్టణంలో ప్రదర్శన చేశారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం ఉద్దేశాన్ని వివరిస్తూ ఇది చేపట్టారు. బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయరాదని నినాదాలు చేశారు. ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గురజాల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పట్టణంలో ప్రదర్శన చేసి, ఎస్సీ కాలనీలో శ్రమదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్.వి.కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నారాయణపురం (దాచేపల్లి) : స్వచ్ఛభారత్ అమల్లో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు గురువారం జంట గ్రామాల్లో ప్రదర్శన చేశారు. దాచేపల్లి, నారాయణపురం ప్రధాన రహదారులపై నినాదాలు చేస్తూ వీధుల్లో పర్యటించారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వీధులు, కాల్వలు శుభ్రం చేసుకోవాలని, ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటాలని, వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బంగ్లా కూడలి ప్రాంతంలో మానవహారంగా ఏర్పడ్డారు. కేసానపల్లి రోడ్డు మార్గంలో స్వచ్ఛభారత్ గురించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం యరపతినేని లక్ష్మయ్యకు నివాళి అర్పించారు. తర్వాత శ్రమదానం చేసి వీధులను శుభ్రం చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ అంబటి నవకుమార్, ఉపాధ్యక్షుడు షేక్ నజీర్, డీసీ అధ్యక్షుడు నర్రా పుల్లయ్య, సర్పంచి బుర్రి విజయకుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు తోట రజని, ప్రత్యేకాధికారి జగన్నాథరావు, తహశీల్దార్ దేవిశెట్టి మల్లికార్జునరావు, ఎంపీడీఓ కృష్ణకుమారి, కళాశాల ప్రిన్సిపల్ బుల్లయ్య, అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తెలనాకుల సత్యనారాయణ పాల్గొన్నారు.

గురజాల

రహదారిపై నీళ్లు చల్లించండి

గురజాల, న్యూస్‌టుడే : రహదారి విస్తరణ పనులలో దుమ్ము విపరీతంగా లేస్తోందని, రోడ్డుకు ఇరువైపులా నీళ్లు చల్లించి దుమ్ము నుంచి కాపాడాలని కోరుతూ జనసేన పార్టీ నేతలు గురజాల ఆర్డీఓ కార్యాలయంలో గురువారం ఫిర్యాదు చేశారు. ప్రజల ఇబ్బందిని దృష్టిలో ఉంచుకుని నీటిని చల్లాలని కోరారు. బడిదెల శ్రీనివాసరావు, కటికం అంకారావు, పి.శ్రీనివాసరావు, షేక్ అజీస్, అంచుల అనీష్, ఉల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఇస్లాంలో బాలికా విద్యకు ప్రాధాన్యం

☛ భావితరాలకు మంచిని అందిద్దాం ☛ పల్నాడు ముస్లిం మహిళా సాధికార సదస్సులో వక్తలు


మాట్లాడుతున్న అరబ్బీ విద్యార్థిని

దాచేపల్లి, న్యూస్‌టుడే : దాచేపల్లి అరబ్బీ బాలికల పాఠశాల ఆధ్వర్యంలో గురువారం పల్నాడు స్థాయిలో ముస్లిం బాలికలు, మహిళా సాధికార సదస్సు నిర్వహించారు. స్థానిక పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో తెలంగాణ రాష్ట్రంలోని ముస్లిం మత మహిళా పెద్దలు పలువురు మాట్లాడుతూ ఇస్లాంలో బాలికలు, మహిళల పాత్ర ప్రాధాన్యం వివరించారు. అరబ్బీ, ఖురాన్ కోర్సులను ప్రతి ఒక్కరూ చదువుకోవాలని సూచించారు. భావితరాలకు వాటి అవసరాలు, ప్రయోజనాలు ఎంతో అవసరమని చెప్పారు. ఆర్థిక ప్రగతి సాధించే దిశగా పయనించాలని పేర్కొన్నారు. హక్కులు, బాధ్యతలను తెలుసుకోవాలని, రెండింటినీ సమదృష్టితో చూడాలని చెప్పారు. కుటుంబ సమస్యలు పరిష్కరించుకుంటూనే దేశభక్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమాజంలో ప్రతి ఒక్కరినీ గౌరవించాలని, పిల్లల చదువుకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. సామాజిక సేవలు, ప్రజాహిత కార్యక్రమాలు చేస్తూ భావితరాలకు ఆదర్శంగా ఉండాలని కోరారు.

మూడువేల మందికి విద్య

పాఠశాల నిర్వాహకులు ముఫ్తీ షేక్ యూనుస్ సబీలీ, మౌలానా ముస్తఫా ఖాస్మి మాట్లాడుతూ తొమ్మిదేళ్ల క్రితం నెలకొల్పిన ఈ పాఠశాలలో ఇప్పటి వరకు దాదాపు మూడు వేల మంది ముస్లిం బాలికలు అరబ్బీ విద్యను అభ్యసించినట్లు చెప్పారు. వారిలో 27 మంది విద్యార్థులు ఏడేళ్ల ఆలీం కోర్సును పూర్తి చేశారన్నారు. 500 మంది మూడేళ్ల తర్బియత్ కోర్సు చేశారన్నారు. ప్రజా సహకారంతో నడుస్తున్న అరబ్బీ బాల, బాలికల పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందించాలని విన్నవించారు. ఎంపీపీ అంబటి నవకుమార్, సర్పంచి షేక్ చాంద్‌బీ, ఎంపీటీసీ మాజీ సభ్యుడు షేక్ మస్తాన్‌వలీ, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు షేక్ ఫజులుల్లాబాషా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మాచర్ల, గురజాల నియోజకవర్గాల స్థాయిలో నిర్వహించిన ఈ సదస్సులో ముస్లిం మహిళలు, బాలికలు పెద్దఎత్తున పాల్గొన్నారు.


హాజరైన ముస్లిం మహిళలు, బాలికలు

చెంబుకు శవయాత్ర

దాచేపల్లి, న్యూస్‌టుడే : స్వచ్ఛాంధ్రప్రదేశ్ అమల్లో భాగంగా బహిరంగ మల విసర్జన నిషేధించాలని ప్రజలను కోరుతూ గురువారం మండలంలో నేతలు, అధికారులు, విద్యార్థులు చెంబుకు శవయాత్ర చేశారు. దాచేపల్లి, నడికూడి, నారాయణపురం, ముత్యాలంపాడు, మాదినపాడు, శ్రీనగర్, అంజనీపురం, రామ్‌నగర్, కేసానపల్లి తదితర గ్రామాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు అక్కడి వీధుల్లో ప్రదర్శన చేశారు. నేతలు, అధికారులు గ్రామాల్లోని కూడలి ప్రాంతాల్లో ఉండి చెంబు తీసుకుని బయటకు వెళ్లే వారిని నివారించారు. ఇళ్లల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కోరారు. దానికి ప్రభుత్వం కూడా రూ.15 వేలు ఇస్తుందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కార్డ్స సంస్థ సేవలు అభినందనీయం

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే : పల్నాడు ప్రాంతంలో మూడు దశాబ్దాల నుంచి కార్డ్స సంస్థ సేవా కార్యక్రమాలు చేస్తోందని నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుంటుపల్లి నాగేశ్వరరావు చెప్పారు. గురువారం పట్టణంలోని ఫేమస్ ఫంక్షన్ హాలులో కార్డ్స సంస్థ 30 ఏళ్ల వేడుకలను నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు తాళ్లూరి అమర్‌నాథ్, ముప్పన వెంకటేశ్వర్లు, టి.రాంబాబు, విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు బ్యాగుల పంపిణీ

నారాయణపురం (దాచేపల్లి), న్యూస్‌టుడే : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులకు గురువారం ఇద్దరు నేతలు బ్యాగులు అందజేశారు. 300 మందికి ఎంపీపీ అంబటి నవకుమార్, దాచేపల్లి మాజీ సర్పంచి, ఫ్రెండ్స్ ట్రూ సర్వీసు ఫౌండేషన్ అధ్యక్షుడు తంగెళ్ల శ్రీనివాసరావు వీటిని అందజేశారు. యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నారాయణపురంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నేతలు షేక్ మస్తాన్‌వలీ, వట్టెపు నాగేశ్వరరావు, సత్యానందం, పెరల్సన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బాక్సుల అందజేత

గామాలపాడు (దాచేపల్లి), న్యూస్‌టుడే : మండలంలోని గామాలపాడు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం పలువురు దాతలు జామెంట్రీ బాక్సులను పంపిణీ చేశారు. దాతలు అంబటి ఆంజనేయులు, ఆదినారాయణ, రాజేశ్వరరావు వాటిని ఇచ్చారు. ప్రధానోపాధ్యాయుడు స్టీఫెన్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జూనియర్ ఎన్టీఆర్ క్యాలెండర్ల ఆవిష్కరణ

దాచేపల్లి, న్యూస్‌టుడే : జూనియర్ ఎన్టీఆర్ పల్నాడు అభిమాన సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్లను గురువారం దాచేపల్లిలో రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్షుడు గుంటుపల్లి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో మరింత ముందుండాలని అభిమానులను కోరారు. తద్వారా పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. నేతలు పగడాల భాస్కరరావు, షేక్ జానయ్య, బొమ్మిరెడ్డి సత్యం, చిలుముల దుర్గారావు, అబ్దుల్ రహమాన్, అభిమాన సంఘ నేతలు ఖాసుమల్లి, మహమ్మద్‌జాన్, పూసల హఫీజ్, నాగులుమీరా, అబ్దుల్ హఫీజ్, అమీన్, క్రాంతి పాల్గొన్నారు.

'తీగలు కత్తిరించామనడం అవాస్తవం'

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే : ఏపీఎస్ఎఫ్ఎల్ కేబుల్ వైర్‌ను సిగ్మా కేబుల్ సభ్యులు ఎవరూ కత్తిరించలేదని సిగ్మా కేబుల్ సభ్యులు షేక్ గౌస్‌ఉద్దీన్, గుదె బాలకోటేశ్వరరావు, వడ్డవల్లి సుబ్బారావు ఉడతా సాయిలు చెప్పారు. గురువారం పట్టణంలోని సిగ్మా కేబుల్ కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడారు. తమ సభ్యుల మీద తప్పుడు కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. పిల్లుట్ల రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా విద్యుత్తు స్తంభాలు మారుస్తున్నారని, ఇందుకు తీగలను వారే కిందకు తీశారని చెప్పారు. గతంలో కూడా ఫిర్యాదు చేస్తే పోలీసులు విచారణ చేసి తప్పుడు కేసులుగా నిర్ధరించారని పేర్కొన్నారు. తమ కేబుల్ లైన్లు చాలాసార్లు వారే కత్తిరించాలని చెప్పారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. లీగల్ అడ్వైజరు పి.మల్లికార్జునరావు పాల్గొన్నారు.

విత్తన దుకాణాల తనిఖీ

దాచేపల్లి, న్యూస్‌టుడే : వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు గురువారం దాచేపల్లి కొట్ల బజారులో విత్తన దుకాణాలను సందర్శించారు. అన్ని దుకాణాల్లో నిల్వలను పరిశీలించారు. వాటి అమ్మకాలు, కొనుగోలు పుస్తకాలను తనిఖీ చేశారు. నోటీసు బోర్డులో వివరాలు రాసి పెట్టాలని ఆదేశించారు. తనిఖీల్లో కమిషనరు కార్యాలయం నుంచి వచ్చిన ఏడీఏలు గోపాల్, రామశ్రీధర్‌రెడ్డి, గుంటూరు జేడీఏ కార్యాలయం ఏఓ రమణకుమార్, స్థానిక ఏఓ రాజవరపు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల : పట్టణంలోని విత్తనాల దుకాణాల్లో వ్యవసాయ అధికారులు గురువారం తనిఖీలు చేపట్టారు. గుంటూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో పనిచేసే ఎ.డి.ఎ.లు ఎం.గోపాల్, రామశ్రీధరరెడ్డి, ఎ.ఒ. కె.రమణ కుమార్ తనిఖీలు చేశారు.

10న లక్ష్మయ్య సంస్మరణ సభ

గురజాల, న్యూస్‌టుడే : గురజాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో 10న యరపతినేని లక్ష్మయ్య సంస్మరణ సభ భారీగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను గురజాల శాసనసభ్యుడు, లక్ష్మయ్య కుమారుడు యరపతినేని శ్రీనివాసరావు గురువారం పర్యవేక్షించారు. మైదానం మొత్తం తిరిగి పరిశీలన చేశారు. సంస్మరణ సభ నిర్వహించే ప్రదేశం, భోజనాల ఏర్పాట్లు, ప్రముఖులకు ఏర్పాటు చేసే వసతి వంటి అన్ని అంశాలను పర్యవేక్షించారు. మొత్తం 70 వేల మంది పాల్గొనే అవకాశం ఉందని, అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రెంటచింతల మండలం మంచికల్లు గ్రామంలో ఉదయం 10 గంటల వరకు ఉండి కార్యక్రమాలను ముగించుకుని గురజాల మైదానానికి చేరుకుంటానని, ఇక్కడే భారీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మంచికల్లు వరకు అక్కడే ఏర్పాట్లు ఉన్నాయని వివరించారు. 4 వేల మంది వరకు కూర్చుని భోజనం చేసేందుకు, 25 బఫే స్టాల్స్‌ను అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. ప్రతి పనికి కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పల్నాడు నుంచి వేలాదిగా తరలి వచ్చే వారికి ఇబ్బంది లేకుండా చూస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఆర్డీఓ ఇ.మురళి, నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ ఛైర్మన్ గుంటుపల్లి నాగేశ్వరరావు, జన్మభూమి కమిటీ ఛైర్మన్ పులుకూరి కాంతారావు, పార్టీ మండల అధ్యక్షుడు పోటు నాగేశ్వరరావు, మాజీ సర్పంచి గడిపూడి పెదచెన్నయ్య, నెల్లూరి మల్లయ్య, దేవండ్ల వెంకటేశ్వర్లు, యోచూరి శ్రీనివాసరావు, అయినాల నాగయ్య, అంబటి నవకుమార్ పాల్గొన్నారు.


మైదానాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

అయ్యప్ప మాలధారులు శబరిమల పయనం

దాచేపల్లి, న్యూస్‌టుడే : మండలంలో అయ్యప్ప మాల ధరించిన పలువురు స్వాములు గురువారం శబరిమల పయనమయ్యారు. దాచేపల్లి, నడికూడి, నారాయణపురం తదితర గ్రామాలకు చెందిన భక్తులు తమ ఇళ్ల నుంచి కుటుంబసభ్యులతో ప్రదర్శనగా ఆలయాలకు చేరుకున్నారు. స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇరుముడి పెట్టించుకున్నారు. పిడుగురాళ్ల వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ అధ్యక్షుడు మునగా నిమ్మయ్య ఊరేగింపుగా స్థానిక శివాలయానికి వెళ్లారు.

ఉల్లాసంగా... ఉత్సాహంగా..

నారాయణపురం (దాచేపల్లి), న్యూస్‌టుడే : దాచేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల 34వ వార్షికోత్సవాన్ని గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణపురం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభకు ప్రిన్సిపల్ బుల్లయ్య అధ్యక్షత వహించారు. నడికూడి సర్పంచి బుర్రి విజయకుమార్‌రెడ్డి, డీసీ అధ్యక్షుడు నర్రా పుల్లయ్య, ఎంపీటీసీ అధ్యక్షురాలు తోట రజని, కళాశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తెలనాకుల సత్యనారాయణ, సీపీఐ నేతలు బుర్రి కృష్ణారెడ్డి, కోలా అజయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఇటీవల ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, జంట గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.


నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ఎమ్మార్పీఎస్ కార్యకర్తల రాస్తారోకో

నారాయణపురం (దాచేపల్లి), న్యూస్‌టుడే : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ మండల శాఖ నేతలు గురువారం రాస్తారోకో, ప్రదర్శన చేశారు. అనంతరం స్థానిక బంగ్లా కూడలి ప్రాంతంలో ఆందోళన చేశారు. పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశ పెట్టాలని కోరారు. అమలు చేసే వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నేతలు మాతంగి సత్యానందం, జంగాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల : ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించటానికి అఖిలపక్షాన్ని దిల్లీకి పంపాలని ఎమ్మార్పీఎస్ నేతలు గురువారం తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేశారు. డేగల అబ్రహాం, రామా ఇశ్రాయేలు, కుక్కమూడి జార్జి, సంద్రపాటి నాగేశ్వరరావు, కె.దానియేలు, వై.శ్రీను, ఎం.సుదర్శన్, ఎం.ఏసుదానం, రామా మరియమ్మ పాల్గొన్నారు.

విద్యుత్తు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నారాయణపురం (దాచేపల్లి): తమ సమస్యలు పరిష్కరించాలని విద్యుత్తు శాఖలో పని చేస్తున్న కార్మికులు ప్రభుత్వాన్ని కోరారు. వారంతా గురువారం స్థానిక ఏడీఓ మెతుకు శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. మాచర్ల డివిజన్ పరిధిలో పదేళ్లుగా మీటర్ రీడింగ్‌లు తీస్తున్నట్లు పేర్కొన్నారు. ఈపీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినా పట్టించుకో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో అన్ని చోట్ల అమలు చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర విద్యుత్తు ఒప్పంద కార్మికుల ఐక్య వేదిక మాచర్ల డివిజన్ నేతలు శ్రీనివాసరావు, చినవరాలు, నాగులుమీరా, శ్రీనివాసరావు, సదాశివరావు, నరసింహారావు పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరణ

నరసరావుపేట పట్టణం,న్యూస్‌టుడే: పల్నాడు డివిజన్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన 2018 క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. నందమూరి బాలకృష్ణ డివిజన్ వైడ్ అభిమానుల సంఘం అధ్యక్షులు ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మహ్మద్ ఆలీ, విస్సు చౌదరి, శివప్రసాదు, నారాయణ, జానీబాషా, ఆర్. కె. గుండాల తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నరసరావుపేట

రుణమాఫీ పచ్చిమోసం : ఎమ్మెల్యే

నరసరావుపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న రుణమాఫీ పచ్చిమోసమని ఎమ్మెల్యే డాక్టరు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని రొంపిచర్లలోని ఎస్. బి. ఐ. బ్యాంకులో 2,325 మందికి



బ్యాంకులో రుణాల వివరాలు సేకరిస్తున్న ఎమ్మెల్యే

ఖాతాలు ఉంటే కేవలం 22మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అమలైందన్నారు. రూ. 2 కోట్ల నిధులు ఇంకా రైతుల ఖాతాకు జమకాలేదన్నారు. అదేవిధంగా ఆంధ్రాబ్యాంకులోని 300 ఖాతాల్లో రూ. 37 లక్షలు రుణమాఫీ కింద జమకావాల్సి ఉంటే, ఇంతవరకు రూపాయికూడ జమకాలేదని గోపిరెడ్డి అన్నారు. మూడో విడత రుణమాఫీ కింది రూ. 4 వేల కోట్లు ఇచ్చామని వ్యవసాయశాఖ మంత్రి చెపుతున్నా, బ్యాంకుల్లో పరిస్థితి వేరేలా ఉందన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు మాడిశెట్టి మోహన్, కారుమంచి మీరావలి, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

రొంపిచర్ల, న్యూస్‌టుడే: సాగర్‌లో పంటకు సరిపడే నీరున్నా విడుదల చేయకుండా రైతులను ప్రభుత్వం నట్టేట ముంచిందని నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. రొంపిచర్లలో గురువారం ఎస్‌బీఐ, ఆంధ్రాబ్యాంకులను ఆయన సందర్శించి రైతులకు రుణమాఫీ నిధులు విడుదలపై బ్యాంకు అధికారులతో చర్చించారు. అనంతరం గోపిరెడ్డి మాట్లాడుతూ సాగర్‌లో ఒక పంట పండేందుకు సాగునీరున్నా ఆరుతడి పంటలకు నీరు ఇస్తామని చెప్పి, రెండు నెలల నుంచి కాల్వల ద్వారా నీటిని విడుదల చేసి వృథా చేస్తున్నారన్నారు. బ్యాంకు మేనేజర్లు నాయక్ తదితరులు రుణమాఫీ వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు. ఆయన వెంట మండల, గ్రామస్థాయి నాయకులు ఉన్నారు.

'మైకు ఇస్తే సమస్యలు చెబుతా..'

రొంపిచర్ల, న్యూస్‌టుడే: పరగటిచర్లలో నిర్వహించిన జన్మభూమి సభలో సమస్యలు ప్రస్తావించటానికి వస్తున్న రైతు సంఘం నాయకుడైన కామినేని రామారావును పోలీసులు గురువారం అడ్డుకున్నారు. సభ ముగించుకొని వెళుతున్న సభాపతిని కామినేని రామారావు మైక్ ఇస్తే గ్రామ సమస్యలు చెబుతానని పెద్దగా చెప్పారు. దీంతో సభాపతి స్పందించి సమస్యలను అర్జీ రూపంలో ఇస్తే పరిష్కరిస్తామని రామారావుకు సూచించారు. దీంతో ఆయన సభాపతికి గ్రామానికి సంబంధించిన ప్రధాన సమస్యలైన 1400 కె.వి విద్యుత్తు లైను కోసం భూములు కేటాయించిన వారికి నష్టపరిహారం అందలేదని, సుబాబుల్ రైతులకు మద్దతు ధర అందటంలేదని, 3వ విడత రుణమాఫీ నిధులు విడుదల చేయాలని, తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు.

ఉద్యోగులు సమష్టిగా సమస్యలు పరిష్కరించుకోవాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరించిన రాజాబాబు

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఉద్యోగులు సమష్టి కృషితో సమస్యలను పరిష్కరించుకోవాలని వాణిజ్యపన్నులశాఖ గుంటూరు-1 జాయింట్ కమిషనర్ రాజాబాబు అన్నారు. జిన్నాటవర్ సెంటర్‌లోని సీటీ శాఖ కార్యాలయంలో గురువారం ది కమర్షియల్ టాక్స్ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం నరసరావుపేట డివిజన్ వారు ప్రచురించిన టేబుల్ క్యాలెండర్‌ను రాజాబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు తాను ఎల్లవేళలా ముందంజలో ఉంటానన్నారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్. సీతారామయ్య, సోమేశ్వరరావు, సయ్యద్ జానీబాషా, ప్రభావతి, బలరాం తదితరులు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధే తెదేపా ధ్యేయం

పండగలా జన్మభూమి-మాఊరు గ్రామసభలు

నియోజకవర్గంలో గురువారం జన్మభూమి-మాఊరు సభలు పండుగను తలపించేలా జరిగాయి. ప్రతి గ్రామంలోనూ విద్యార్థులు, వృద్ధులు, రేషన్ కార్డు లబ్ధిదారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గురువారం జరిగిన జన్మభూమిలో స్వచ్ఛత-పరిశుభ్రత ప్రత్యేక అంశం కావడంతో పలు ప్రాంతాల్లో విద్యార్థులు స్వచ్ఛత ర్యాలీలు నిర్వహించారు. రొంపిచర్ల మండలంలో జరిగిన కార్యక్రమంలో సభాపతి కోడెల పాల్గొన్నారు. అలాగే నరసరావుపేట మండలం, రొంపిచర్ల మండలాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ, శాసన మండలి విప్ షరీఫ్ పాల్గొన్నారు.

రావిపాడు (గ్రామీణ నరసరావుపేట) : పేదల సంక్షేమానికి సీఎం చంద్రబాబు అన్ని విధాల పాటుపడుతున్నారని ఎమ్మెల్సీ షరీఫ్ అన్నారు. రావిపాడులో గురువారం జరిగిన జన్మభూమి-మాఊరులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్థికలోటున్నా పేదలకు పింఛన్లను అందజేస్తూ అన్ని వర్గాలను ఆదుకుంటున్నారన్నారు. అన్ని మతాల పండుగలకు చంద్రన్న కానుక ఇచ్చి, పండుగను ఆనందంగా జరుపుకునేలా చేస్తున్నారన్నారు. అన్ని విధాల ఆదుకొంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు వచ్చే ఎన్నికల్లో మనం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. తహశీల్దార్ విజయజ్యోతికుమారి, ఏపీఎం రామాంజనేయులు, ఏపీవో ప్రసాదు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామాంజనేయరెడ్డి తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న పలు పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచి కన్యధార మానస, పీఎస్ భార్గవశ్యామ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ షరీఫ్



చిన్నారుల నృత్యాన్ని తిలకిస్తున్న షరీఫ్ తదితరులు

అన్నవరం(రొంపిచర్ల) : ప్రజా సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి-మాఊరు'ను ప్రభుత్వం నిర్వహిస్తోందని ఎమ్మెల్సీ శాసన మండలి విప్ షరీఫ్ అన్నారు. అన్నవరంలో నిర్వహించిన గ్రామసభలో గురువారం ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం రాష్ట్రాభివృద్ధికి నిరంతరం పాటు పడుతున్నారన్నారు. గూడులేని వారికి 2019 నాటికి 19లక్షల ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టినట్లు వివరించారు. ఆయన వెంట నియోజకవర్గ ప్రత్యేక అధికారి వై. చంద్రబాబు తదితరులున్నారు. తొలుత గ్రామంలోని మసీదును సందర్శించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను, ముగ్గులను పరిశీలించారు. అన్నవరప్పాడు, పరగటిచర్ల గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎంపీడీవో మాథ్యూబాబు, సర్పంచి వెంకటేశ్వరరెడ్డి, నాగిరెడ్డి తదితరులు చంద్రన్న కానుకలు, రేషన్‌కార్డులు అందించారు. తహశీల్దార్ నాసరయ్య, ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, ప్రభావతి, కృష్ణ, రాఘవయ్యలతోపాటు మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



చిన్నారులకు బోగిపండ్లు పోస్తున్న సభాపతి

పురోగతిలో నరసరావుపేట ఆదర్శం

నరసరావుపేట పట్టణం, న్యూస్‌టుడే: మూడున్నరేళ్ల కాలంలో కోట్ల రూపాయల నిధులతో పనులు చేపట్టి నరసరావుపేట పట్టణాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపామని సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. జన్మభూమి-మాఊరులో భాగంగా పట్టణ పరిధిలోని 9వవార్డులో గురువారం ఏర్పాటుచేసిన వార్డు సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్టీఆర్ గృహపథకం ద్వారా పేదలకు ఇళ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. పట్టణంలో పేదల కోసం 1504 ఇళ్ల నిర్మాణం చేపట్టామన్నారు. సొంత స్థలం ఉన్న మరో 500 మందికి ఇళ్లు నిర్మించుకునేందుకు రుణాలు ప్రభుత్వం అందించిందని చెప్పారు. ప్రజలు విధిగా మరుగుదొడ్లు వినియోగించుకోవాలన్నారు. పచ్చని చెట్లు నాటి మరుగుదొడ్లు వినియోగించుకుంటూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఆర్డీవో రవీందర్, ప్రజారోగ్యశాఖ ఈఈ నాగమల్లేశ్వరరావు, ఛైర్మన్ సుబ్బరాయగుప్తా, వైస్‌ఛైర్మన్ మీరావలి, కమిషనర్ భానుప్రతాప్, విద్యుత్తు శాఖ ఏడిఈ రాంబొట్లు, ఎస్సై లోకనాథం తదితరులు మాట్లాడారు. అనంతరం పొదుపు మహిళా సంఘాలకు చెక్కులు, నూతనంగా మంజూరైన పింఛన్లు, రేషన్‌కార్డులు అందజేశారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేసి బోగిపండ్లు పోశారు. 18, 19 వార్డులకు సంబంధించి ఏంజిల్‌టాకీస్ సమీపంలో ఏర్పాటు చేసిన జన్మభూమి సభలో మున్సిపల్ అధికారులు హాజరై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.



సభకు హాజరైన ప్రజలు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



మాట్లాడుతున్న సభాపతి కోడెల

రొంపిచర్ల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పరగటిచర్లలో గురువారం జరిగిన జన్మభూమి-మాఊరులో సభాపతి కోడెల శివప్రసాదరావు పాల్గొన్నారు. రూ.1.60 కోట్లతో సీసీ రోడ్లు, శ్మశానాల అభివృద్ధికి, ఎన్టీఆర్ గృహాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. నవ్యాంధ్ర ప్రదేశ్ నిర్మాణానికి సీఎం చంద్రబాబు అహర్నిశం శ్రమిస్తున్నారన్నారు. పరగటిచర్ల ఎత్తిపోతల పథకానికి రూ.1.67 కోట్లు మంజూరైనట్లు ప్రకటించారు. గ్రామాల అభివృద్ధికి ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డ వారంతా సాయపడాలన్నారు. మరుగుదొడ్డిని ప్రతి ఒక్కరూ వినియోగించు కొని అత్మ గౌరవం నిలుపుకోవాలన్నారు. నూరు శాతం మరుగుదొడ్లు ఉన్న నియోజకవర్గాలుగా సత్తెనపల్లి, నరసరావుపేట పేరుపొందాయన్నారు. గ్రామాలను కులమతాలకు అతీతంగా అభివృద్ధి చేసుకోవాలని కోరారు. తొలుత చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. సంక్రాంతి కానుకలు, రేషన్ కార్డులు, ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ప్రత్యేక అధికారి చంద్రబాబు, ఎంపీపీ రామారావు, యార్డుఛైర్మన్ లింగా వెంకటేశ్వర్లు, మండల పార్టీ కన్వీనర్ మెట్టు వెంకటేశ్వరరెడ్డి, బ్రహ్మయ్య, తహశీల్దార్ నాసరయ్య, ఏవో సరళ తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి కృషి

పాలపాడు (గ్రామీణ నరసరావుపేట), న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ కొమ్మాలపాటి ప్రభాకరరావు అన్నారు. పాలపాడులో గురువారం జరిగిన జన్మభూమి-మాఊరులో ఆయన మాట్లాడుతూ ఒక్కోరోజు ఒక్కో అంశాన్ని తీసుకుని జన్మభూమిని చేపడుతున్నట్లు చెప్పారు. మండలంలో 8000 మరుగుదొడ్లను నిర్మించామన్నారు. అర్హులందరికీ పింఛన్లు అందేలా చూస్తామన్నారు. మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ పులిమి రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో మిగిలిన మరుగుదొడ్డి నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా వృద్ధులు, వికలాంగులు కొంత మంది తమకు పింఛన్లు రావటంలేదని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివప్రసాదు, సర్పంచి అలవల మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఉపకార వేతనం అందిస్తున్న ఎంపీపీ ప్రభాకరరావు

రేపల్లె



గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	ఫోను నంబర్లు	డెలివరీ తేదీ
రేపల్లె హెచ్‌పీ గ్యాస్	222236	02-1-18
నిజాంపట్నం ఇండేన్ గ్యాస్	257914	02-1-18
చెరుకుపల్లి ఇండేన్ గ్యాస్	247742	02-1-18

నేడు కళ్లిఫలంలో గ్రామసభ

కళ్లిఫలం(నిజాంపట్నం), న్యూస్‌టుడే : మండలంలో శుక్రవారం కళ్లిఫలం, బొర్రావారి పాలెం గ్రామాల్లో జన్మభూమి- మాఊరు గ్రామసభలు ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీవో పృధ్వీరాజు తెలిపారు. ఆయా సభలకు సర్పంచులు అధ్యక్షత వహిస్తారని చెప్పారు. ప్రజలు తమ సమస్యలపై అర్జీలు సమర్పించాలని ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



పురవీధుల్లో ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

బహిరంగ మలవిసర్జన చేయరాదు

నిజాంపట్నం, న్యూస్‌టుడే : బహిరంగ మలవిసర్జన చేయరాదని. అందరూ మరుగుదొడ్లు వినియోగించాలని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు నినాదాలు చేస్తూ గురువారం నిజాంపట్నంలో ప్రదర్శన నిర్వహించారు. స్వచ్ఛాంధ్ర సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని కోరుతూ ప్లకార్డులు చేతబూనారు. ఇంకా మరుగుదొడ్డి లేని వారు ఉంటే నిర్మించుకోవాలని నినదించారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

రేపల్లె, న్యూస్‌టుడే : స్వచ్ఛభారత్- స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా స్థానిక ఎంసీఏ మందిరంలో శుక్రవారం విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించనున్నట్లు పురపాలిక కమిషనర్ ఏఎస్ఎన్‌వీ మారుతీదివాకర్ తెలిపారు. స్వచ్ఛ భారత్‌లో ప్రజలు, ప్రభుత్వాధికారుల పాత్ర, తడి- పొడి చెత్త నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యకర అలవాట్లు, మరుగుదొడ్ల నిర్మాణాలు తదితర అంశాలపై ఈ పోటీలు ఉంటాయన్నారు. అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

తామర పురుగులు అరికట్టాలి



మినప పైరు పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

నగరం, న్యూస్‌టుడే : తలమాడు తెగులు వ్యాప్తికి కారణమైన తామర పురుగులను అరికట్టాలని మండల వ్యవసాయ అధికారి వై.రమేష్‌బాబు రైతులకు సూచించారు. మండల వ్యవసాయ అధికారుల సమక్షంలో గురువారం నగరం మినుము పొలాల్లో క్షేత్రస్థాయి పర్యటన చేశారు. రమేష్ మాట్లాడుతూ తామర పురుగు ఒక మొక్కకు సోకినా అది వంద మొక్కలకు వ్యాప్తి చెందుతుందన్నారు. ప్రస్తుతం పొలాల్లో తామర పురుగు కనిపించడం లేదని, రైతులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు బుష్, స్వప్న, కవితశ్రీ, విజయశ్రీ, అమరేంద్ర పాల్గొన్నారు.



రేపల్లెలో శ్రీకృష్ణా: ఎంసీఏ
రాజ్యలక్ష్మి: హలో
చెరుకుపల్లిలో భాస్కర్: బాలకృష్ణుడు, **జైహింద్:** ఒక్కక్షణం, **బాలాజీ:** ఎంసీఏ
నిజాంపట్నంలో విఘ్నేశ్వర : ఒక్కక్షణం



పెద మార్కెట్‌లో గురువారం కూరగాయల ధరలు కిలో రూపాయల్లో.. టమాటా 15, వంకాయ 30, దొండ 20, బెండ 30, బీర 30, బంగాళాదుంప 25, దోస 30, చిక్కుడు 40, గోరుచిక్కుడు 20, కాకర 30, క్యాబేజీ 20, క్యారెట్ 50, పచ్చిమిర్చి 30, మునగకాయ (కిలో) 60, చామదుంప 30, అరటికాయలు (మూడు) 10, సొర 5, 10. పండ్లు : చక్కెరకేళీ గెల 100-300, కర్పూర 150-350, అమృతపాణి 100-250.

అపరిశుభ్రంగా నీటి ట్యాంకు



సమస్య : కట్టవ ప్రాథమిక పాఠశాలలోని తాగునీటి ట్యాంకుల శుభ్రతను ఎవరూ పట్టించుకోవడం లేదు. ట్యాంకుపై దట్టంగా చెట్లు ఉండటంతో కొంగలు, పక్షులు నివాసం ఏర్పరచుకొన్నాయి. వాటి విసర్జనతో ట్యాంకులో నీరు కలుషితమవుతున్నాయి. ఆ నీటినే పిల్లలు వాడుతున్నారు. మధ్యాహ్న భోజన పథకంలో వంట తయారీకి వినియోగిస్తున్నారు.

- థామస్, కట్టవ

సమాధానం : సమస్య మా దృష్టికి వచ్చింది. పంచాయతీ సిబ్బంది ట్యాంకులు శుభ్రం చేయాలి. వెంటనే ఆ శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాను.

-కె.హరిబాబు, ఎంఈవో నగరం

మీరూ స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

– న్యూస్‌టుడే, నగరం

వాట్సప్ నంబరు:
91338 53385

శిథిలావస్థలో గ్రంథాలయం



సమస్య : పమిడిమర్రు గ్రంథాలయ భవనం పెచ్చులూడుతోంది. ఎప్పుడు కూలుతుందోనని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. వృద్ధులు గ్రంథాలయంలోకి రావాలంటే భయపడుతున్నారు. భవనానికి రంగులు వేయిస్తున్నారు తప్ప మరమ్మతులు చేయించడం లేదు.

-ప్రేమ్‌కుమార్, పమిడిమర్రు

పరిష్కారం : భవనాన్ని వెంటనే పరిశీలిస్తాం. కూలిపోయే స్థితిలో ఉంటే కూల్చివేసేందుకు గ్రామ పంచాయతీలో తీర్మానం చేయాలి. నిధులు మంజూరైతే కొత్తది నిర్మిస్తాం. **- సాయికృష్ణ, ఆర్‌అండ్‌బీ ఏఈ**

చెట్ల మధ్యలో విద్యుత్తు తీగలు

సమస్య : కట్టవ ప్రాథమిక పాఠశాల సమీపంలో దట్టంగా చెట్లు పెరగడంతో విద్యుత్తు తీగలు పూర్తిగా చెట్లలో ఇరుక్కుపోయాయి. చెట్ల రాపిడికి నిప్పులు వస్తున్నాయి. సమీపంలో ఉన్న గృహస్థులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. పంచాయతీ అధికారులకు చెప్పినా స్పందన లేదు.

- అబ్దుల్ అష్రఫ్, కట్టవ

సమాధానం : సమస్య ఇంతకుముందు మా దృష్టికి రాలేదు. తెలిసిన వెంటనే పరిష్కరించాలని సిబ్బందిని పురమాయించాను.

- అజహర్ బాషా, విద్యుత్తు ఏఈ



పొంచి ఉన్న ప్రమాదం



సమస్య : సజ్జావారిపాలెం నుంచి నగరం వెళ్లే రహదారి మధ్యలో రోడ్డు నిర్మాణ సమయంలో తాగునీటి పైపుల మరమ్మతుల కోసం పెద్ద గుంత తీసి వదిలేశారు. రవాణా వ్యవస్థకు పూర్తి అంతరాయం కలుగుతోంది. ఒకేసారి రెండు వాహనాలు వస్తే తప్పుకోవడం కష్టంగా ఉంటోంది. ప్రమాద సూచికలు లేవు. రాత్రి వేళ తరచూ ప్రమాదాలు చోటుచేసుకొంటున్నాయి. గుంత తీసి సంవత్సరం గడుస్తున్నా సమస్య పరిష్కారం కాలేదు. **- సుబ్రహ్మణ్యం, ప్రయాణికుడు**

సమాధానం : నీటి పైపులు పగలడం వల్ల రోడ్డు తవ్వాల్సి వచ్చింది. అయితే, పనులు ప్రస్తుతం నిలిపి వేయడంతో గుంత పూడ్చలేదు. త్వరలో రెండో విడత రోడ్డు పనులు ప్రారంభిస్తాం. ఆ సమయంలో సమస్య పరిష్కరిస్తాం. **- సాయికృష్ణ, ఆర్‌అండ్‌బీ ఏఈ**

చెరుకుపల్లి చేరిన ప్రచార రథం

చెరుకుపల్లి, న్యూస్‌టుడే : తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శుక్రవారం పొన్నపల్లిలో 'శ్రీ శ్రీనివాస కల్యాణం' జరగనున్న నేపథ్యంలో స్వామి వారి ప్రచార రథం గురువారం చెరుకుపల్లి చేరింది. కల్యాణోత్సవంలో వేలాదిగా పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు భక్తులకు విజ్ఞప్తి చేశారు. చెరుకుపల్లి, గుళ్లపల్లి గ్రామాల మీదుగా ప్రచార రథం పొన్నపల్లి చేరింది.



ప్రధాన వీధుల్లో తితిదే రథం



స్తంభాలు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

విద్యుత్తు సమస్య పరిష్కారానికి చర్యలు



నిజాంపట్నం, న్యూస్‌టుడే : నిజాంపట్నంలో విద్యుత్తు ఉపకేంద్రం నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. నిధులు మంజూరైనా పనులు జరగకపోవడంతో గతనెల 10న 'ఈనాడు' మినీలో 'నిధులున్నా నత్తనడకే' శీర్షికన కథనం ప్రచురితమైంది. అధికారులు స్పందించి పనుల వేగవంతానికి చర్యలు చేపట్టారు. ఆముదాలపల్లి ఉపకేంద్రం నుంచి నిజాంపట్నంలో నిర్మిస్తున్న సబ్‌స్టేషన్ వరకు నూతన విద్యుత్తు లైన్ ఏర్పాటు చేస్తున్నారు. దానిలో భాగంగా స్తంభాలు వేస్తున్నారు. త్వరలోనే పనులు పూర్తి చేస్తామని ఏఈ శ్రీనివాసరావు తెలిపారు.

నిపుణులకు మెండుగా ఉపాధి అవకాశాలు

బాపట్ల, న్యూస్‌టుడే : ఉద్యోగ నైపుణ్యాలు బాగా ఉండి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఉన్న ఇంజినీరింగ్ పట్టభద్రులకే ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉపాధి అవకాశాలు బాగా లభిస్తున్నాయని ఉపాధి కల్పన విభాగం నిపుణులు, ఆచార్యులు డాక్టర్ వెంకట నరసింహ ఇంకొల్లు అన్నారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో ఈసీఈ, సీఎస్ఈ విభాగాల ఆధ్వర్యంలో సాంకేతిక విద్య, ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు అనే అంశంపై అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ, విదేశాల్లో ఇంజినీరింగ్ రంగంలో వస్తున్న కొత్త తరహా కోర్సులు, పరిశ్రమల్లో వినియోగిస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానం, విద్యా విధానాలు, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. పరిశోధన నైపుణ్యాలు పెంచుకోవాలని పేర్కొన్నారు. పరిశోధనల్లో రాణించేవారికి గొప్ప అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. ఈసీఈ, సీఎస్ఈ విభాగాధిపతులు ఆచార్య బి.చంద్రమోహన్, ఆచార్య ఎస్కే నజీర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల్లో ప్రత్యేక బృందాల తనిఖీలు

బాపట్ల, న్యూస్‌టుడే : రేషన్ దుకాణాల్లో చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీలో డీలర్లు అక్రమాలకు పాల్పడుతున్న నేపథ్యంలో గుంటూరు నుంచి పౌరసరఫరాల శాఖకు చెందిన ప్రత్యేక బృందాలు గురువారం రాత్రి బాపట్ల వచ్చి తనిఖీలు చేపట్టాయి. ఆరు రకాల సరకుల బరువు నిర్ణీత పరిమాణంలో ఉన్నాయా లేదా, పంపిణీ సక్రమంగా పంపిణీ చేస్తున్నారా లేదా అన్న కోణంలో విచారణ చేపట్టి రికార్డులు తనిఖీ చేసినట్లు తెలిసింది. ఈ దాడులతో రేషన్‌డీలర్లు అప్రమత్తమయ్యారు.

రేపల్లె

యువకుని అదృశ్యంపై ఫిర్యాదు

నిజాంపట్నం, న్యూస్‌టుడే : నిజాంపట్నం పంచాయతీలోని గోకర్ణమఠం గ్రామంలో ఓ యువకుడు అదృశ్యమైనట్లు గురువారం పోలీసులకు ఫిర్యాదు అందింది. ఎస్సై సోమేశ్వరరావు కథనం ప్రకారం.. గోకర్ణమఠంకు చెందిన బొమ్మిడి గోపి ఈ నెల 1న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆ రోజు నుంచి కుటుంబ సభ్యులు అతని ఆచూకీ కోసం గాలించినా ప్రయోజనం లేకుండాపోయింది. తల్లి బొమ్మిడి రమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



రాష్ట్రాభివృద్ధికి సీఎం నిరంతర కృషి : ఎమ్మెల్యే


రేపల్లె అర్బన్: ట్రాక్టర్ నడుపుతున్న అనగాని


రేపల్లె : వైద్య పరీక్షలు చేస్తున్న రవిచౌదరి


ప్రజ్ఞం : కాలమానిని ఆవిష్కరిస్తున్న సత్యప్రసాద్

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే : రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని. . ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. పిరాట్లంక, చెన్నుపల్లివారిపాలెం గ్రామాల్లో గురువారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని తక్షణం పరిష్కరించడమే తమ లక్ష్యమన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలోని గ్రామాల్లో 75 శాతం వరకు సిమెంటు రోడ్ల నిర్మాణాలు చేపట్టానన్నారు. పల్లెల్లో మట్టిరోడ్డు లేకుండా అన్నింటినీ సీసీ రోడ్లుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. పేదల సొంతింటి కల సాకారానికి కృషి చేస్తున్నానన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కాగాతాల సుబ్బారావు, జన్మభూమి నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఉజ్వల్, నాయకులు కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, సర్పంచులు దేవసహాయం, రాజకిషోర్, ప్రత్యేకాధికారి ధనుంజయరావు, తహశీల్దారు రమణకుమారి, ఎంపీడీవో శోభారాణి, ఎంఈవో నవీన్‌కుమార్, సీడీపీవో రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె, న్యూస్‌టుడే : ప్రజాసమస్యల పరిష్కారానికి జన్మభూమి అద్భుతమైన కార్యక్రమమని పురపాలక సంఘ అధ్యక్షుడు తాడివాక శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక ఏడు, ఎనిమిది, తొమ్మిది వార్డుల్లో గురువారం జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలకులు, అధికారులు వచ్చి సమస్యల పరిష్కరిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవిచౌదరి ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు. లబ్ధిదారులకు రేషన్ కార్డులు, చంద్రన్న బీమా చెక్కులు, చంద్రన్న కానుక పంపిణీ చేశారు. పురపాలిక ఉపాధ్యక్షుడు తూనుగుంట్ల కాశీవిశ్వనాథ గుప్తా, కౌన్సిలర్లు మద్దుల నాంచారమ్మ, ఎ.యశోద, గుర్రం విజయలక్ష్మి, కమిషనర్ ఏఎస్ఎన్‌వీ మారుతీదివాకర్, డీఈఈ వెంకటేశ్వరరావు, ఏఈఈలు వెంకటేశ్వరరావు, ఏడుకొండలు, శ్రీకాంత్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజ్ఞం(నిజాంపట్నం): ప్రభుత్వ పథకాలను అర్హులైన పేదలకు చేరువ చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ప్రజ్ఞంలో జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. సర్పంచి కోనేటి సంజీవయ్య అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తమది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వమని చెప్పడానికి రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలే ఉదాహరణ అన్నారు. చంద్రన్న బీమా పథకంలో మృతుల కుటుంబాలకు బ్యాంకు నగదు పుస్తకాలు, పొదుపు మహిళల పెట్టుబడి నిధితో కూడిన వివరాల, కాలమాని అనగాని ఆవిష్కరించారు.. అనంతరం అర్హులకు రేషన్ కార్డులు, పింఛను అర్హత పత్రాలు అందించారు. ప్రజలు తమ సమస్యలు ఎమ్మెల్యేకి విన్నవించారు. చెక్కావారిపాలెం, కొమరవోలు గ్రామాల మధ్య వంతెన పనులు పూర్తి చేయాలని, గ్రామంలో గొలుసు దుకాణాలు అరికట్టాలని వివరించారు. తక్షణం ఆయా సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి ధనుంజయ, తహశీల్దారు అబ్దుల్ వాహెద్, సీడీపీవో అరుణ, ఏపీఎం శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచి సత్యనారాయణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

చెరుకుపల్లి: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు గ్రామస్థాయిలో ఏ మేరకు అందుతున్నాయో నేరుగా ప్రజల నుంచి తెలుసుకొని పరిష్కరించేందుకు జన్మభూమి కార్యక్రమం ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందని, దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని సూచించారు. గురువారం తుమ్మలపాలెంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అనంతరం అంతర్గత రహదారుల అభివృద్ధి, రేషన్ కార్డులు, నివేశన స్థలాలు, పింఛన్ల మంజూరుకు 52 అర్జీలు అందాయి. నూతనంగా 10 మందికి రేషన్ కార్డులు, 65 మందికి ఉపకార వేతనాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి అద్దంకి తులసీపార్వతి, ఎంపీటీసీ సభ్యుడు కృష్ణారెడ్డి, మండల ప్రత్యేకాధికారి టి.శ్రీనివాసరావు, తహశీల్దార్ ఎ.శేషకుమార్, జడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, తెదేపా నాయకుడు రాధాకృష్ణమూర్తి, ఎంఈవో అల్లపర్తి ఆంజనేయులు, వెలుగు ఏపీఎం గోపి తదితరులు పాల్గొన్నారు.

నగరం: సమస్యల పరిష్కారానికి ప్రజలకు జన్మభూమి-మాఊరు కార్యక్రమం ఓ మంచి వేదికని ఎంపీపీ విచారపు వీరయ్య అన్నారు. గురువారం గ్రామసభలు వెనిగళ్ల వారిపాలెంలో ఎంపీడీవో గణేష్‌బాబు బృందం నిర్వహించగా, పమిడిమర్రులో తాశీల్దార్ సుజాత బృందం, జిల్లేపల్లిలో ఈవోపీఆర్డీ సమతావాణి బృందం ఏర్పాటు చేశారు. కార్యక్రమం ప్రారంభంలో నగరం ఎస్‌వీఆర్ఎం కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు రెండు బృందాలుగా విడిపోయి గ్రామంలోని ఇంటింటికీ తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. వెనిగళ్లవారిపాలెం సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ జన్మభూమి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారం చూపే ఉపయుక్తమైన కార్యక్రమం అన్నారు. ఎంఈవో కె.హరిబాబు రేపల్లె వ్యవసాయ ఉపసంచాలకుడు ఎం.వెంకటేశ్వర్లు, ఎస్‌వీఆర్ఎం కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ మందపాటి దాసు, పార్టీ నగరం మండల అధికార ప్రతినిధి నాగశ్రీను పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

బావాజీపాలెం (నిజాంపట్నం): ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలు ఉపయోగించుకోవాలని మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు కోరారు. జన్మభూమి గ్రామసభ గురువారం బావాజీపాలెం గ్రామంలో నిర్వహించారు. సర్పంచి మహమ్మద్‌నజీర్ అహ్మద్ అధ్యక్షత వహించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేదల కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని.. ఉపయోగించుకుని మరింత ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. ఎంపీడీవో పృథ్వీరాజు బావాజీపాలెంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. తొలుత అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాల్‌ను అధికారులు పరిశీలించారు. డీటీ విశ్వేశ్వరరావు, ఆయుర్వేద వైద్యుడు సుధాకర్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. వైద్యశాల ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేసి రోగులకు మందులు పంపిణీ చేశారు.


నగరం: మాట్లాడుతున్న ఎంపీపీ వీరయ్య



చెరుకుపల్లి : మాట్లాడుతున్న ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని, పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలు

పరిసరాల పరిశుభ్రతపై ప్రదర్శన


ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

రేపల్లె, న్యూస్‌టుడే : జన్మభూమి కార్యక్రమాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పట్టణంలో పరిసరాల పరిశుభ్రతపై ప్రదర్శన నిర్వహించారు. 'పరిసరాల పరిశుభ్రత- ఆరోగ్యానికి భద్రత', 'అరికడదాం అరికడదాం బహిరంగ మల విసర్జన అరికడదాం' అంటూ నినాదాలు చేస్తూ కళాశాల నుంచి తాలూకా కార్యాలయం వరకూ ప్రదర్శన నిర్వహించారు. ప్రధాన అధ్యాపకుడు వి కనకసుందరరావు, అధ్యాపకులు పి.విజయవర్ధన్, పి.సుధాకరరావు, వై.దాసు, జి.రామచంద్రరావు, కోటిలింగేశ్వరరావు, నరసింహారావు, బుజ్జిరాజు, శివరామిరెడ్డి, ప్రమోద్, విద్యార్థులు పాల్గొన్నారు.

6 నుంచి క్రీడా పోటీలు

గుళ్లపల్లి(చెరుకుపల్లి గ్రామీణ) : జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు క్రీడలకు ప్రాధాన్యమిచ్చారని మండల విద్యాశాఖాధికారి అల్లపర్తి ఆంజనేయులు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 2 నుంచి 5వ తేదీ వరకు పంచాయతీల వారీగా ఆయా పాఠశాలల్లో క్రీడలు నిర్వహించాల్సి ఉందన్నారు. బాలురకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, క్యారమ్స్, అథ్లెటిక్స్, కోతికొమ్మచ్చి, బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్యారమ్స్, అథ్లెటిక్స్, తొక్కుడు బిళ్ల, స్కిప్పింగ్, త్రోబాల్ వంటి పోటీలు పెట్టాలన్నారు. ఈ నేపథ్యంలో 6న మండల స్థాయిలో కబడ్డీ, 7న గుళ్లపల్లి-నగరం ఆర్‌అండ్‌బీ రహదారిపై 5కె రన్, 8న ఖోఖో, 9న వాలీబాల్, 10న అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 11న ముగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. జన్మభూమి కార్యక్రమం జరిగే పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను ప్రత్యేక అధికారులుగా, క్రీడల పరిశీలకులుగా నియమించినట్లు వివరించారు. మండలంలో క్రీడలు సాజావు సాగుతున్నాయన్నారు. గురువారం తుమ్మలపాలెం ఎంపీయూపీ, కావూరు ప్రభుత్వ ఉన్నత క్రీడామైదానంలో పోటీలు జరిగాయన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి


సమావేశమైన తెదేపా నాయకులు, కార్యకర్తలు

చెరుకుపల్లి, న్యూస్‌టుడే : పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసే దిశగా గ్రామ కమిటీలు విస్తృత చర్యలు చేపట్టాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మీర్జా అజీముద్దీన్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కార్యాలయంలో గ్రామకమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా 7 నుంచి 9వ తేదీ లోపు కమిటీలు సమావేశమై ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను మండల శాఖ దృష్టికి తెచ్చి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మల్లాది రామకృష్ణ, జడ్పీటీసీ సభ్యుడు పిట్టు శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకుడు మొఖమాటం రాధాకృష్ణమూర్తి, ఏఎంసీ మాజీ అధ్యక్షుడు ఆలపాటి వెంకటసుబ్బయ్య, ఆప్కో మాజీ డైరెక్టర్ దివి రాంబాబు, మండవ తాతాజీ, మున్నా పాల్గొన్నారు.

విద్యార్థులకు వితరణ

అడవులదీవి(నిజాంపట్నం): దాతల సాయం ఉపయోగించుకోవాలని మేకావారిపాలెం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం గణేష్ అన్నారు. గురువారం విద్యార్థులకు బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు శంకరరావు తల్లి సూరమ్మ జ్ఞాపకార్థం పెట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. పాఠశాలకు దాతల చేయూత అభినందనీయమని గణేష్ పేర్కొన్నారు.


ముగ్గులు వేస్తున్న మహిళలు

ఉత్సాహంగా.. ఉల్లాసంగా

చెరుకుపల్లి, న్యూస్‌టుడే : 'జన్మభూమి'లో భాగంగా గురువారం చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓడీఎఫ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు ఆటల పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలు జరిపారు. విద్యార్థులతో పాటు గ్రామానికి చెందిన యువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖోల్లో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల సిబ్బంది జ్ఞాపికలు అందించారు. అందమైన రంగవల్లులు వేసి మహిళలు తమ నైపుణ్యం ప్రదర్శించారు. ముగ్గులు ఆకట్టుకొన్నాయి. మండల ప్రత్యేకాధికారి టి.శ్రీనివాసరావు, ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని, ప్రధానోపాధ్యాయిని కె.శైలజ, వ్యాయామ ఉపాధ్యాయులు పి.సాంబశివరావు, పంచాయతీ కార్యదర్శి విజయబాబు తదితరులు పర్యవేక్షించారు.

వినుకొండ

ఎంపీటీసీ మాజీ సభ్యుని మృతి

ఈపూరు, న్యూస్‌టుడే: ఈపూరు ఎంపీటీసీ మాజీ సభ్యుడు గంటా లింగయ్య (75), అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. ఉద్యోగ విరమణ అనంతరం ఆయన రాజకీయాల్లో చేరారు. తెలుగుదేశంపార్టీ తరపున ఎంపీటీసీ సభ్యునిగా గెలిచారు. లింగయ్య పార్థివ శరీరాన్ని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొల్లా బ్రహ్మనాయుడు సందర్శించి నివాళులర్పించారు.

ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి

వినుకొండపట్టణం, న్యూస్‌టుడే: సమాజంలో ప్రతి వ్యక్తి ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని ఏఐటీసీసీ జాతీయ మహిళా అధ్యక్షురాలు ఇ.మాలతి అన్నారు. బైబిల్ కళాశాలను సీతయ్యనగర్‌లో గురువారం ఆమె ప్రారంభించారు. బి.సురేష్, టి.బ్రహ్మం, ఎం.దేవదానం, రామయ్య పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరాలి

పురపాలికకు సకల వసతులు కల్పిస్తాం : ఎమ్మెల్యే ★ అట్టహాసంగా జన్మభూమి - మా ఊరు గ్రామసభలు


పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే , ప్రత్యేకాధికారి మూర్తి

నియోజకవర్గంలో గురువారం పలుప్రాంతాల్లో జన్మభూమి-మాఊరు గ్రామ సభలు జరిగాయి. సభ నినాదం స్వచ్ఛత-పరిశుభ్రత కావడంతో పలు చోట్ల పాఠశాల విద్యార్థుల భాగస్వామ్యంతో స్వచ్ఛత ప్రదర్శనలు నిర్వహించారు. అందరూ మరుగుదొడ్లు వినియోగించాలని సూచించారు. వినుకొండ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సభల్లో పలువురు మాట్లాడుతూ సంక్షేమఫలాల్ని ప్రజలకు చేరువ చేసేందుకే ప్రభుత్వం జన్మభూమి నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

వినుకొండ, న్యూస్‌టుడే: వినుకొండ పట్టణానికి స్టేడియం, పార్కు, కల్యాణ మండపం మంజూరయ్యాయని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. గురువారం పట్టణంలోని 7, 8 వార్డుల్లో కమిషనర్ డి. రవీంద్ర అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మాఊరు లో ఆయన మాట్లాడారు. పట్టణంలో గత ప్రభుత్వ హయాంలో కంటే ప్రస్తుతం మౌలిక వసతులు బాగా పెరిగాయని తెలిపారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి బీఎన్ఎన్ మూర్తి మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో జన్మభూమి జరుగుతుందని సీఎం రాష్ట్రాభివృద్ధికి తీవ్రంగా కష్టపడుతున్నారన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ సమీరాఖానమ్ మాట్లాడుతూ తాగునీటి సరఫరా, అంతర్గత రహదారుల అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు. ఆ తర్వాత అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గర్భిణులకు శ్రీమంతం.. చిన్నారులకు భోగిపళ్లు పోసే కార్యక్రమంలో పాల్గొన్నారు. చంద్రన్న విద్యాజ్యోతి పథకం కింద విద్యార్థినిలకు పుస్తకాలు పంపిణీ చేశారు. పురపాలకసంఘ ఉపాధ్యక్షుడు పెండెల శ్రీనివాసరావు, మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షుడు సనిశెట్టి లక్ష్మీ నారాయణ, తెదేపా నాయకులు షమీమ్, పూర్ణ, సురేష్, సౌదాగర్ జాని తదితరులు పాల్గొన్నారు.

గుంటుపాలెం, వయ్యకల్లు (శావల్యాపురం) : గ్రామాల్లో దీర్ఘకాలంగా నెలకొన్న సమస్యలు పరిష్కరించడానికే ప్రభుత్వం జన్మభూమి నిర్వహిస్తుందని ప్రత్యేకాధికారి జి.హరనాథబాబు అన్నారు. గురువారం మండలంలోని గుంటుపాలెం, వయ్యకల్లులో ఈ కార్యక్రమం జరిగింది. చంద్రన్న బీమా యోజన ఉపకార వేతనాలు, పావలా వడ్డీరాయితీ, రేషన్ కార్డులను లబ్ధిదారులకు ప్రజాప్రతినిధులు అందచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వై.అనంతమ్మ, తహశీల్దారు వి.కోటేశ్వరరావు నాయక్, ఎంపీడీవో జి.చంద్రశేఖర్, యరమాసు కోటేశ్వరరావు, సర్పంచులు నారు పెదవెంకటరెడ్డి, చెవల యోగమ్మ, డీసీ ఛైర్మన్ చెరుకూరి కోటి నారాయణ, ఎంపీటీసీ దావులూరి శ్రీనివాసరావు, విశ్వనాథం, హనుమంతరావు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చినకంచర్ల, శానంపూడి, బొందిలిపాలెం, కారుమంచి (శావల్యాపురం): గ్రామాలను బహిరంగ మలవిసర్జన రహితంగా చేసి, పరిశుభ్రంగా తీర్చిదిద్దడానికి గ్రామస్థులు, విద్యార్థులు తమ వంతు సహకారం


గుంటుపాలెంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

అందించాలని ఎంపీపీ వై.అనంతమ్మ అన్నారు. 'జన్మభూమి- మా ఊరు'లో భాగంగా మండలంలోని చినకంచర్ల, శానంపూడి, బొందిలిపాలెం, కారుమంచి, శావల్యాపురం తదితర గ్రామాల్లో పాఠశాల విద్యార్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు అందరూ భారీ ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఓడీఎఫ్ కార్యక్రమంలో విద్యార్థులను భాగస్వాములను చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, దీనికి సంబంధించి 9వ తరగతి విద్యార్థులకు 10మార్కులు కూడా కేటాయించిందని, విద్యార్థులు ఇంటి వద్ద తమ తల్లిదండ్రులకు మరుగుదొడ్లు లేకపోతే కలిగే నష్టాలు గురించి వివరించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు ఎం.రవికుమార్, సర్పంచులు నాగమ్మ, వడ్లమూడి వెంకట కోటయ్య, వంకాయలపాటి నారాయణమ్మ, ప్రధానోపాధ్యాయులు రంగరావు, బిల్లా రాజారమేష్, మధుబాబు, చిదంబరశర్మ తదితరులు ఉన్నారు.

నూజండ్ల, న్యూస్‌టుడే: సమాజ వికాసమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ప్రత్యేకాధికారి ఆదినారాయణ రావు అన్నారు. గురువారం ముతరాసుపాలెం, ఉప్పలపాడు, తలార్లపల్లెలో 'జన్మభూమి మాఊరు' జరిగింది. స్వచ్ఛత సేవ కార్యక్రమం ప్రత్యేకంగా నిర్వహించారు. సంపూర్ణ పారిశుద్ధ్యానికి అధికారులు, స్థానిక నేతలు బాధ్యతల తీసుకోవాలని కోరారు. నూరుశాతం మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో


కారుమంచిలో ప్రదర్శన నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

చేయూత ఇస్తుందని తెలిపారు. మరుగుదొడ్లు వినియోగించాలని సూచించారు. ప్రజలు జన్మభూమి కార్యక్రమంలో తమ సమస్యల్ని పరిష్కరించుకోవాలని కోరారు. తహశీల్దార్ పద్మాదేవి మాట్లాడుతూ ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. గ్రామంలో పాదయాత్ర నిర్వహించి మురుగు ఉండటం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. గర్భిణులకు సీమంతం నిర్వహించి, చిన్నారులకు భోగిపండ్లు పోశారు. కార్యక్రమంలో ఎంపీపీ నంబుల అంజమ్మ, జడ్పీటీసీ మురుగుల ఆదెమ్మ, ఎంపీడీవో రవికుమార్, ఈవోఆర్డీ శ్రీనివాస్, సర్పంచులు రొడ్డా నాగిరెడ్డి, లక్ష్మి, నాలి సుబ్బులు, వేణుమాధవ్, సత్యానందం, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఈపూరు, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు సమర్థమైన పాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్నారని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఈపూరు మండలం అంగలూరు, ఈపూరు గ్రామాల్లో గురువారం జరిగిన 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోనూ.. నియోజకవర్గంలోనూ పదేళ్లలో జరగని అభివృద్ధి గత మూడున్నరేళ్లలో జరిగిందని.. రాష్ట్రవ్యాప్తంగా 28సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. అంగలూరు అగ్రహారం భూములకు సర్వేనిర్వహించి రైతులకు పట్టాలిప్పిస్తామన్నారు. ఈసందర్భంగా లబ్ధిదారులకు సంక్రాంతి చంద్రన్న కానుక అందజేసారు. వైద్య ఆరోగ్యశాఖ వైద్యశిబిరాన్ని నిర్వహించింది. పశువులకు చికిత్సలు చేసారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శన నిర్వహించారు. గర్భిణులకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. పిల్లలకు అన్నప్రాసన చేశారు. కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ రాపర్ల రామాంజమ్మ, రాపర్ల జగ్గారావు, జడ్పీటీసీ సభ్యుడు బందెల కన్నయ్య, యార్డు ఛైర్మన్ గన్నమనేని వెంకయ్య, సర్పంచులు పతకమూరి పుల్లమ్మ, గోగుల సుబ్బయ్య, అబ్బూరి గోవింద రాజులు, ఎంపీడీవో బూసిరెడ్డి, తహశీల్దారు ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.


శావల్యాపురం : సభలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి

నాగులవరం (వినుకొండపట్టణం), న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న పథకాల ద్వారా లభించే సంక్షేమ ఫలాల్ని ప్రజలకు చేరువ చేసేందుకు జన్మభూమి-మాఊరు దోహదం చేస్తుందని తహశీల్దారు షేక్ గౌస్‌బుడేసాహెబ్ అన్నారు. మండలంలోని నాగులవరం, కొప్పుకొండ, హసన్నాయునిపాలెంలో గురువారం జన్మభూమి జరిగింది. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండాలని తహశీల్దారు సూచించారు. గ్రామస్థులతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. కొప్పుకొండలో ఎంపీడీవో ఎ.రాధాకృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను అందించారు. సాక్షర భారత్ కేంద్రాలను పరిశీలించారు. మండల ప్రత్యేకాధికారి బి.చంద్రలీల, ఇన్‌ఛార్జి ఎంపీపీ వై.రామయ్య, తహశీల్దారు కార్యాలయ పర్యవేక్షకుడు ఎ.వెంకటేశ్వర్లు, ఎంఈవో సయ్యద్ జఫ్రుల్లా, సర్పంచి రామకృష్ణారెడ్డి, ఆర్ఐ మురళి, వెంకటరెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


విద్యార్థినులు వేసిన ముగ్గులు పరిశీలిస్తున్న అధికారులు

సంపూర్ణ పారిశుద్ధ్యంతోనే ఆరోగ్యం


చెంబుకు శవయాత్ర నిర్వహిస్తున్న అధికారులు సిబ్బంది

నూజండ్ల, న్యూస్‌టుడే: సంపూర్ణ పారిశుద్ధ్యంతోనే ఆరోగ్యంగా జీవించగలమని ఈవోఆర్డీ శ్రీనివాస్ అన్నారు. గురువారం జరిగే 'జన్మభూమి' కార్యక్రమం స్వచ్ఛభారత్ ప్రధానాంశం కావడంతో మండలంలోని పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామాల్లో ప్రదర్శనలు నిర్వహించారు. తలార్లపల్లెలో అధికారులు, సిబ్బంది చెంబుకు శవయాత్ర నిర్వహించారు. మరుగుదొడ్డి ఉన్నవారు తప్పనిసరిగా వినియోగించాలన్నారు. బహిరంగ మలవిస్జన చేస్తే ఫొటోలు తీసి ప్రదర్శన ఏర్పాటు చేస్తామన్నారు. స్వచ్ఛభారత్ లక్ష్యం నెరవేరేలాగా ప్రజలు సహకారం అందించాలని కోరారు. నూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణం తుదిదశకు చేరినందున అందరూ వాటిని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ సుబ్బారావు, ప్రధానోపాధ్యాయులు విజయుడు, కుంటా కోటిరెడ్డి, మంజాలీషా వీఆర్వో శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛత పాటించాలంటూ ప్రదర్శన


ర్యాలీ నిర్వహిస్తున్న ప్రిన్సిపల్, విద్యార్థులు

వినుకొండపట్టణం, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రత పాటించాలని, బహిరంగ మలవిసర్జన విడనాడాలని కోరుతూ ఏపీ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గురువారం పట్టణంలో స్వచ్ఛత ప్రదర్శన నిర్వహించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించాలని, బహిరంగ మల విసర్జనతో వ్యాధులు ప్రబలుతాయంటూ నినాదాలు చేశారు. ప్రిన్సిపల్ వేణుగోపాలరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శావల్యాపురం, న్యూస్‌టుడే: స్వచ్ఛ భారత్‌లో భాగంగా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకుని వాడాలని మండల పంచాయతీ విస్తరణాధికారి ఫిరోజ్‌ఖాన్ అన్నారు. గురువారం సాయంత్రం మండల కేంద్రమైన శావల్యాపురంలో జడ్పీపాఠశాల విద్యార్థులతో చెంబు శవ యాత్ర చేపట్టారు. పాఠశాల నుంచి ప్రధాన రహదారి వెంట యాత్ర చేపట్టారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పి.శ్రీనివాసరావు, వీఆర్వో పేరిరెడ్డి, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

మరుగుదొడ్డి బిల్లులపై విచారణ

మతుకుమల్లి (శావల్యాపురం) : మతుకుమల్లిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు సంబంధించిన బిల్లులో అవకతవకలు చోటు చేసుకున్నాయని బుధవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో గ్రామస్థులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గురువారం పంచాయతీ రాజ్ ఎ.ఇ ముత్తినేని శ్రీనివాసరావు స్థానిక ఎస్సీ కాలనీలో ఇంటింటి విచారణ చేపట్టారు. మొత్తం 20 మంది లబ్ధిదారులను విచారించారు. వేల్పుల రమేష్, కాల్వ పెదయోహాన్ తదితరులు రెండు నెలల క్రితం నిర్మాణాలు పూర్తిచేశారు. అప్పటి నుంచి పంచాయతీ సిబ్బందిని బిల్లు చెల్లించమని కోరితే రేపు, ఎల్లుండి అని సాకులు చెప్పారని లబ్ధిదారులు ఆయన ముందు వాపోయారు. తీరా విచారిస్తే ప్రభుత్వం అందచేసే ప్రోత్సాహం మొత్తం నేరుగా సప్లయిరు బ్యాంకు ఖాతాకు జమచేశారు. ఇదే విధంగా కాలనీతో పాటు , గ్రామంలో కూడా అక్రమాలు చోటు చేసుకున్నాయని వాటిపై కూడా విచారణ చేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

వినుకొండ

ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు

చీకటీగలపాలెం (వినుకొండపట్టణం): ఏపీ ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపల్ వి.పద్మావతి తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 5వ తరగతి చదువుతున్న అర్హులని, దరఖాస్తులను ఫిబ్రవరి 16 సాయంత్రం 5గంటల లోపు అందజేయాలన్నారు. ఏప్రిల్ 8న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. 7032996454 నంబరులో సంప్రదించాలన్నారు.



నిధులున్నా.. పనులెప్పుడో?

టెండర్లు పూర్తయినా మొదలవని మరమ్మతులు ✪ తొమ్మిది రోడ్లకు రూ.21.68 కోట్లు మంజూరు

వినుకొండ, న్యూస్‌టుడే: గ్రామీణ రహదారుల మరమ్మతుల కోసం ప్రభుత్వం వినుకొండ నియోజకవర్గంలోని తొమ్మిది రహదారులకు రూ.21.68 కోట్లు మంజూరు చేసింది. అయితే ఈ పనులు చేపట్టడంలో పాలనాయంత్రాంగం జాప్యం చేస్తుంది. నిధులు మంజూరు చేస్తూ ఎనిమిది నెలల క్రితం ఉత్తర్వులు జారీ అయ్యాయి. మండలంలో పలు రహదారులు గజానికొక గుంత పడి తారు లేచిపోయి అధ్వానంగా తయారయ్యాయి. వీటిపై ఎలా ప్రయాణం చేయాలంటూ తాజాగా జరుగుతున్న జన్మభూమి సభల్లో జనం అధికారులను, ప్రజా ప్రతినిధులను నిలదీస్తున్నారు. ఈ సమస్యపై పెదకంచర్ల గ్రామస్థులు ఎమ్మెల్యే ఇంటి వద్ద నిరసన వ్యక్తంచేశారు. దీంతో వెంటనే అధికారుల్లో కదిలిక వచ్చింది. రోడ్డు పనులు మొదలు పెట్టారు. నిధులు రాక కొందరు ఇబ్బంది పడుతుంటే ఉన్న వాటిని సకాలంలో వినియోగించలేని పరిస్థితి ఇక్కడ కనిపిస్తుంది.

పంచాయతీరాజ్ గ్రామీణ రహదారులకు చాలకాలంగా మరమ్మతులు లేక అధ్వానంగా మారాయి. కొన్ని తారు రోడ్లు పూర్తిగా రూపు మారిపోయాయి. ఎమ్మెల్యే ఆంజనేయులు పలుసార్లు మంత్రి నారా లోకేష్‌ను కలిసి పరిస్థితిని వివరించడంతో ఈ ఏడాది ఏప్రిల్‌లో రోడ్ల నిర్వహణ, మరమ్మతుల పేరుతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరు చేస్తూ ప్రత్యేకంగా జీవో ఇచ్చారు. దీంతో ఇక రోడ్లు బాగుపడతాయన్న ఆనందం ప్రజల్లో వ్యక్తమైంది. ఉన్న రోడ్లు పూర్తిగా చదును చేసి, కంకర పరిచి దానిపైన తారు వేయడం వలన తిరిగి కొత్తగా నిర్మించినట్లవుతుంది. ఆ తర్వాత అంచనాలు తయారు చేసి టెండర్లు పిలిచారు. ఈ ప్రక్రియ పూర్తయి రెండు నెలలు గడిచినా ఇప్పటి వరకు పనులు మొదలుకాలేదు. కారణాలు ఏమైనా పనులు జరగక ఉన్న మార్గాల్లో వెళ్లలేక జనం అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు.


అధ్వానంగా ఉప్పలపాడు-ముతరాశుపాలెం రోడ్డు

మంజూరైన నిధులు

రోడ్డు పేరు	మంజూరు (రూ.కోట్లలలో)
ముప్పరాజువారిపాలెం ఆర్అండ్‌బీ రోడ్డు గాంధీనగర్ - నూజండ్ల మండలం	1.27
గుంటుపాలెం- కారుమంచి -శావల్యాపురం మండలం	1.35
కర్నూలు, గుంటూరు రోడ్డు - కొప్పుకొండ-వినుకొండ మండలం	2.79
కారంపూడి రోడ్డు-గుమ్మనంపాడు -బొల్లాపల్లిమండలం	2.25
పి.ఉప్పలపాడు-ముతరాశుపాలెం- నూజండ్ల మండలం	4.82
జడ్‌పీరోడ్డు-పొనుగోటివారిపాలెం - ఈపూరు మండలం	3.60
కారుమంచిరోడ్డు-ముంద్రువారిపాలెం- శావల్యాపురం మండలం	1.51
గుంటూరు రోడ్డు-వెలమవారిపాలెం- శావల్యాపురం మండలం	1.12
బొల్లాపల్లి -వెల్లటూరు - బొల్లాపల్లి మండలం	2.97

మూలుగుతున్న నిధులు

గ్రామీణ రహదారుల్లో గుంతలు పూడ్చడానికి రెండు నెలల క్రితం నియోజకవర్గానికి సుమారు రూ.5కోట్లు మంజూరయ్యాయి. పంచాయతీరాజ్ ఎస్ఈ కార్యాలయం పరిధిలో ప్యాకేజీ పనుల కింద టెండర్ పిలవగా ఎవరూ దాఖలు చేయకపోవడంతో సబ్‌డివిజన్ స్థాయిలో పిలవాలని వెనక్కి పంపించారు. ఆ నిధులు ఖర్చుకాకుండా మూలుగుతున్నాయి. ఎన్ఆర్‌జీఈ కింద మంజూరైన రూ.21.68కోట్లు ఎంఆర్ఆర్ నిధులు కలిపితే మొత్తం రూ.27 కోట్లు పనులు జరగాల్సి ఉంది.

జన్మభూమి సభల్లో రగడ

వినుకొండ మండలం తిమ్మాయిపాలెం గ్రామ సభలో వినుకొండ-దొండపాడు రహదారి దుస్థితిపై జనం గళం విప్పారు. గుంతల్లో వెళ్లలేక అల్లాడిపోతున్నామని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుకు మొరపెట్టుకున్నారు. పెదకంచర్ల గ్రామస్థులు తమ ఊరి దారి బాగుచేస్తారా..? లేదా..? అని పట్టుబట్టడంతో అప్పటికప్పుడు పనులు మొదలు పెట్టారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు జాప్యం నివారించి రోడ్ల అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.

త్వరలో పనులు ప్రారంభం

టెండర్లు పూర్తయ్యాయి. త్వరలో పనులు చేపడతాం. మొదలు పెట్టిన తర్వాత ఏడాది గడువున్నా ఆరు నెలల్లోనే పూర్తి చేస్తాం. గ్రామాల్లో సిమెంట్ రోడ్లు వేసి మిగిలిన భాగం తారుతో నిర్మిస్తాం

- సురేష్, డీఈఈ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం(పీఐయూ).

లక్ష్యంతో చదివితే ఉన్నత శిఖరాలకు

నూజండ్ల, న్యూస్‌టుడే: విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని జడ్పీటీసీ సభ్యురాలు మురుగుల ఆదెమ్మ అన్నారు. నూజండ్ల జడ్పీ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు గురువారం స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. పది విద్యార్థికి తప్పనిసరిగా లక్ష్యం ఉండాలన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నంబుల అంజమ్మ, ప్రిన్సిపాల్ పద్మజ, హెచ్‌ఎం అన్నపూర్ణమ్మ, విద్యాకమిటీ ఛైర్మన్ గంగినేని వీరయ్య ఉపాధ్యాయులున్నారు.

కారుమంచి (శావల్యాపురం): ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలనే ఉద్దేశంతో జడ్పీ నిధులతో విద్యార్థులకు ఉచితంగా స్టడీమెటీరియల్‌ను అందచేస్తున్నట్లు జడ్పీటీసీ సభ్యుడు ఎం.రవికుమార్ అన్నారు. గురువారం కారుమంచి జడ్పీపాఠశాలలోని పది విద్యార్థులకు పుస్తకాలను ఎంపీపీ వై.అనంతమ్మ చేతుల మీదగా అందచేశారు. కార్యక్రమంలో సర్పంచి మల్లాపరపు నాగమ్మ, ప్రధానోపాధ్యాయుడు రంగారావు, పంచాయతీ కార్యదర్శి జ్యోత్స్నరాణి, వీఆర్వో వాసుదేవరెడ్డి, పాల్గొన్నారు.

'సంక్షేమ పథకాలు తెదేపా వారికేనా..?'

ఈపూరు, న్యూస్‌టుడే : ప్రస్తుత ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలన్నీ తెదేపా నాయకులు, కార్యకర్తలకోసమేనని పేదలకు ఎలాంటి పథకాలు అందడంలేదని వైకాపా వినుకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. ఈపూరులో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'జన్మభూమి- మా ఊరు' పేరుతో ఆర్భాటం చేస్తూ ప్రజల నుంచి పించన్లు పక్కా ఇళ్లు వంటి పథకాల కోసం వేలకొద్దీ దరఖాస్తులు స్వీకరిస్తున్నారని.. కాని లబ్ధిదారులను ఎమ్మెల్యే అతిథిగృహంలో ఎంపిక చేస్తున్నారన్నారు. ఆయా పథకాలను నాయకులు పంచుకుంటున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ శాఖమూరి బుచ్చయ్య, మాజీ యార్డు ఛైర్మన్ గోనుగుంట్ల వెంకట హనుమయ్య, సర్పంచి పతకమూరి పుల్లమ్మ, కోపెల దేవరాజ్, అబ్బూరి వెంకటేశ్వర్లు, అమరేశం గోవిందు, తుర్లపాటి చౌడయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మిక, కర్షక రాజ్యం సాధనకు పోరాడాలి

వినుకొండ, న్యూస్‌టుడే: సీపీఐ లక్ష్యం కార్మిక, కర్షక రాజ్యమని.. దాని సాధన కోసం పోరాటం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరావు అన్నారు. స్థానిక పాత మార్కెట్ సమీపంలోని షాదీఖానాలో గురువారం నిర్వహించిన సీపీఐ పట్టణ మహాసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో ప్రజలకు ఇబ్బందులు పెరిగాయన్నారు. వినుకొండలో పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ జీఎస్టీతో జనంపై పన్నుల భారం పెరిగిందని, పెద్ద నోట్ల రద్దుతో ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యిందన్నారు. తొలుత ప్రాంగణం వద్ద సీపీఐ జెండా ఆవిష్కరించారు. ఆ పార్టీ ప్రాంతీయ కార్యదర్శి మారుతీ వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో సంద్రపాటి సైదా, లాల్‌ఖాన్, జాన్‌బీ, బూదాల చిన్నా, శివ రామకృష్ణ, రాము ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మప్పాళ్ల నాగేశ్వరావు

302 మందికి నేత్ర వైద్య పరీక్షలు

నూజండ్ల, న్యూస్‌టుడే: శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం పాత, కొత్తపాలెంలలో ఉచిత నేత్ర వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాల్లో 302 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యలున్న వారికి ఉచితంగా మందులు అందజేశారు. కంటిచూపు సమస్య ఉన్నవారికి త్వరలో కళ్లజోళ్లు అందజేస్తామని ఫౌండేషన్ మేనేజర్ రమణారావు తెలిపారు. శుక్రవారం ములకలూరులో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అవకాశాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డీసీ అధ్యక్షులు నాగేశ్వరావు, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, హనుమంతరావు సహకారం అందించారు.

రైతుల సంక్షేమానికి పాటుపడాలి


మినరల్ వాటర్ ప్లాంటును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీవీ

అంగలూరు (ఈపూరు), న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతులకు రుణాలు ఇవ్వడమే కాకుండా, వారి సంక్షేమానికి పాటుపడాలని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఈపూరు మండలం అంగలూరు సహకార సంఘం ఆధ్వర్యంలో రూ.2.5లక్షలతో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంటును గురువారం ఆయన ప్రారంభించారు. 20 లీటర్లు డబ్బా రూ.2లకే ఇచ్చేలా దీన్ని ఏర్పాటు చేశారు. నిరంతరం పనిచేసేలా ఇక్కడ ప్లాంటును ఏర్పాటు చేశారు. సంఘ పరిధిలోని గ్రామాల్లో రైతుల ఇళ్లల్లో జరిగే శుభకార్యాలకు ఉచితంగా తాగునీటిని సరఫరా చేస్తామని నిర్వాహకులు తెలిపారు. సొసైటీకి స్థలాన్ని ఉచితంగా ఇచ్చిన దాత నర్నా పున్నయ్యను, సేవా కార్యక్రమాలు అందిస్తున్న అబ్బూరి శ్రీనివాసరావును ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు రాపర్ల జగ్గారావు, సంఘం అధ్యక్షుడు అబ్బూరి శ్రీనివాసరావు, సీఈఓ కన్నెదారి కోటేశ్వరరావు, ఈపూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గన్నమనేని వెంకయ్య, జడ్పీటీసీ సభ్యుడు బందెల కన్నయ్య, తహశీల్దారు ప్రశాంతి, కేంద్రసహకార బ్యాంకు డైరెక్టరు వలరాజు, మేనేజరు విఘ్నేశ్వరావు, డీసీ ఛైర్మన్ కట్టా చినకోటయ్య, కోంద్రు నారాయణ, సర్పంచి గోగుల సుబ్బయ్య, కాకుమాను కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రామయోగి స్వామి తిరునాళ్ల


గ్రామస్థులు నిర్మించిన భారీ విద్యుత్తు ప్రభ

నూజండ్ల, న్యూస్‌టుడే: నూజండ్ల రామయోగిస్వామి తిరునాళ్ల గురువారం అత్యంత వైభవంగా జరిగింది. తెల్లవారుజాము నుంచే స్వామిని దర్శించుకోవడానికి భక్తులు దేవాలయంలో బారులు తీరారు. పాదుకలకు పంచామృతం, 108 బిందెలతో జలాభిషేకం నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలు, పూజలు చేశారు. స్వామికి పల్లకీ సేవలు వైభవంగా నిర్వహించారు. అప్పాపురం, రవ్వారం, కంభంపాడు, లక్ష్మీపురం, పమిడిపాడు వంటి చుట్టుప్రక్కల గ్రామాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి పొంగళ్లు చేసి మొక్కులు తీర్చుకున్నారు. నూజండ్ల ప్రజలు భారీఎత్తున విద్యుత్తు ప్రభలు నిర్మించి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పౌరాణికి నాటకాలు, కోలాటాలు, పండరీ భజనలు, పాట కచేరీలు ప్రజలను అలరింపజేశాయి. గ్రామీణ సి.ఐ.కోటేశ్వరావు, ఎస్సై వెంకటప్రసాద్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

లోక కల్యాణార్థం శాంతి హోమం

వినుకొండ: పట్టణంలోని బోసుబొమ్మ సెంటర్‌లో వేంచేసిన ఉన్న సీతారామస్వామి దేవాలయంలో గురువారం లోకకల్యాణార్థం శాంతి హోమం నిర్వహించారు. తొలుత అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ జీర్ణోద్ధరణ పనులు పూర్తికావడంతో ఈ హోమం నిర్వహించినట్లు ఆర్య వైశ్య సంఘం నేత మేడం రమేష్ తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షుడు సనిశెట్టి లక్ష్మీ నారాయణ, అప్పలరాజు, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.